C RS301C125

Andhra University Series : No. 55

యక్షగానములు

(తంజావూరు)

సంపుటము ౧

ఆంధ్ర విశ్వకళా పరిషత్తుచే ప్రచురితము

కాకినాడ : జార్జి వెన్సునందు

శ్రీ పట్టమట్ట శేషగిరిరావుగారిచే ముద్రితము.

Price Rs. 2-8-0] 1955 [వెల రు 2-8-0.

Rs 5

CI

A

R3301C125

Andhra University Series No. 55

యక్షగానములు

(తంజావూరు)

సంపుటము

పరిష్కర్త

విద్వాన్

గంటి జోగిసోమయాజి, ఎం. ఎ., ఎల్. టి.,

ప్రొఫెసరు, ఆంధ్రవిశ్వకళాపరిషత్తు.

ఆంధ్ర విశ్వకళా పరిషత్తుచే ప్రచురితము

కాకినాడ : జాజిప్రెస్సునందు

శ్రీ పట్టమట్ట శేషగిరిరావుగారిచే ముద్రితము

Price Rs. 2-8-0] 1955 [వెల రు 2-8-0

B

విషయసూచిక

గ్రంథము	కర్త		పుట
ప్రహ్లాదచరిత్ర—	విజయరాఘవుడు	...	1
పూతనాహరణము—	డిట్టో	...	43
కాళీయమర్దనము—	డిట్టో	...	83
హేమాబ్జనాయికా స్వయంవరము—	మన్నారుదేవుఁడు	...	97

ব

యక్షగానములు

(తంజావూరు)

ఉపోద్ఘాతము.

తంజావూరి నాయకరాజులలో నాల్గవవాఁడగు విజయ రాఘువనాయకుని (క్రీ. శ. 1633–73) ఆంధ్రవాఙ్మయసేవను గూర్చియు, పాండిత్యమునుగూర్చియు నింతకుముం దనేకస్థలములలో ననేకగ్రంథములలో శ్రుతిపథమునఁ బడినది గాన వానిని గూర్చి ప్రత్యేకముగా నిందువ్రాయ నవసరములేదు.

తంజావూరునందలి ఆంధ్రవాఙ్మయసేవయుఁ బండితా దరణమును కవితాగోష్ఠియు నితనికాలములో మిన్నందినది. ఈతఁడు కవులను గాయకులను పోషించుటయేగాక స్వయముగా

తంజావూరు నేలిన నాయకరాజులు :—

చెవ్వప్ప నాయకుడు	...	1535 — 1561
అచ్యుతప్ప నాయకుఁడు	...	1561 — 1614
రఘునాథ నాయకుఁడు	...	1614 — 1633
విజయరాఘువ నాయకుఁడు	...	1633 — 1673
తక్కనవాయ	...	1673 — 1676
చెంగమలదాసు	...	1675

కవియై అనేక గ్రంథములరచించి ఆంధ్రశారద నారాధించి నాడు. ఈతనిపోషణలో ఆంధ్రవాఙ్మయమున కొకవిశిష్టతయు, యక్షగానముల కొక కొత్త చెలువమును కలిగినవి. అంతవఱ కును మూలమూలల జీవితము గడుపుచున్న యక్షగానము ఈతని యేల్బడిలో రాజసభాప్రవేశమునంది బహుజనాదర పాత్రమైనది.

తన యాస్థానకవులును సమకాలికులును రచించినవే గాక, విజయరాఘవుడు స్వయముగా ననేకములగు ద్విపద కావ్యములు యక్షగానములు పదములు మున్నగునవి రచించి నాడు. ప్రహ్లాదచరిత్రయందలి ప్రారంభసీసమాలిక ననుసరించి యీకింది గ్రంథములు విజయరాఘవుని కృతులుగా తెలియవచ్చుచున్నది.

1. రాజగోపాల విలాసము. 2. చెంగమలవల్లి పరిణయము. 3. గోవర్ధనోద్ధరణము. 4. రతిమన్మథ విలాసము. 5. రాసక్రీడ. 6. పారిజాతాపహరణము. 7. రుక్మిణీకల్యాణము. 8. రాధామాధవ సంవాదము. 9. సత్యభామా వివాహము. 10. ఉషాపరిణయము. 11. కాళీయమర్దనము. 12. రఘునాథాభ్యుదయము. 13. మోహినీవిలాసము. 14. ప్రహ్లాద చరిత్ర. 15. పూతనాహరణము. 16. విప్రనారాయణచరిత్ర. 17. సముద్రమథనము. 18. కృష్ణవిలాసము. 19. పాదుకా

సహాస్రము. 20. పరిణయకలహము. 21. కంసవిజయము. 22. జానకీ కల్యాణము. 23. నవపుణ్యకవితము. 24. ఆంధ్రీకృత గోపికాగీతలు. 25. భ్రమరగీతలు. 26. ఫాల్గుణోత్సవము. 27. రాజగోపాల దండకము. 28. గోపాలునకు వేడుకోలు విన్నపములు. 29. దరువులు మున్నగునవి.

పైరచనలలో కాళీయమర్దనము, ప్రహ్లాదచరిత్ర, పూతనాహరణము, విహారాయణ చరిత్ర, రఘునాథాభ్యుదయము అను యక్షగానములును, రఘునాథనాయకాభ్యుదయమను ద్విపదకావ్యమును ప్రస్తుతము లభించినవి. తంజావూరిలోని గ్రంథములన్నియు ముద్రించి ప్రకటించవలయునని యుద్దేశ ముతో బండితులను బంపి వానికి ప్రత్యంతరములు వ్రాయించి మాచే తెప్పింపఁబడినవి. అందలి యముద్రిత గ్రంథములలో అమూల్యమును, అపరకవిత్రియ కర్తృకమును అగు ద్విపద భారతము ఈనడుమ ప్రకటితమయినది.

మదాసు ప్రభుత్వమువారు ఇటీవల రఘునాథనాయకుని గ్రంథములలో కొన్ని ప్రకటించిరి. మిగిలినప్రహ్లాదచరిత్ర, పూతనాహరణము, కాళీయమర్దనము అను యక్షగానములును మన్నారుదాసకృత హేమాబ్జనాయికా స్వయంవరమును ఈ సంపుటముగా నెలయింపబడుచున్నవి.


పరిష్కర్త.

H

I

ప్రహ్లాద చరిత్రము

కడ్డనకోటి సుబ్బారెడ్డి
పెదపూరాల



విజయరాఘవ భూపాలుడు

J

ప్రహ్లాదచరిత్రము

(విజయరాఘవకృతము)

ఉపోద్ఘాతము.

ఇదియొక దృశ్యకావ్యము. ఇట్టి రచనములను యక్ష గానము లనియు పరిబంధములనియు, మహానాటకములనియు. నాటకములనియు ఆయాకవులు పేర్కొనుచు వచ్చిరి. ఈజాతి కావ్యములు నాట్యసంగీత ప్రధానములై నేటి వీథిభాగవతముల బోలియుండును.

ఈనాటకము విజయరాఘవుని యెమట "నటనపట్టిమ గనుపింప" ప్రదర్శించినట్లు ప్రస్తావననుబట్టి తెలియుచున్నది. "విజయరాఘవస్వామి తెల్పేమాట" యని యిందు కొన్ని వాక్యములు గలవు. వీనిని సామాజికుఁడైన విజయరాఘవుఁడే చెప్పునా, లేక యాతనివేషము ధరించిన నటకుఁడు ఆతనిముం దర విన్నించునా, లేక హంగుదారులే విన్నించి యూరకుం దురా, అని సందేహములు కలుగవచ్చును. వీనిని హంగుదా రులే విన్నింతురనుట సమంజసముగా దోఁచుచున్నది.

హిరణ్యకశిపుఁడు దేవతలనుబాధింప వాసువిష్ణునికడకుఁ బోయి తమబాధలు చెప్పుకొనఁగా ఆయన వారినిసంరక్షిం చెదనని మాటయిచ్చుట, దేవతలింటికిఁ భోవుటయు సూచిం

పఁబడిన తరువాతిదగు కథాసంవిధానము హిరణ్యకశిపుని కొలు
వుతో ప్రారంభమగును.

ఇందలి హిరణ్యకశిపుని సంస్థానవర్ణనయు, విజయరాఘు
వుని యాస్థానము ననుసరించియే చేయఁబడినదని యూహింప
నగును. అచ్చట కటికవారనఁబడెడు వేత్రిపాణులు, విదూష
కులు నుండినట్లును, ఆనాటివిదూషకుని వేషభాషలను బట్టి
యూహింపవచ్చును.

శుక్రాచార్యుని కుమారుఁడు నీరుకావిధోవతి నిలువు
మగ్గపు పట్టుదుప్పటి, కనకపుకళ్ళజోడు, సూరెపుటపు కుళ్లాయి
ధరించి వచ్చెనఁట. ఇది యా నాటి ఆచార్యులును, పండితులును
ధరించువేషమై యుండవచ్చును.

తరువాత వేల్పుమచ్చెకంటులు పదక్రేళికవినిపించుట.
ఇదియును విజయరాఘవుని కొలువుకూటమున జరుగునదే
యని యితరగ్రంథములనుబట్టి తెలియుచున్నది.

ప్రహ్లాదుని వేషమునుబట్టి బురుసాతడుపు, జిగిబంగరు
టండెలు, చిలుకతాళి, కస్తురిబొట్టు, రత్నాంగుళ్యాద్యాభరణ
ములు, అండెలు గజ్జెలు మున్నగువానిని రాజకుమారులైన
చిన్నవాండ్రు ధరించుచుండిరని యూహింపనగును.

ఇందు ప్రహ్లాదునిచే హిరణ్యకశిపునకు మొక్కించు
సందర్భములో "మ్రొక్కేను మొక్కేనయా" యనియు, "ప్రహ్లా

దోహమభివాదయే"యనియు రెండువిధములైన నమస్కార వాక్య ములిచ్చి "యీ రెంటిలో సరిపోయేది చెప్పి మెప్పించేది" అని యొకసలహా (Stage direction) యీయఁబడినది. దీనినిబట్టి ఆనాఁడీవేషములు వేసినవారి యోగ్యతనుబట్టి యీ రెంటిలో నేదేనొకటి యుపయోగింపవచ్చునని యూహింపనగును. ఇంతటితో మొదటిరంగము పూర్తియగును.

రెండవరంగమున పరిస్రోమునికి ఆచార్యులవారు విద్యా బోధముచేయుట. ఇందు గురువుచెప్పిన మాటనే హిరణ్యకశి పుఁడను నర్థముగలదానిని కొంచెముమార్చి విష్ణువాచకముగా పరిస్రోదుఁడుచెప్పును. ఇందు కవినేర్పు చూపఁబడినది. గురువు రాజకుమారునిబుగ్గలు మెలిపెట్టుట చూచిన ఆనాటిబాలుర శిక్షించుట యూహింపవచ్చును.

తరువాతిరంగము హిరణ్యకశిపుని సభాంగణమున పాము లవాని ప్రవేశము, వానిమూపున పాములకానడి, నెంట వాన రము, చేతిలో నాగవరాళి, అతఁడు చేసినపాముల వర్ణనలు నాఁటిపరిస్థితులను నిరూపించుచున్నవి. తరువాత "ఆజ్యోగితులువ చెలువునిపైవిడిచిన బలుచిలువ లెల్లను నలినలియై భూస్థలింబ డిన"అనువాక్యముగలదు. రంగస్థలముపై పాములనెట్లు విడిచెడు వారు? ఆపాములెట్లు నలినలియై పడినట్లు నిరూపించెడివారు? అనునవి కేవలమూహ్యమే. ఇట్టివిషయములను సూచ్యార్థ సూచ నగా సంస్కృత నాటకములందు తెలియఁజేయుచుండిరి. ఇట్లే

జట్లు త్రోడి పోరాటము, ఏనుఁగుచేత ప్రహ్లాదుని మట్టించుట, రంగస్థలమున నెన్నుపదర్శించెడివాఁడో యూహింపనలసినదే. జెట్టుల వర్ణనయు, వేష్లను నాఁటిస్థితులకు ప్రతిబింబములు.

తరువాత తిరిగి ప్రరోహితులు వత్తురు. వారి వేషమును, వర్ణనమును హాస్యరసపోషకములు. వీరు అభిచారహోమము చేయువిధానము, సంకల్పమును వర్ణింపఁబడినవి. ఇందలి హోమము వైదికులుచేయు హోమమువలెనే "హిరణ్యాయస్వాహా హిరణ్యాయేదంనమమ" అనునట్టి వాక్యములతో నిండియున్నది. తరువాత నొకశక్తి యుద్భవించినది. ప్రాయశః ఈమహాశక్తి వేషము నొకఁడు ధరించినచ్చాయుండవచ్చును. ఆశక్తి యోడిపోయి తిరిగి బ్రాహ్మణులపైఁబడినపుడు వాకుపడుకలగుండు హాస్యరస పోషకమయ్యు, వేదాంతార్థగర్భితమై యున్నది.

తరువాత నరసింహావతారము, హిరణ్యకశిపు నారసిం హుల యుగ్ధము, రక్కసుని మరణము, దేవతలువచ్చుట, ప్రహ్లాదుని ర్శింపఁబడును. ఇవియును రంగమునఁబ్రదర్శింపఁబడినట్లూ హిం పవలయును. తరువాత లక్ష్మీ సాక్షాత్కారము, ప్రహ్లాదుని స్తోత్రమును సూచింపఁడినవి.

ఈనాటకమున రంగముల మార్పును, కథాగమనమును మిక్కిలి యల్పముగాఁగన్పట్టు చున్నవి. ఇందుఁగవియొక్క శబ్ద ప్రయోగ నైపుణ్యమును, వర్ణనలనేర్పును జూపట్టుచున్నవి.

ప్రహ్లాద చరిత్రము



శే. శ్రీకొండ రాజగోపాల విలాస నా
టకము సందర్భించు సుకవివంద్య,
మధుకోక్తులను చెంగమలవల్లిపరిణయం
బానతిచ్చిన ప్రతిభా నిధాన,
కోవిదుల్ గొనియాడ గోవర్ధనోద్ధర
ణము రచించిన కల్పనాధురీణ,
రతి మన్మథ విలాస కృతిరాజ మొనరించి
పరగు ప్రాబంధికపట్టభద్ర,
భువిని రాసకీడ నవనీత చోరంబు
హవణించి వెలయు మహానుభావ,
చాతురిచే బారిజాతాపహరణంబు
రచన చేసిన మృదు వచనధుర్య,
ఘనమైన రుక్మిణీ కల్యాణమనుకృతి
నిర్వహించిన బుధసార్వభౌమ,
వరుస రాధామాధవవివాదము ధనాభి
రామం బొనర్చుసర్వజ్ఞతిలక,

పాండిత్యమున సత్యభామా వివాహ వ
ర్ణన యొనర్చిన కవిరాజరాజ,
పార్థు లౌనన నుషాపరిణయ నాటకం
బమరఁ జేసిన శారదావతార,

దక్షిణద్వారకా స్థల వర్ణనాభాగ
ముద్ధరించిన సుపర్వసిద్ధచరిత,
మహిమచేఁ గాళీయ మర్దనం బొనరించు
సరిలేని రాజుల చక్రివర్తి,

ధర రఘునాథాభ్యుదయము నాటకముగా
ద్విపదగా రచియించు ధీరవర్య,
అలమోహినీ విలాసాఖ్య ద్విపదకృతి
నాటకంబొనరించు నలసమాన,

అతి పవిత్రంబు ప్రహ్లాదచరిత్రంబు
సవరించు ఘన మనీషాధురీణ,
హరువుగాఁ బూతనాహరణంబనెడు నాట
కం బొనరించు శృంగారలోల,

తగు ఘుంజరీద్విపద ప్రబంధము నాట
కంబొనరించిన గానచతుర,
విప్రనారాయణ విద్వత్క-థాసంవి
ధానంబొనర్చిన ధీనిధాన,

బుధులు మెచ్చ సముద్ర మథననాటకరాజ
మొనరించు భువన మోహనచరిత్ర,
లలితమా కృష్ణవిలాస నాటకమణి
సల్పిన యష్టభాషాధురీణ,
ఘనతరంబగు పాదుకాసహస్రంబెల్ల
ద్రిపదఁజేయు కళావతీ తనూజ,
రసికులు స్రీణుతింపఁ బ్రణయకలహామను
కృతి యొనర్చిన చమత్కృతిధురీణ,
యతులితప్రౌఢిచే నలకంసవిజయంబు
ఘటియించు భువనవిఖ్యాతశీల,
ఘనమైన జానకీ కల్యాణనాటకం
బమరించు వావదూకాగ్రగణ్య,
నవ పుణ్యకవితనాటక మైఖరి
సేకరించిన వాగ్వైశేష శేష,
కేళిమై గోపికాగీతలు భ్రమర గీ
తెలు తెనిఁగించు నద్యతనభోజ,
సరిలేని ఫాల్గుణోత్సవమెల్ల రగడ చౌ
పదము లొనర్చిన భవ్యచరిత్ర,
ధర రాజగోపాల దండకసందర్భ
మైదర్భిగన్న విద్వత్కవీంద్ర,

సారమా వీర శృంగార సాంగత్యంబు
మెఱయించు రసికుల మేలుబంతి
సంపంగి మన్నారు సాంగత్యము నమర్చి
జగతి హెచ్చిన నెఱజాణరాయ,
గోపాలునకు వేడుకోలు విన్నపములు
దరువులొనర్చునౌదార్యధుర్య,
యేలలు విడిపదాల్ హెచ్చుసంకీర్తన
లధ్యాత్మ లొనరించు నతులచర్య,
వాల్వాచి (?) గుజ్జరి విల్వాడు (?) దండలా
స్యము కందుకక్రీడ యల్లికయును
కొరవంజి శుభలీల గుజరాతి దేశి చౌ
పదము జక్కిణి దురుపదము మదన
బలదూత్యమును, జోగి, పడచాళి, శారదా
సామ్రాజ్యమును, చిందు, సవతిమచ్చు
రంబును, నాట్యకదంబంబు మొదలైన
నాట్యముల్ హవణించు నవరసజ్ఞ,
తే. మహితగాంభీర్య, చోళసామ్రాజ్యధుర్య,
కోటిమన్మథరూప, సద్గుణకలాప,
విక్రమకుమార, రఘునాథవిభుకుమార,
ధ్రువముగా మను విజయరాఘవనృపాల !

వ. పరాకు స్వామివారు హావణించిన ప్రహ్లాదనాటకంబు నటనపటిమ గనుపింప వినిపించేము విన నవధరించుండ.

ద్వి. శ్రీరాజగోపాల, చిరకీర్తిజాల,
కారుణ్య గుణశీల, కల్యాణలోల,
గోవర్ధనోద్ధార, గోపకుమార,
భావజసమరూప, బహుళప్రతాప,
నందగోపకుమార, నవనీతచోర,
చందన మందార సమకీర్తిహార,
కరుణా రసాపాంగ, గరుడతురంగ,
పరమ వచోవేద్య, భవరోగవైద్య,
దక్షిణద్వారకా స్థలకృతలీల,
రక్షింపఁ గదవయ్య రాధికాలోల !

వ. అని విజయరాఘవ భూపాలుఁడు రాజగోపాలస్వామినిఁ గొనియాడి యా దేవతాపట్టభద్రిని పట్టంపుదేవి నేమని ప్రశంసించీని.

ద్వి. కలశాంబు నిధికన్య, కల్యాణధన్య,
సలలిత సౌజన్య, జగదేకమాన్య,
పందారు శర్వాణి, వారిజపాణి,
మందరధరురాణి, మధుకరవేణి,

పరమదయాలోక పాలితలోక,
నియత గజానీక నియతాభిషేక,
భారతీ పార్వతీ భామల l లోనఁ
గోరిన వరమిచ్చుకువలయ నయన,
శ్రీ చెంగమలవల్లి, చెలువైనతల్లి,
కాచి రక్షింపవే కనకాబ్జవల్లి !

వా. అని యిష్టదేవతా ప్రార్థనంబు గావించి నాటక చాటు కావ్యంబు నిర్వహింపఁబూనిన విజయరాఘవ సార్వభౌముఁ డయ్యాదివ దంపతులకు నేమని విన్నవించుచున్నాఁడు.

విజయ రాఘవస్వామి తెల్పేమాట :-మదీయ జననీజనకులైన ప్రధాన వధూవరులార ! హేమారవిందేందిరా రాజ గోపాలకస్వాములార ! నారద పరాశర పుండరీక వ్యాసాది భనదీయదాసుల కగ్రేసరుండైన ప్రహ్లాదుని చరిత్రంబు పరమ పవిత్రంబనియు నెంచి, మీరు నాకుఁ బాలించిన సారసారస్వతంబు సఫలంబుగా నాటక చాటుకావ్యరీతి నర్ణించెద నాకర్ణింపరయ్య,

వా. అని విన్నవించి విజయరాఘవ భూతీకళత్రిందు హావణించిన ప్రహ్లాద చరిత్రంబునకు కథాక్రమంబెటునలెను.

---

1. క్రొవ.

ద్వి. నైమానికులు చాల వర్ణింపఁ దగిన
నైమిశారణ్య పుణ్యస్థలంబునను
పరమపుణ్యుండగు ప్రహ్లాదు భవ్య
చరిత మెట్టిది యని సన్మానివరులు
కరమర్థి నడిగిన గారనంబొదవ
సూరిది వారలఁ జూచి సూతుఁడిట్లనియె :
"పలికెద వినుఁడు తాపసముఖ్యులార !
జలజసంభవుఁగూర్చి సతతంబుఁ దపము
గావించి మును హేమ కశిపుండుభక్తి
దేవకిన్నర నరాధిపులచే మతీయు
నాయుధములచేత నలజడితనకు
కేయును బగలును గృహామునన్ బయట
భూతలమున మింటఁ బొరయకయుండ
ఖ్యాతిగా వరములఁ గైకొని వచ్చి
యావరములచేత నత్యగ్రమైన
కావరమున దేవగణములఁ దఱిమి
త్రిలోక్య రాజ్యమంతయుఁ బ్రతాపమున
నేలుచు యాగాదు లెల్లను దనకు
నర్పింపుఁ డనుచు నయ్యసురేంద్రుఁ డట్లు
దర్పించియున్న, బృందారకులెల్ల

సరసీరుహాసను సమ్ముఖమునకు
నరిగి తద్వృత్తాంత మంతయుఁ దెలుప
నతఁడు వారలతోడ నమృతాబ్ధి నురగ
పతిశయ్యపై నున్న పద్మాక్షుఁ జేరి
రక్కసుఁడొనరించు రాయిడియెల్ల
గ్రిక్కునఁ దెలిపినఁ గమలలోచనుఁడు
తెలిసి మాయలజడి తీర్చెద ననుచుఁ
బలికి వారలఁ బంపెఁ బ్రియమదంబు మీఱ.

వా. ఇవ్విధంబున సుధాసాగరాంతరీపాంతరాళ విహారియగు మురారి పంప సొంపలరంగ నిలింపులు గుంపులుగ వెడలి, తడయక వడిగా మగిడి యజయ్యంబగు నిజభవనంబుఁ జేరినఁ దదనంతర కథాసంవిధానం బెటువలెను.

వా. అంతటఁ గిరీటాద్యశేషభూషావిశేషంబులు ధరియించి దోపాచరవర్ణ్యండగు హిణ్యకశిపుండు గొలువుకు వచ్చెనఁటయెటువలెను.

జతి॥ సౌరాష్ట్రము॥ ఆది॥

నేలపై నడయాడు - నీలశైలంబనఁగ
గాలమేఘమొక్కటి - గదలివచ్చె ననఁగ
వ్రైలోక్యశూరుండు - దైతేయవరుండు
చాల వేడుకమీఱ - సభఁజేరవచ్చెన్ ॥

వా. ఇవ్విధంబున వచ్చిన వియచ్చరవైరి కొలువై యుండె నఁట యెటువలెను.

వా. హితపురోహితామాత్య భృత్య విద్వత్కవిరాజ సమాజంబులు గొలువఁ గొలువైయున్న రాత్రించరసుతాత్రిముండు వేత్రిపాణింజూచి యేమనుచున్నాఁడు.

హిరణ్యకశిపుమాట॥ రారానోరి కటికి ! హాస్యరసంబుఁ జిలుకు పలుకుల నవ్వింప నేర్పరియైన విదూషకుని రప్పించరా.

కటికిమాట: అయ్యయ్య ! ఆలాగే రప్పించెదనయ్యా. రారా నోరి ఆస్థానసంతోషి ! అయ్య పిలిచీని రారా.

వా. అని కంచుకి పిలువ ముంతమొగము దొంతరపంక్తిను కంతిగొంతును గలిగి వింతవింతగంతులుచుచు సభారంజకుఁడు వచ్చెనఁట యెటువలెను.

జతి॥ ఘంటారవము॥ ఏకతాళి॥

వేలిసిగ వేసికొని – వెతివెతికినవ్వులు నవ్వుకొని
నీలిదట్టి గట్టుకొని – కోలకేతుండు వచ్చెను॥

(ఇక్కడ విదూషకుఁడు హాస్యప్రమాటలాడేది.)

వా. ఇవ్విధంబున విదూషకుండు తనవేషభాషలచే దోపాచర కుంజరునకు హృదయరంజకంబు గావించి మగిడెనఁట యెటువలెను.

వా. ఆసమయంబున హిరణ్యకశిపుండు తన సమ్ముఖమ్మున నున్న కటికివానింజూచి మఱియు నేమనుచున్నాఁడు.

హిరణ్యకశిపువాక్యం:- రారా కటికి! నాటకశాలకొలువుకు
ఆచార్యులు మొదలైనవారిని రప్పించరా.

కటికి:- అయ్యయ్య. అయ్యా ఆచార్యనందన! ఏలినవారు
నాటకశాల చూస్తామన్నారు రారయ్య.

వా. అనిపిలువఁగా నాచార్యులు వచ్చేక్రమ మెటువలెను.

ద॥ ముఖారి॥

నీరుకావిధోవతి మీఁద - నిలువు మగ్గపుఁబట్టుదుప్పటి
తీరైన కనకపుఁ గళ్ళజోడు - దీపింపంగా॥
సూరెపుటపు కుళ్లాయిపూని - శుక్రినందనుఁడావేళఁ
జేరవచ్చె దైతేయ - శేఖరుని వద్దికి॥

వా. ఆశుక్రికుమారునిం జూచి శక్రివిరోధి నిగ్గుపసిండి
గద్దియ డిగ్గి నమస్కరించఁగా వా రాశీర్వదించిరఁట యెటు
వలెను.

హిర:- వందనంబిదె నీకు ఆచార్యనందనా!

శుక్ర:- విజయీభవ, విజయీభవ.

వా. అని యాశీర్వదించిన దేశికసుతుని అర్ధాసనంబున నుంచి
దైతేయ మూర్ధన్యుండు సుఖాసీనుఁడయ్యెనఁట యెటువలెను.

హిరణ్యకశిపువాక్యం:-రారా కటికి! కేళిక చూడనలసి యున్నది.
రంభను పిలిపించరా॥

వా. ఆసమయంబున హిరణ్యకశిపుఁడు పిలువనంపఁగా
నాటకశాలవారు వచ్చిరఁట యెటువలెను.

ద. చెఱకు విల్లిడుకాతు చేలకోరులో యున
బిరుదుపాత్రలు వచ్చిరి సురనైరికడకు॥

వా. ఆమచ్చెకంటులు తొంటితెఱగంటిదొరకు చేతులు
మొగిచి యేమని విన్నవించిరి.

మొక్కెము మొక్కెమయా రక్కసరాయ !

హిరణ్యకశిపువాక్యం:- ఓమించుఁబోఁడులార ! యించుకసేపు
పదకేళిక వినిపించరె.

వా. అనిపలుకు పూర్వసుపర్వసార్వభౌముని కుఱంగట
నా కురంగనయనలు మెఱుంగుటందెలరనళి తురంగలింప
శృంగారనటనంబు సలిపిరఁట యెట్టువలెను.

(పదం సమయోచితంగా వినిపించేది)

హిరణ్యకశిపువాక్యం:- రారే యోబాలికలార, మీకేళికబాగా
యెను. మీకేలికి పచ్చలమేలి కడేలు చేకోరే.

వా. అప్పుడామచ్చెకంటులు వియచ్చరవిరోధిచే మెచ్చు
లంది మగిడిరఁట యెట్టువలెను.

నా. ఆసమయంబున నాచార్యులఁ జూచి హిరణ్యకశిపుఁ
డేమనుచున్నాఁడు.

ద్వి. సన్నుత బహువేదశాస్త్రపరీణ,
విన్నపమొక్కటి వినవయ్యాయిపుడు
బాలుఁడైనట్టి మాపరిహ్లాదు మీరు
చాల పోషిమ మీఱుఁజదివించరయ్య.

శుక్రకుమారునివాక్యం:-

ద్వి. దనుజేంద్ర, హర్షమెంతయు నయ్యెనేఁడు
దినము మంచిది భోడితెప్పింపుఁ డతనిఁ
బదునాల్గు విద్యలఁ బ్రావీణ్యమమరఁ
జదివింతు నీమది సంతోషమొదవ.

వా. అని విన్నవింప నన్నిలింపవిరోధి కటికివానింజూచి యేమను చున్నాఁడు.

హిరణ్యా:- రారా కటికి, ప్రిస్లోదునిఁ దోడితేరా.

కటికి:- అయ్యాయ్యా, ఓయి కుమారకంఠీరవ, అయ్యా పిలిచీని రావయ్యా.

వా. అనికంచుకి పిలువ నతని కొలువుకుఁ బ్రిస్లోదుఁడు వచ్చే ప్రిమమెట్టువలెను.

క. బుసపాతఁపుపును, జిగి బం
గటుండెలు, చిలుకతాళి, కస్తురిబొట్టున్,
సుచిర రత్నాంగుళికా
భరణంబులు, పరిఢవింప బాలుఁడు మెఱసెన్.

వా. ఇట్టువలె ప్రిస్లోదుండు వచ్చేప్రిమమెట్టు వలెను.

ద. బిలాహరి॥ ఏకతాళి॥

అండెలు గజ్జెలు - నందందమోయియంగ
అందముగాఁ బ్రి - స్లోదుండు వచ్చెన్.
ప్రిస్లోదోహ మభివాదయే -

మొక్కెను మొక్కినయ్యా యయ్య (ఈ రెంటిలో సరి పోయేదిచెప్పి మొక్కెది.)

వా. అని జోహారు చేసినకుమారుని గారవించి చేరదిగిచి తనదండఁ గూర్చుండ నియమించి దయమించిన పలుకుల బృందారకవైరి గుణనందనుఁజూచి యేమనుచున్నాఁడు.

హిరణ్యకశిపువాక్యం:— ఓఆచార్యనందన ! ఇదియే సుము

హూర్తంబు. ప్రహ్లాదునకు విద్యాభ్యాసంబునకు ముహూ

ర్తంబు సేయించరయ్యా.

ఆచార్యులు:- అయ్యయ్య ! మహాభాగ్యము చేస్తిని. అటువలెనే

చదివించేనయ్య.

వా. అని పలికి గురుతనయుండు హిరణ్యకశిపుని వీడుకొని ప్రహ్లాదునిఁ దోడుకొని భారతీభవనంబునకు వచ్చి విద్యారం భంబు గావించెనఁట యెటువలెను.

శుక్రకుమారుండు చదివే శ్లోకము:-

శ్లో. దంష్ట్రాకరాళవదనం బృందారకభయానహం
హిరణ్యకశిపుం ధ్యాయే త్సర్వవిఘ్నోపశాంతయే॥

ధ్యాయామి ఆవాహయామి సర్వోపచారాన్ సమర్పయామి.

వా. అని హిరణ్యకశిపు ప్రార్థనచేసి యనర్గళ నిసర్గమధు రోక్తి విహారుండగు భార్గవకుమారుండు చక్రిభజన క్రియాశాలి యగు నాశక్రారిసుతుని నేక్రిమాన చదివించెను.

ఆచార్యునిమాట:- రావోచున్న, చదువవోయి ప్రహ్లాద !

గురువాక్యము:- 'నమోహిరణ్యాయ' అనవోయి.

ప్రహ్లాదవాక్యం:- నమోహిరణ్యాంబరాయ.

గురువాక్యం:- ఓయి అఘువలెగాదు. అంబరశబ్దమేలచెప్పేవు ?
నమోహిరణ్యాయ అనవోయి.

ప్రహ్లాదవాక్యం:- నమో హిరణ్యగర్భజనకాయ.

గురువాక్యం:- అయితే నీకీశబ్దము రాదు గంటివి. నమోదైత్య
నరాయ. అనవోయి.

ప్రహ్లాదవాక్యం:- నమోదైత్యహరాయ.

గురుతనయునివాక్యం:- ఓయి బాలకా ! యీపక్షికూల నచ
నంబులేల? నమో దేవభయంకరాయ, అనవోయి.

ప్రహ్లాదవాక్యం:- నమో దేవాభయంకరాయ.

గురువాక్యం:- భళాభళ ! మహాలెస్సాయె. నేనొకటిచెప్పితే
నీవొకటి చెప్పుచున్నాడవు. ఓయీ యెట్టావధానులు!
చూస్తివా తనయద్వాతద్వాలు మానడు. దొరకొమా
రుండు గదయ్యా మనమేమనవచ్చును! ఇఘువంటివానికి
ఎఘువలె చదువు వచ్చునయ్యా.

ఎట్టావధానిమాట:- సర్వావధానిగారూ,మీరు ఇఘువలె వేసరు
కొందురా? మహారాజుకొమారుండు గాడా? బాలుండు
గాడా? ఒక యించుక సోకోర్చి పట్టిచెప్పరయ్యా
వచ్చెడిది గాని.

వా. అనిన గురుండు కోపాటోపప్రచండుఁడై ఆకొండిక పాియంపుఁ జిన్నికుమారుని బుగ్గలు వడివెట్టి దిగ్గునలేచి యేమనుచున్నాఁడు.

శుక్రికుమారునివాక్యం:- ఓరి, దనుజకుల పట్టభద్రుని కడుపునం
బుట్టి త్రైలోక్యాధీశ్వరుండైన దానవాధీశ్వరుఁ డుండఁగా
అదృశ్యుఁడైన నారాయణు నెంచేవా? కానీ కానీ
నీకుఁ దగినబుద్ధి చెప్పించేఁగాని రారా.

వా. అనిచేపట్టి తిగిచిన నాదనుజకుమారుండు భీరుండై గురు కుమారునిం జూచి యేమనుచున్నాఁడు.

పాిహ్లాదుండు చెప్పేది:-

ద॥ కల్యాణి॥ ఏకతాళము॥
హరి సర్వేశ్వరుఁ - డని నే నమ్మితి
నెఱుఁగక నన్నేల - యేఁచేరు।
తపువు సేయక గురు - తనయు, నేవచ్చెదను
సరగున మాయయ్య - సముఖానకు॥

వా. అనుచు వచ్చిన జగత్పాియస్తోత్రపాత్రచరిత్రుం డగు పాిహ్లాదుని సురామిత్రసుతాిమునికింజూపి గురుపుత్రుం డేమను చున్నాఁడు.

శుక్రికుమారుని వాక్యము:-

ఓయయ్యా, యీపాిహ్లాదుండు నేఁజెప్పినచొప్పునఁ జదువక హరికీర్తనలే చేస్తున్నాఁడు. ఎంతచెప్పినా తన యోజ మానఁ డయ్యా.

హిరణ్యకశిపువాక్యం:- మేము వీనికిఁ దగినబుద్ధి చెప్పించేము గాని మీరు విచ్చేయరయ్యా.

వా. అంత నద్దనుజుండు తనూజునితో నేమనుచున్నాఁడు.

హిరణ్యకశిపువాక్యం:-

ద్వి. ఇది యేమిరా యోరి యీయెోజ నీకుఁ
జదువుకొమ్మన్నను జలమురెట్టింప
నాచార్యవలన విద్యాభ్యాసమేమి
యీచరింపక సారె హరి హరి యనుచుఁ
బగవానిఁ దలఁచుచు బాలత్వమునను
మిగుల నాపలుకులు మీఱిఁ జూచెదవు.
తనయుఁడవా నీవు దాయవు గాక
నెనరెట్టు గలుగురా నీమీఁద నిఁకను.

వా. అని కినుక నుగ్గిదనుజాగ్రేసరుండు పలుక నాచిన్ని చెలువుండు కన్నీరుగుక్కుచు, స్తన్నీచరజనీచరునిఁ జూచి యేమనుచున్నాఁడు.

ప్రహ్లాదుని వాక్యము :- అదేమయ్యా, "సర్వం విష్ణుమయం జగత్" అనేవాక్యం పెద్దలానతియ్యంగా విని హరికీర్తన చేస్తే నింతేకాని నావల్ల నేర మేమయ్యా.

వా. అని పలుకుపలుకులకుఁ గోపాటోపపాటవపాట లాక్షుండై శతకోటి ధరద్వేషి ప్రహ్లాదుని దూషించి యేమనుచున్నాఁడు.

హిరణ్యకశిపువాక్యం :-ఓరి! నీవు శతుర్ముండవుగాక పుతుర్ముండవాఁ
మాయెదుట నుండక లేచిపోరా.

హిరణ్యకశిపువాక్యం :-ఓరీ కటికి, ఈవేళ వ్యాళగాహిసిఁ
దోడితేరా.

కటికి: -అయ్యాయ్య, అటువలెనే తోడితెచ్చెదనయ్యా, ఓయ్ పాములజోగి, అయ్య పిలిచీని రావోయి.

వా. అని కటికివాఁడు పిలువఁగా పాములవాఁ డేవిధాన వచ్చెను.

జతి॥ ఆహరి ॥తిట॥

వసుసలకు దిద్దిన - వానరము వెంటరాఁగా
కఱకు మూపునఁ జిల్వ - కావడిఫూని।
పరఁగ నాగవరాళి - పాడుచుఁ బాములజోగి
సరగ వైత్యేందుని - సభఁ జేరవచ్చె॥

పాములవాఁడు : మొక్కేను మొక్కేనయా రక్కసరాజు!
పాలసంద్రాన పవళించిన రాజగోపాలస్వామికి పాను
పైన యోనాగువయ్య ! త్రిపురాలు సాధించిన జంగ
మయ్యకు బంగరు వింటినారియైన యోకోరజీవాలదునే
దారి! నాకు బ్రిసన్నుఁడవు గావయ్యా.

వా. అని జాంగలికుండు భుజంగంబు నేవిధాన నాడించెను.

(పామునాడించేది)

వా. ఇవ్విధంబున జాంగలికుండు భుజంగంబు నాడించి ప్లవంగంబు నేవిధాన నాడించెను.

పాములవాని వాక్యం :

ద్వి. ఓసామి, విన్నపమొకటి గావింతు
నీ సేవ సేయంగ నేర్చినవాఁడ
నాగురు నానతి నాగేంద్రినైన
వేగంబె తడకట్టి విడుమన్న విడుతు.
పాదయుగ్మంబునఁ బన్నగద్వయము
చేదోయియందును జిలువలజోడు
మఱి నోర నొకమహామారుతాశనము
తెఱఁ గొప్పఁబట్టి యైదింటి నాడింతు.
గరుడయంత్రం బుదకంబుపై వ్రాసి
సరగ మంత్రించి యూజలమునేఁ జల్లి
నెటువంటి విసము దా నెక్కియుండినను
చిటిక వేసినయంత జిఱ్ఱున డిగ్గు.
మలయాచలంబున మందరగిరిని
కలధౌత నగమునఁ గనకాద్రియందు
బిలముల నుండెడు భీమసర్పముల
బలువిడి వాకట్టి పట్టి తెచ్చితిని.
మేనులు నిగనిగ మెఱయఁగనున్న

నానావిధములైన నాగుఁబాములను
నిడుఁదలై మిక్కిలి నిలువెల్ల పెక్కు
పొడలఁచేఁ గనుపట్టు పొట్టపెంజెరలఁ,
దోరంబులై చాలఁ దుదఁగోఁక లంటఁ
జూరలమించు దాసరి చిలువలను
నాలుకల్ గ్రోయుచు నవ్యవిషాగ్ని
కీలలు గ్రిక్కెడు కృష్ణసర్పములఁ
బైకొల్పి చాల నాప్రహ్లాదు నిపుఁడు
చీకాకు సేతు నీశ్రీపాదమాన.

వా. అని యా నాగసరంపుజోగి యాభీలవిషాగ్ని జ్వాలంబులగు భోగిజాలంబుల నాబాలునిపై నేలాగునఁ గదియించెను.

దళి ఆరభి! ఆట!

పాములవాఁ డాబాలుని నప్పుడు
బాములఁ బెట్టెను – పాములచేత.

ప్రహ్లాదవాక్యం : హరి హరి! కాళీయభంజన !

వా. ఇటునలేఁ బాములు గదిసినఁ బ్రహ్లాదుండు నిజహృదయసింహాసనంబున నున్న గోపాలసింహంబునకుఁ గేలు మొగిచి "యో కాళీయభుజంగభేది! గరుడతురంగసాది! ఈ పన్నగంబుల భిన్నభిన్నంబులుసేసి నన్నుఁ గావవే" యని విన్నవించెనఁట యెటునలెను.

ప్రహ్లాదుడు చదివే పద్యం :

క. పెక్కు-విధంబుల జిలుగల
కక్కట నైరింపజాల; హరి హరి ! నీవే
దిక్కని యుండుదు నెప్పుడు
గిక్కున మన్నారుసామి, గావ వదేమీ !

వా. అని ప్రహ్లాదుండు వేడిన నాదేవుని ప్రభావంబున జోగి తులువ యాచెలువునిపై విడిచిన బలుచిలువల్లను నలినలియై భూస్థలిం బడిన వాడు తన బరిపెల్లులు తలబెట్టుకొని హిరణ్య కశిపునివద్ద కేవిధాన నచ్చెను.

ద॥ యదుకుల కాంభోజి॥ ఏకతాళము॥

పాములగోల్పడితిని ఈ - పాపజాతిమాట విని
ఏమనిచెప్పుదు నా - యీడువారితో॥

వా. అనుచు వచ్చిన పాములవాడు హేమకశిపునితో నే మనుచున్నాడు.

పాములవానివాక్యం:- ఓసామీ, పాములచేత నెన్ని బాములు పెట్టినా పాములే తుత్తుమురాయెగాని యీనీచుడిసు మంత్రైనా విసమంటి కసుగందడాయెనయ్యా.

హిరణ్యకశిపువాక్యం:-

అయితే నీచేతగాదు పోరా ఓరి. ఓరికంచుకి ! జగ జెట్లను దీసుకరారా.

కటికి:- అయ్యయ్య! అటువలెనే తోడి తెచ్చెదనయ్యా.
ఓహో జగజెట్లు! ఏలినవారు పిలిచేరు రాగోయి.

వా. అని రాత్రించరుండు పంప వేత్రిపాణి పిలువ కండలు దిరిగిన కుఱుమట్టంపు గట్టిరెట్టలతో, నెఱమట్టి పచ్చడంబులతో గుఱుచజెట్లచేనొప్పు బరిబోడితలలతో మట్టిపట్టించి కట్టిన గట్టి వగదట్లతో జగజెట్లు వచ్చిరఁట యెటువలెను.

జతి॥ మలహరి॥ ఝంఝాని॥ త్రిపుట॥

బలుమట్టి పచ్చడంబులు బిగువు దట్లు
దళమైన చేతాళ్ళు - దనరఁగను॥
పలుతెఱంగుల డవిణమలహరి మెఱయఁ గా
వలనొప్ప జగజెట్లు - నచ్చిరావేళ॥

జెట్లభాష:- సలాము సలామయ్యా దానవలలామ! కత్తిరం గాజెట్టి, అడ్డతలహనుమాజెట్టి, నిమాజెట్టి, బవనాజెట్టి వీరు మొదలైనవారిలో మాచేతిపెట్టు తిననివారులేరు. దూరదేశాననుండి స్వామివారికీర్తిప్రతాపాలు విని వస్తిమి. మీవేడుక చెల్లించేము చూడ నవధరించుఁడ.

వా. అని తమపౌరుషంబులు విన్నవించిన జెట్ల కాజగదేక వీరుండు తాళ్ళు ఇప్పించెనఁట యెటువలెను.

వా. ఈవిధాన నసమ సమరసన్నాహఝౌరేయులై కాసెవేసి కొని యుప్పొంగి భుజంబులప్పళించుచు రంగమధ్యంబున నిలిచి యభంగుర సంగరోత్సాహసాహసంబులు దైవాఱి వారిలో

నిద్దఱు జగజెట్లు చెంతనున్న హోంతకాకుచెంత నంత నిలిచి హెచ్చరింప నొకరొకరితో మత్సరింపుచుచేరిరఁట యెటువలెను.

(జెట్లుపోరాడేది)

హిరణ్యకశిపువాక్యం:- అవునోయిజెట్లు ! పోరాడి బిరుదు చెల్లించుకొంటిరి. ప్రహ్లాదుని మట్టుపెట్టిరారోయి.

ద॥ కాంభోజి॥ ఆట॥

జగజెట్లు తమపుణ్య - జననాథుఁ డంపఁగా
తగుజెట్టిసాదనఁ - దనరుచును
అగణిత హరిభక్తి - నలరెడు ప్రహ్లాదు
బిగియ సందువేసి - పెనఁగిరి.

ప్రహ్లాదుని మాట:- హరి హరి ! చాణూరమర్దన !

వా. ఇట్లు జగజెట్లు పెనంగిన, ప్రహ్లాదుండు యాదవచక్రవర్తి దివ్యమూర్తి భావించి, భావంబునకు రావించి, చాణూర మల్లుల గెలిచిన వల్లవీవల్లభ, యీమల్లుల తుళ్ళడంపవేయని విన్నవించెనఁట యెటువలెను.

ప్రహ్లాదుఁడు చదివేపద్యం:-

క. జగజెట్లు తూరి నాపై
బిగియంగా సందువేసి పెనఁగెద రణఁపన్
దగదే చాణూరాంతక !
జగదీశ్వర, సుప్రసన్న, సంపఁగిమన్నా !

వా. అని విన్నవింప నాచిన్నికొమరుని హృదయంబులో నున్న పెన్నుని కామోదకీ గదాఘాతపరిభూతులై వారా దితి కుమారునింజేరి యేమని విన్నవింపుచున్నారు.

జెట్లమాట:- ఓసామీ, ఆబాలునితోఁ బెనంగి పెనంగి మా దేహంబులు గులగుల లయ్యెనయ్యా. నీపట్టి మట్టుపెట్ట మాచేతఁ గాదయ్యా.

హిరణ్యకశిపుమాట:- అయితేసోరాఁబరి ! ఓరికటికి ! మద హస్తిఁదెమ్మని మావంతుని కెచ్చరింపరా

కటికివాక్యం:- అయ్యయ్య ! ఆలాగే తెప్పించెదనయ్యా. ఓసూ మావంతుఁడ ! ఏలినవారు మదపుటేనుఁగును దెమ్మనేసు కొమ్మునత్తలు కట్టుకొంచు రావోయి.

వా. అని భాగుదారుండు పిలువ బలవంతుఁడైన మావంతుఁడు కక్కసంబునఁ జాలవెక్కసంబగు నొక్కదిక్కరిరాజంబు రక్కసిరాయనిసమ్ముఖంబునకుఁ గొనివచ్చెనఁటి యెటువలెను.

జతి॥ ద॥ కన్నడ॥ రూపకము॥

మదవాసనలకుఁ దు - మ్మెదలు ఝుమ్మనిరాఁగ
మదపుటేనుఁగు దెచ్చె - మావంతుఁడప్రుడు॥

మావంతుని వాక్యము:-

గవుసు వచ్చెనయ్యా దానవలలామ !

గీ. అయ్య యిదిగొలునకుఁ జెయ్యియందఁ జిచి
యెంత మదసింధురమునైన నెదిరిపొడుచు
గబ్బివగమించు గొబ్బిమెకంబునైన
మీటి చూపించినంతనే కీటణించు.

హిరణ్యకశిపువాక్యం:- ఓయి మావంతుఁడ ! యీమదదంతిచేఁ బ్రహ్లాదుని మదమణంచి రానోయి.

మా:- అయ్యాయ్య.

వా॥ అనిన మావంతుఁ డాహ్వైష్ణవోత్తమునిపై మదహస్తిని హత్తించెనఁటు యెటువలెను.

జతి॥ ... ...

వా॥ ఇవ్విధంబున నమ్మహాగజంబు కొమ్మలఁ గ్రుమ్మిన నమ్మహాభాగవతుండు తన నిండుమనంబుననుండు పుండరీకాక్షునిఁ దలంచి "యోశరణాగత వజ్రపంజర ! కువలయాపీడకుంజరభంజన ! నన్ను రక్షింపవే!"యని విన్నవించెనఁటయెటువలెను.

ప్రహ్లాదుండు చెప్పేది:-హరిహరి ! కువలయాపీడభంజన !

క. మదసింధురంబు నాపైఁ
గదియింపఁగఁ జేసెఁ దండ్రి గడుసరి యహహా !
మది నేనెటువలెఁ దాళుదు
సదయుఁడవై మనుపవన్న, సంపఁగిమన్నా!.

వా. అని యాదేవుని ప్రభావంబునఁ గక్కసపుఁదనుంగు మొక్కలంబునకు నొక్కింతయుఁ జెక్కుచెమరకయున్న యుక్కుమాకుని స్రుక్కించలేక మావంతుఁ డావృత్తాంతం బన్నిశాచ రేంద్రునకు విన్నవింప మగిడెనఁట యెటువలెను.

ద. ఘుంటారవము॥ ఏకతాళము॥

పోరనిసువు మీఁదఁ - బోరాడియడఁచిన
వారణమును మా - వంతుఁడు దెచ్చె.

మావంతునివాక్యం:- ఓసమరవిక్రమకంఠీరవ, ఈసమదసామ
జంబుచే నాచిన్నిబాలుని దూలించరాదయ్యా.

హిరణ్యకశిపుమాట:— అయిఁతే నీచేతఁగాదు పోరాయోని!
రారా కటికి! పురోహితులఁ దోడుకరారా.

కటికి :- అయ్యయ్యా! అలాఁగేదోడుక వచ్చెదనయ్యా! ఓహో
పురోహితులు! ఏలినవారు పిలిచేరు రారయ్య. అని
వేత్రపాణి పిలువఁగాను భీతిసుకులు తమలోఁ దా మే
మను చున్నారు.

పురోహితులమాటలు:-

ఎఱ్ఱావధానిమాట:- సర్వావధానిగారు, నగరివాకు మనలఁ
బిలిపించిన కార్యమేదో!

సర్వావధాని ప్రత్యుత్తరం:- ఎఱ్ఱావధానులుగారు! మీరషుం
డుండఁ, నేను నగరిలోనికిఁబోయి విచారించి వచ్చే
గాని.

సర్వావధాని :- అదేందిరా పడుచుసుడియ ! పెద్ద పిన్నయం తరువు లేక యెదురుమాటలాడుచున్నాఁడవు. నీవు రాజాస్థానానకు యోగ్యుండవషరా ?

ఎష్టావధాని : ఓరీ వజ్రిశుంఠ ! వయసు చెల్లితేనే నీవొక పెద్దవషరా ? నావలె వేదశాస్త్రాలు పరీక్షయిచ్చేవు ?

సర్వావధాని : ఓహోహో పడుచునరక ! నిన్ననే సరిచేసుకొని వేదశాస్త్రాలు పరీక్షయిస్తేగాని మాకు ప్రతిష గాదేమో ! ఇషువలె యదాతదాలాడక యూరకే యుండఁగదరా.

కటికివానిమాట :- ఓయీ మీలో మీరేల కొట్లాడుచున్నారు ? నగరివారు మిమ్మిద్దరినిన్ని పిలువ మన్నారు రారోయి.

దరువు ॥ రేవగుప్తి ॥ ఏకతాళి ॥

గంగ మట్టిఁ బెట్టి నీరు - కావిఖోవతులు గట్టి
కెంగేల దర్భములళ్ళు - పంచాంగములఁబూని
పొంగుచు వచ్చిరి విప్ర - పుంగవులప్పుడు
బంగారు పేరుగల్గిన - బలశాలికడకు.

ఆశీర్వాదం : అఖండభూమండలాధి పత్యమస్తు.

హిరణ్యకశిపు వాక్యం : ఓ భూమిసురులార, మీరాభిచార హోమము చేసి యీమొక్కలి సుడియని యుక్కణఁగించరయ్యా.

పురోహితుల మాట : మహాభాగ్యమాయెను. అఖువలె హోమము చేసేమయ్యా.

సంకల్పము : శ్రీ హిరణ్య హిరణ్య. హిరణ్యకశిపో రాజ్ఞయా పరివర్తమానకాలే నారాయణ పరిహ్లాద విజయాయాభి చార హోమం కరిష్యే. హిరణ్యాయస్వాహా హిరణ్యా యేదంనమమ, దానవేంద్రాయస్వాహా దానవేంద్రా యేదం నమమ. దివిజాంతకాయస్వాహా దివిజాంతకా యేదం నమమ. మహాకూరాయస్వాహా మహా కూరాయేదం నమమ.

శ్లో. ఏహి శక్తే మహాశక్తే ప్రహ్లాద విజయం కురు
దానవేంద్రస్య సంతుష్ట్యై మహాఘోరతరాకృతే ॥

వా. అని వారాచరించు ఘోరాభిచార హోమకుండంబున నుండి బ్రహ్మాండభాండంబు గబళించు నుద్దండ మస్తకంబుతో మండలాగ్రమండిత హస్తంబుతో గొండంత దేహంబుతో చండ సాహసోత్సాహంబుతో నొక మహాశక్తి వెడలి వచ్చెనఁటయెటువలెను.

జతి॥ ద॥ రాకియు॥ రూపకము॥

నిప్పులు గుప్పళించుచు నేత్ర - గోళములతో
గొప్పము మ్మొన వాలుతోఁ - గుప్పిగంతులతోఁ।
నుప్పరంబుదాఁక పెరిగి -- హోమకుండంబు వెడలి
-కప్పుమేని యుగ్రశక్తి - కదలి వచ్చెనపుడు ॥

ఎట్రావ :- అయితే నే నున్నాఁడనంచున్నాఁడవు. నన్ను జూపుమా నీకు దర్భపవిత్రి మిచ్చేఁగాని.

సర్వావ:- నేనుండిగదవోయి నిన్ను జూపవలెను. నన్ను జూపుమా నీకు దర్భ చక్కిలమిచ్చేఁగాని.

ఎట్రా :- అదిగో నీవు, ఇదిగో నేను. ఇదిగో నీవు, అదిగో నేను. నీవుఁబదిలం, నేఁబదిలం. నేఁబదిలం నీవుఁబదిలం.

వా. అని యిటువలె శక్తికరాఘాతభీతులైన భూసురులయ్యసురేందుని సమ్ముఖంబునకు వచ్చి యేమనుచున్నారు.

బ్రాహ్మణులమాట:- అయ్యయ్య మదీయాభిచారహోమంబున నావిర్భవించినశక్తి యయ్యర్భకునిఁ జెనకలేక మాపైఁ గుప్పించిన దప్పించుకురాఁ బడ్డపాటు ఎంతైనాకద్దయ్యా.

హిరణ్యకశిపువాక్యం:- పోపోరోయి ! మీరొక బ్రాహ్మణుని కొడుకులఁట ! మెడఁ బట్టి నూకరా.

హిరణ్యకశిపువాక్యం:- రారా కటికి, పట్టుకోదునిఁ దోడితేరా.

కటికి:- అయ్యయ్య ఆలాగే నోడితెచ్చేనయ్యా. ఓయికుమార కంఠీరవ, అయ్య పిలిచీని రావయ్య.

వా. అప్పుడా హిరణ్యకశిపుం డడక్కుమారవరేణ్యుండు విష్ణుశరణ్యుండై తాఁజేయించు గాసికి నిసుమంతైనఁ గసిగందకయున్న చందంబున కచ్చెరువంది తనతనయుని నిగ్రహింపఁ దనచేతఁ గాని యితరులచేతఁ గాదని నిశ్చయించి బాగుదారునిఁ బంచి యామహాభాగవతుని రప్పించి, రూక్ష కటాక్షంబుల నీక్షించి యేమనుచున్నాఁడు.

హిరణ్యకశిపువాక్యం:- ఓరి, విషపుచ్చమా ! దేవతలకు దేవతనై నేనుండఁగా దేవతాంతరంబు గద్దనేవు. వద్దన్నా వినవు. నీకీదుర్బుద్ధి యెట్లుసిద్ధించే దెలుపరా.

ప్రహ్లాదవాక్యం:- ఏమయ్యా సర్వపరిపూర్ణుఁడైన దేవునిఁ దలఁచుట యిది దుర్బుద్ధి యందురా ?

హిరణ్యకశిపువాక్యం:- ఓరీ నీదేవుండు సర్వపరిపూర్ణుఁ డంటివి గదా ! అది యెటువలెఁ దెలుపరా.

ప్రహ్లాదువాక్యం:- అయితే విన్నవించేనయ్యా.

ద్వి. వనములయందు జీవనములయందు
ధనములయందు సాధనములయందు
నగములయందుఁ బన్నగములయందు
జగములయందును శౌరి దాఁగలఁడు.
అఖిల ప్రపంచంబు హరిమయంబగుట
నిఖిలమందు నతండు నిజముగాఁగలఁడు.
అతఁడు నీయందు నాయందుఁ గల్గుటకు
దితిజాధినాథ, సందేహ మేలయ్య !

వా. అనిన హిరణ్యకశిపుం డేమనుచున్నాఁడు.

ద. ముఖారి॥ ఆది॥

నిక్క-ముగా నోరి, నీయందు నాయందు
దిక్కు-లయందు నీ - దేవుండు
ఒక్క-చందంబున - నున్నాఁ డంటివిగా యీ
యుక్కు-కంబంబులో - నున్నాఁడా !

పల్లవి॥ తెలుపరాయోరి
తెలుపరాయోరి, నీదేవుఁ డెందున్నాఁడో
వలవనిమాటలు - వదరేవుగా ॥తెలు॥

వా॥ అనిన ప్రహ్లాదుం డేమనుచున్నాఁడు॥

ద॥ రక్కసరాయ సర్వజ్ఞుండవైయుండి
యక్కటా ! యీమాట - లాడుదురా॥
దిక్కుల నన్నిట - దీపించు దేవు...
..... - నీవేచూచేవయ్య॥
నీవేచూచేవయ్య - దేవుఁడు కలఁడో లేఁడో
నేవిన్నవించనేల - యీవేళ॥ నీవే॥

వా॥ అనిన ప్రహ్లాదుని.....మున్న...అందు సమగ్ర దురాగ్రహావ్యగ్ర దానవాగ్రేసర విగ్రహ జాగ్రన్నఖాగ్ర మండలాగ్రంబగు నుగ్రనరసింహ విగ్రహంబేవి.....

తాళం॥ తకతకధిమిధిమియ నెడు
తాళగతి చెలంగుచును
పకపకనవ్వుచును బటుతరంబుగను ।
తెకతెక నకు పా.....
.....చును - సరవి నటియించెన్॥

వా॥ ఇత్తెఱంగున హుంకరమత్తుగా వర్తించు మర్త్యకంఠీరవు నిప్పెఁ గినుకయెత్తి యున్మత్తదైత్యాగ్రణీ.....
... ...

హరిగె కత్తిఁబూని యాహేమకశిపుండు నరహరిఁ గదిసె నిబ్బరముగను.

నృసింహుని వాక్యం:-ఓరీదైత్యాధమ ! ఓడక నన్నెదిరించి....
.....నిలు నిలురా నీశౌర్యము చూచెదగాని.

హిరణ్యకశిప్రువాక్యం:- ఓమనుజపంచవదన ! కదనములో లోక
మల్లా జయించిన నే.....
పరాక్రమము చూడుమా.

వా. అని మనుజకేసరి డాసి యారక్కసునితోఁబెక్కు విన్నా
ణంబులఁ బెనంగి వానిని ప్రుక్కించే క్రమమె .....
ద.....దూలి రణమున నరహరి
కక్కితం బెనఁగెను - గదిసి యావేళ॥

వా. ఆకనక కశిపుండు ... ... గనుక నావిన్నాణంబుగ
... ...
ఎటువలెఁ బెనఁగెను.

ద. పంతువరాళి॥ రూపకము॥
హత్తి దానవేంద్రి - నవలీలహరిసరి
బిత్తరమునఁ బెనఁగి వాని - బీరమణ.....
... ...
త్తరము దప్పించుకోగాను నారసింహుండు నారసింహా విధంబుల
వాని మట్టుపెట్టే క్రమమెటువలెను.

ద॥ ఆట॥ యదుకులకాంభోజి॥

.....కు గోళ్ళఁబట్టి డొక్కచీరి సుక్కక
పేగులు చుట్టి పట్టితీసి గక్కున జన్నిదములుగాఁ
బూనెనప్పుడు. (ఈదగువాడి తీరుచున్న హిరణ్యకశిపు
ని కళేబరం తోసివేసేది).

వా. ఇటువలె బలురక్కసుని నులిచి గీటడఁగించియు శాంతుండుగాకున్న నాయుగ్ర నరసింహుని శాంతి నొందించుకొఱకుఁ బ్రహ్లోదాదిదేవత లేవిధాన వచ్చిరి.

ప॥(శ్రీ)రాగము॥ఆది॥

వారిజసంభవ - వాసవపృముఖులైన
వారుదేవతలెల్ల - వచ్చిరావేళ॥

వా. ఆశంకర పంకజాసనులు వీరనరసింహునిఁ జేరనెఱిచి తమలోఁదా మేమనుచున్నారు.

ఈశ్వరునివాక్యం:- ఓపద్మసంభవ, యీ నారసింహస్వామిని వేడుకోవయ్యా.

బ్రహ్మవాక్యం:-ఓమహాదేవ, నేవెఱతు,నీవతనిఁ బ్రార్థింపవయ్యా.

వా. ఆసమయంబున దేవేంద్రుండు పావకాదిదిక్పతులఁ జూచి యేమనుచున్నాఁడు.

దేవేంద్రునివాక్యం:- ఓదిక్పతులారా! ఈవీర నరసింహమూర్తి యింతట శాంతుండు గాకున్న నితని కోపానలజ్వాలపాలు గాక లోకంబులు నిర్వహించునా.

దిక్పాలకులవాక్యం:- ఓ దేవతా సార్వభౌమ, యీ దేవదేవుని కోపంబు దీరిన నెనుక వత్తుముగాని మన మీచేరువ నుండేది మేరగాదయ్యా.

వా. అని బ్రహ్మాదు లొకరి కొకరు గుజగుజలుపోవుచుఁ దాము చేర నలికి యతని శాంతునిఁ గావింప సంపద్ధూటిని రావింపఁగోరి యాశంపాలతాంగి నేమని స్తోత్రము చేసేరు.

దేవతలు చదివేది:

ద్వి. మత్తకోకిలవాణి, మన్నారురాణి,
యలికుల నిభవేణి, యంబుజపాణి,
శ్రీచెంగమలవల్లి, చిత్తజుతల్లి.
క్షీరాబ్ధికన్యక, శీతాంశుచెల్లి,
కాంతలమేల్బంతి, కలుములదొంతి,
చెరుడైనపూఁగొమ్మ. యపరంజిబొమ్మ,
ముద్దులరాచిల్క-, మురుపైనకొమ్మ,
జక్క-వగుబ్బెత, చందనగంధి,
చంద్రబింబానన, జగదేకమాత,
రక్షింపు మముఁ జాల రాజీవనయన!

వా. అని యీచందంబున నిలింపవర్గము నుతింప మహాలక్ష్మి యేవిధాన సాక్షాత్క-రించెను.

ద॥ కేదారగౌళ॥ఆది॥

చెంగటఁ జేరి ది – వ్యాంగనలు గొల్వఁగా
బంగారు బొమ్మవలెఁ – జెంగమ్మ వచ్చెన్.

వా. ఇటువలెఁ దమ్మిదివాణంపుమచ్చెకంటినిఁ జూచి ముక్కంటి మొదలైన తెఱగంటిదొర లేమనుచున్నారు.

(బ్రహ్మరుదాదులు అమ్మవారికి విన్నపంచేసుకొనేది)

ఓజగన్మాతా, దైతేయవీరుని సంహరించియు నీ నృసింహస్వామి కోపము దీఱికున్నది. నీవతని సన్నిధింజేరి పరిసన్ననిఁ జేయవమ్మా.

లక్ష్మీదేవివాక్యం:–ఓ దేవతలారా! యీదేవదేవుని యవతార సహస్రంబులఁ జూచితి. ఇంతటికోపంబు మున్నెన్నఁడుఁగాన. నేనీసమయంబునఁ జేర మేరగాదు. అతనిఁ బ్రార్థింపుమని పరిస్లోదుని వేడుకొనరయ్యా.

వా. అనినఁ బ్రిహ్లాదునిఁ జేరి యరవిందభవాదిబృందారకు లేమని పలికిరి.

బ్రిహ్మరుదాదుల వాక్యం:–

ఓయి పరిహ్లాద! నీకుఁ బ్రిసన్నుఁడైన యీయుగ్ర నరసింహుని యాగ్రహాము దీర్ప నీచేతనేగాని యితరులచేతఁ గాదయ్యా.

వా. అని వేల్పులు వేడుకొనినఁ బ్రిహ్లాదుండు తనదేవుని సన్నిధానంబున కేవిధాన వచ్చెను.

ద॥ పంతువరాళి॥ ఏకతాళము॥

నారసింహుని కినుక - తీరఁజేసెదనని
క్రోరి ప్రహ్లాదుండు - చేరెనావేళ॥

వా. అమ్మహాభాగవతకంఠీరవుండు హర్షగద్గదకంఠారవం బుగ్గో నైకుంఠకంఠీరవునిఁ గొనియాడెనఁట యెటువలెను.

ప్రహ్లాదునివాక్యం:-

ద్వి. జయ రాజగోపాల, జయ దయాశీల,
జయ శేషఫణితల్ప, జయ నిర్వికల్ప,
జయ భక్తమందార, జయ నిర్వికార,
జయ పుండరీకాక్ష, జయ సురాధ్యక్ష,
జయ శార్ఙ్గకోదండ, జయ జగత్కాండ,
జయ రమాహృదయేశ, జయ చిత్ప్రకాశ,
జయ ఘనాఘనవర్ణ, జయ జగత్పూర్ణ,
జయ చక్రిధాకేయ, జయ జగద్ధేయ,
జయ విహంగతురంగ, జయ కృపాపాంగ,
జయ దేవమూర్ధన్య, జయ జగన్మాన్య,
సాక్షాత్కరించి మా చనవు పాలించి
రక్షింపు మముఁ జాల రాజగోపాల.

వా. అని యాచిన్నిచెలువుండు సన్నుతింప నాపన్నశరణ్యుఁడైన యున్నరకేసరి ప్రసన్నుఁడై ప్రహ్లాదు నాదరించే క్రమమెటువలెను.

నృసింహుని వాక్యము: ఓయీ పరిస్థాద, నీవు మామీఁదఁ జాలా భక్తియుంచితివి గనుక మాభక్తులలో నీవే పరమ భక్తాగ్రేసరుండవోయి.

వా. అని యాదేవుండు పరిస్థాదు నాదరించే సమయంబున మహాలక్ష్మ్మదేవియు నరసింహస్వామి నేవిధానఁ జేరెను.

ద॥ కాంభోజి॥ ఆట:

కరమున నుదిరి బం – గరు తామరపువ్వు
ధరియించి శ్రీలక్ష్మ్మ – నరహరిఁ జేరె॥

అమ్మవారు పెరుమాళ్ళ సన్నిధిఁ గూర్చుండెను.

వా. అప్పుడా కలకంఠకంఠీతిలకంబు నృకంఠీరవునితో నేమని పలికెను.

మహాలక్ష్మ్మవాక్యం:- ఓ భక్తమందార! పురందరాది బృందారకులు మీపాదారవిందంబులు సేవింప వచ్చినారు. వారికిఁ బ్రసన్నుండవై రక్షింపరయ్యా.

వా. అని యన్నలినసదన విన్నవింప వెన్నుండు ప్రసన్నుండౌటఁ దెలిసి దేవత లతని నేవిధానఁ జేరిరి.

ద॥ రేవగుప్తి॥ఏక తాళము॥

బలభేది మొదలుగాఁ – గలదేవతలెల్ల,
జెలఁగి నారసింహునిఁ – జేరి రావేళ॥

బ్రహ్మరుద్రాదులవాక్యం:- శరణు శరణ్యా శరణాగత వజ్ర పంజర, ప్రహ్లాదవరద !

వా. అని యా బ్రహ్మరుద్రాదులు నృసింహస్వామినిఁ గొనియాడిరఁట యెటువలెను.

విన్నపము:-సత్యభామామనోహరా !మీరు పదారువేలగోపికాస్త్రీలతోఁగూడి జలక్రీడలాడిన మహిమవలన 'కృతఘ్నా నాస్తిమర్యాదా' అన్న వచన మున్నప్పటికిని,ఆకృతఘ్నత్వంబు పోఁగొట్టిన హరిద్రానదిని ఒకసారి స్నానంబు చేసినంతట్టనే సకలతీర్థంబుల నాడిన ఫలస్వారస్యంబు కలుగుం గావున, మీమహత్త్వంబు వర్ణింప నెంతటి వారము అయినను నాయందు దయయుంచి రక్షింపవే సహజగుణసంపన్న, సంపంగివన్న.

వా. అని సుర లతని సమ్ముఖంబున నున్న నా నృసింహస్వామి సంతుష్టాంతరంగుండై ప్రహ్లాదుని రాజ్యాభిషిక్తుఁజేయు సమయంబున బ్రహ్మాదిదేవతలు పుష్పవృష్టి గురిపించే క్రమ మెటువలెను.

ద॥పాడి॥ ఏకతాళి॥

వలపులపువ్వుల - వానలు హరిపైఁ
గులిశధరాదులు - గురియించిరఫుడు॥


వా. అప్పుడా నరసింహస్వామి సమ్ముఖమున రంభోర్వశులు మంగళప్రదముగా నటించిరఁట యెటునలెను.

మన్నారుదేవికి మంగళం.

వా. ఇవ్విధంబునఁ బ్రహ్లాదునకుఁ త్రైలోక్యసామ్రాజ్య సింహాసనంబు పాలించిన నృసింహస్వామి అచ్యుతవిజయ రాఘువభూపాలునకు ఆయురారోగ్యైశ్వర్యాభివృద్ధియు ధన కనక వస్తు వాహన సమృద్ధియు అఖండ భూమండలాధిపత్యమును గలుగఁజేసి రక్షించుగాక.

ప్రహ్లాద చరిత్ర సంపూర్ణము

పూతనా హరణము.



విజయరాఘవ భూపాలుఁడు

పూతనాహరణము

(విజయరాఘవ కృతము)

ఉపోద్ఘాతము

దీనిని రచించినవాఁడు విజయరాఘవుఁడు. ఇందలి కథ పూతనను శ్రీకృష్ణుఁడు సంహరించుట. ఇందు అంకవిభజన లేదు. రంగస్థలము మారదు, కథాపరిణతిగాని, ఫలసంపాదన యొక్క క్రమపరిణామముగాని లేదు. శిశువైనశ్రీకృష్ణునకు పాలిచ్చుటకు పూతనవచ్చుట, అది కృష్ణునిచేఁ జచ్చుట, దాని కళేబరమును గొల్లలు మోసికొనిపోవుటయే యిందలి కథావస్తువు.

ప్రస్తావనయందలి "స్వామివారు హావణించిన నాటకంబు నటనపటిమ గనుపింప వినిపించెదము" అను వాక్యములనుబట్టి ఈనాటకము రాజసన్నిధిని ఆడినట్లు స్పష్టమగుచున్నది. ఇట్లే ప్రహ్లాద చరిత్రయందును, కాళీయమర్దనమునందును గలదు. ఇందుఁ బన్నిద్దరాళ్వార్ల స్తుతి గలదు.

ఇందలి నందవ్రజవర్ణనము, సూత్రధారాదులచేఁ గీర్తింపఁ బడి యుండవలెను. తరువాత యశోదాప్రవేశమును సూత్రధారుఁడు సూచించినాఁడు. ఆవర్ణన చేయునపుడు ఆరీతిని యశోద వేషము ప్రవేశించునని యూహింపవచ్చును. తరువాత యశోద

కును జెలికిని సంభాషణము. యశోద బాలునెత్తుకొని 'తత్తధిక త్తోం' అని కరతాళము లొత్తుచు నటియించెను. అనఁగా దరువులును, పదములును రెండువిధములుగాఁ బాడఁబడుచుండెడివి. నాటకములోని పాత్రధారులు తమ సంభాషణములో పాడునవి కొన్ని, వెనుక హంగుదారులైన పాటకాండ్రు పాడునవి కొన్ని.

ఇందు ప్రణవము, ద్వ్యక్షరి, షడక్షరి, అష్టాక్షరి, ద్వాదశాక్షరి, శతాక్షరి, సహస్రాక్షరి, వర్ణమాలిక, ద్వ్యయము అనువానిని పేర్కొని వానిని గోపాలుని యలంకారములుగాఁ గవి వర్ణించినాఁడు. వేదములు, పాంచరాత్రము, భారత రామాయణములు, వేదాంగములు, పురాణములు, ఇతిహాసములు, షడ్దర్శనములు అనునవి విష్ణుస్తవపదములైన గ్రంథములుగాఁ బేర్కొనఁబడినవి.

దేవుని యలంకారములుగా వస్త్రములు, ఫూతలు, మొదలైనవి తమకాలమున రాజులుధరించునవియే ఆరోపింపఁబడినవి. "వలిపెచెంగావిదుప్పటి, చలువగందపుఫూఁత, పతకము, కట్టాణిచౌకట్లు, కస్తూరితిలకము," మొదలగు నలంకారములు గోపాలుఁడుధరించినట్లు వర్ణింపఁబడినది.

ఫూతన బాలెంతరాలివేషమునవచ్చి, తాను దాదినియు, వాల్మీకి మొదలైనవారికందఱికిని బాలిచ్చి బాల

వర్ధని యనుపేరఁ బ్రసిద్ధికెక్కినదనియుఁ జెప్పుకొని శిశువులకు సామాన్యములగు బాలగ్రహపీడలు, పక్షిదోషము, సర్ప భయము మున్నగు వ్యాధులను బోఁగొట్టుదునని చెప్పెను. చెలులు లోనికిరావలదనియు, బాలునికి దృష్టిదోషముతగులు ననియుఁ దొలుత పూతనను నివారించిరిగాని తరువాత నంగీ కరించిరి. ఈసందర్భములోఁ గవివచనమను పేరున నొకపద్యము గలదు. దీనినిగూడ హంగుదాపులే చదువుదురని తోఁచు చున్నది. నడుమ నడుమ నిట్లే పూర్వాపరకథాసందర్భమును పాత్రప్రవేశాదులను దెలియఁజేయుచు వచనములు గలవు.

పూతనాకళేబరమును పరిహరింపవచ్చిన గొల్లల పాట లును వారి వర్ణనమును ఆనాటి గొల్లలవేషభాషాచేష్టలను నిరూపించుచున్నవి. ఈసందర్భమున నడచిన గొల్లలచేష్టలు ఆనాటి హాస్యధోరణిని వాణిభాషను దెలియఁజేయుచున్నవి.

ఇందొకచో కవిని "కోతిమోరకుళ్ళాయి బాపఁ" డని సంబోధించుటచేత ఆనాఁడు కవులు కుళ్ళాయిలు ధరించువారని తెలియుచున్నది.

ఇందలి పురోహితుల సంభాషణము హాస్యరసపరిపోష కమై వారిజీవితవిధానము నెఱిఁగించుచున్నది. నాఁటి స్వస్తి వాచనమిందు నిరూపింపఁబడినది. ఇందలి సంకల్పమును

ప్రక్రియయు నాఁటిపద్ధతిని తెలియఁజేయుచున్నది. ఆరోజు "వర్తమాన ఖరనామసంవత్సర ఉత్తరాయణ వైత్రమాసశుక్ల పంచమీ గురువాసర శుభతిథి" అని పేర్కొనఁబడినది. దీనిని బట్టి యీగ్రంథము రచనాకాల మూహింపవచ్చును. విజయ రాఘవుని పరిపాలనాకాలము క్రీ. శ. 1633–1673. అందు ఖర నామసంవత్సరము క్రీ. శ. 1658 సంవత్సర మగుచున్నది. వైత్రశుద్ధ పంచమి ఏప్రైల్ 18 వ తేది యగుచున్నది. వార మునమాత్రము భేదమున్నది. ఇందు గురువారమనిమాత్రము పేర్కొనఁబడినది. ఎఫెమిరెసునుబట్టి పంచమి మంగళవార మగుచున్నది. వ్రాఁతలో నేదైన తప్పుపడియుండవచ్చునేమో.

పూతనాహరణము

సీ. భోజకన్యాముఖాంభోజ రాజమరాళ,
సత్యాఘనస్తన స్తబకభృంగ,
జాంబవతీ విలోచన చకోర శశాంక,
మిత్రవిందా తటిన్నేహరూప,
భద్రావశావశ భద్రదంతావళ,
వరసుదంతామనోవనమృగేంద్ర,
లక్షణారూప కలాపినీ పర్జన్య,
భానుసుతాలతా పారిజాత,
షోడశస్త్రీ సహస్ర చక్షుఃప్రసార
హారసార మసార మోహనశరీర,
విజయ రాఘవభూపాల భజనలోల,
కేలు మోడ్చెద రాజగోపాల, నీకు.

వ. పరాకుస్వామి. శ్రీరాజగోపాల చరణారవిందభజనానందసాంద! రఘునాథనాయకరత్న రత్నాకరావతీర్ణ సంపూర్ణపూర్ణిమాచంద్ర! పాండ్యతుండీరాది వైరివీరగజకంఠీరవకిశోర! కళావత్యంబికా కుమార! చందోర్వీపేంద్ర సురేంద్ర నందన కందర్పకోటి సౌందర్యధుర్య! జీర్ణకర్ణాటకసామ్రాజ్య

సింహాసన స్థాపనాచార్య ! సమసమయ సమాచరిత సమస్త నిస్తుల తులాపురుషాది మహాదానోపదాన పరివర్తితకీర్తిధౌరేయ ! సంగరరంగగాంగేయ ! పరితిదిన బ్రాహ్మణ బహుళ సహస్రాభీష్ట మృష్టాన్నదాన దీక్షాధురీణ ! మానినీ నూతన పంచబాణ ! విశ్వ విశ్వంభరాభార భరణ విచక్షణ దక్షిణ భుజాదండ ! శాశ్వతైశ్వర్య ధౌరంధర్యమేరుకోదండ ! దక్షిణ సింహాసన పట్టభద్ర ! కలియుగరామభద్ర ! చతుర్విధ కవితానిర్వాహసార్వభౌమబిరుదాంగదవిరాజమాన చరణాంభోజ ! కవిసమాజభోజ ! జనకచరణరాజీవసేవావిధాయక ! విజయరాఘవ నాయక ! పరాకు. స్వామివారు హావణించిన పూతనాహరణ నాటకంబు నటనపటిమ గనిపింప వినిపించెదము చూడ నవధరింపుఁడు.

ద్వి. శ్రీరాజగోపాల, శృంగారశీల,
ధారాధరశ్యామ, దనుజవిరామ,
దేవకీ వరపుత్ర, దివ్యచారిత్ర,
దేవతామూర్ధన్య, దేవేంద్రమాన్య,
బాణ బాహు సహస్రభంజనా వక్ర,
పాణి సరోజ సంపాదిత చక్ర,
గోపికానయన చకోరికా చంద్ర,
వ్యాపక విశ్వరూపానందసాంద్ర,

విజయుంబు పాలించు విజయసహాయ,
విజయరాఘవు నేలు వేల్పులరాయ,
నీపాద పద్మముల్ నెఱి నమ్మినాఁడఁ
జేపట్టి నను గటాక్షించి రక్షించు.

ద్వి. సింధురాజకుమారి చికిలి కటారి
గంధ సింధురయాన కలుముల చాన
చంద్రిసహోదరి చంద్రివర్ణాంగి
చంద్రికా సమహాస చంద్రిబింబాస్య
చిలుక పల్కుల కొమ్మ చెంగమలమ్మ
కులుకు సిబ్బెపు గబ్బి గుబ్బల గుమ్మ
నారీ శిరోమణి నమ్మితి మమ్మ
కోరిన వరము గ్రిక్కున నీయవమ్మ.
అపశబ్దగజముల నస్మత్కవిత్వ
విపులాద్రి గుహాలలో విహరింపకుండ
సూత్రివతీశ, మీశుభకరకలిత
వేత్రింబు కదలించి విదళింపవయ్య.

వ. అని వాగ్వైఖరీ విజితభోగేందు్రఁడగు విజయరాఘువ
దేవేందు్రఁడు తనయిష్టదైవంబులైన . యాదివమదంపతులఁ గొని
యాడి శుకాచార్యుల నాచార్యులఁ బన్నిద్ద రాళ్వార్ల నేమని
కొనియాడుచున్నాఁడు.

ద్వి. భాగవతంబను పరమాంజనమున
భాగవతులకెల్లఁ బరతత్వ నిధిని
ప్రకటంబుగాఁ జూపి ప్రఖ్యాతిగన్న
శుకయోగి కులధుర్య శుభచర్యుఁదలఁతు.
పరమ చతుర్వేద పారీణు లగుచు
గరిమ మీఱఁగ శతక్రతుయాజు లగుచు
వీరవైష్ణవులన వెలసిన ఘనుల
సారెకుఁ దాతయాచార్యులఁ గొలుతు.
రవి తులారాశిఁ జేరఁగ వచ్చినపుడు
శ్రవణతారను హస్తి శైలాఖ్యపురిని
గాంచనాంభోరుహ గర్భగోళమునఁ
బాంచజన్యాంశ సంభవుఁడై చెలంగి
వాసికెక్కి ప్రధాన వైష్ణవుండైన
కాసారయోగికిఁ గరములు మోడ్చి,
వనధి తీరంబున వరమల్ల పురిని
మను ధనిష్ఠను తులా మాసంబునందుఁ
గలువలో హరిచేతి గద నుదయించి
వెలయు భూతయతీంద్రు వేనోళ్ళఁ బొగడి,
మాయూరపురి తులామాసవికాస
దాయక శతభిషక్తారక యందు

నందకాంశంబున నందనభావ
మొందిన యా మహోద్యోగిని గొలిచి,
అకలంకమగు భార్గవాన్వయమునను
మకర మాసంబున మఖయందు విష్ణు
చక్రాంశమున మహీసారాఖ్య పురిని
చక్రేశుఁడగు భక్తిసారునిఁ గొలిచి,
జననుతంబైన వైశాఖమాసమున
ననుపమంబగు విశాఖాఖ్యతారకను
గోవిందుఁడై పుట్టి కుకుకా పురమున
దావిడోక్తులఁ బ్రబంధము నిర్వహించి
సన్నుతి కెక్కిన శఠగోపయతికి
మన్ననతోడ నమస్కృతుల్ సేసి,
మేలైన కేరళ మేదినియందుఁ
గోలపురంబునఁ గుంభమాసమున
రాచూలియై పునర్వసు తారయందు
నాచక్రధరు కౌస్తుభాంశంబు వలన
వెలయుచు నావిర్భవించిన యట్టి
కులశేఖరునకు మొక్కులు సంఘటించి,
శ్రీవిలిపుత్తూర జ్యేష్ఠమాసమున
గోవిదుండై మును కూఁకటితోడ

స్వాతిని హరి రథాంశమున జన్మించి
దైతేయవైరికిఁ దామామ యగుచు
విష్ణు భక్తులలోన విఖ్యాతిగన్న
విష్ణుచిత్తునిఁ జిత్తవీథిలో నిల్పి,
మానిత చోళరమాకుచహార
మైన మండంగుడి యగ్రహారమున
సింగాణి నెలయుండు జ్యేష్ఠతారకను
రంగేశు కైంకర్యరచన గావింప
వనమాలికాంశంబు నలన జన్మించి
వనమాలి కృపచేత వర్ధిష్ణుఁడైన
భక్తాంఘ్రి రేణునిఁ బంకజనాభ
భక్తధురీణునిఁ బ్రస్తుతిచేసి,
యవనిపై నిచుళాపురాధిరాజ్యమున
దివిజులు పొగడఁ గార్తికమాసమునను
రూపసంపన్నుఁడై రోహిణియందు
దీపించు శ్రీనత్న దివ్యాంశమునను
జనియించి హరిగుణస్తవపరుండైన
మునివాహనాహ్వాయమునికిఁ గేలొగ్గిచి
కార్తికంబునఁ గృత్తికా తారయందుఁ
గార్ముకాంశమున

నావిర్భవించి యయ్యాదిదేవునకు
వేవేలు కైంకర్య విధులొనరించి
పరిహతంబుగా షట్ప్రబంధముల్ చేసి
మహిం జతుష్క-విశిఖామణి యనఁబరఁగు
పరమవైష్ణవ పట్టభద్రుఁడైనట్టి
తిరుమంగ యాళ్వారిఁ దిరముగాఁ గొలిచి,
పరమ పావనమైన పాండ్యదేశమున
మెరవడి గాంచిన మేషమాసమునఁ
దగిన చిత్రాఖ్యాయ తారకయందు
జగదీశ్వరుని గుణాంశమున జన్మించి
యధిక భక్తిపరాంకుశాధీనుఁడైన
మధురకవీంద్రుని మహిమలు పొగ
తొలినెల నార్ద్రను తుండీరభూమి
తలమున శేషాంశ ధారేయుఁ డగుచు
జనియించి దర్శన స్థాపకుండైన
యనఘుని రామానుజాచార్యుఁ గొలిచి,
పరివిమలభక్తి డెబ్బది నల్వురైన
కవి వరేణ్యుల భాష్యకర్తలఁ గొలుతు.

---

1. గడాంశమున.

వ. అని గురుచరణ పరిచరణంబు గావించి, విజయరాఘవ కుంభినీజంభారి యారంభించిన పూతనా మథన కథా సంవిధాన చాటుధారాధాటికి శృంగాటకంబగు శృంగార నాటకంబునకుఁ బ్రథమవర్ణనాభాజనం బగు నందవ్రజం బేరీతిఁ బ్రఖ్యాతి కెక్కెను.

ద్వి. శ్రీదళు కొత్తఁగాఁ జెలువమన్నారు
పాదసంచారియై బలభద్రుఁ గూడి,
బాలుఁడై గోపాల బాలురతోడ
వేలుపుల్ గొనియాడ విహరించు కతన
నభినవ హాలకలశాది చిహ్నముల
శుభ రేఖ లందంద చూపట్టుచున్న .
దినకరనందనా తీరకాంతార
ఘనతర సైకతాగ్రములఁ జూపట్టు
పారిజాత కుడుంగ బాలరసాల
నారికేళ లవంగ నాగ పున్నాగ
చందన పాటల చంపక వకుళ
మందార భూరుహ మధ్యరంగమున
దివ్యమై యొప్పు వీధీదృశ్యమాన
నవ్యరత్నవ్రజంబు నందవ్రజంబు.

అందొకానొకనాఁడు హారువులు మించు
కుందనంబు పసిండి గొప్ప యుప్పరిగ
నుదిరి జీనికడాని యుయ్యెలలోన
మది రేక్షణ యశోద మక్కువమీఱి
బాలగోపాలునిఁ బవళింపఁజేసి
జోలపాడెదనంచు సొంపునవచ్చె.

వా. ఇవ్విధంబున యశోదాలీలావతి బాలగోపాలునకు డోలోత్సవము గావింపఁ గేళీగృహాంతరాళమున నీలంపుఁజాతి దూలంబునఁ గీలుకొల్పిన జాళువాగొలుసులఁ జేలియాడు లాలిపాలికి వచ్చెనఁట యెటువలెను.

ద॥ కేదారగౌళ॥ఏక తాళము॥

బాలగోపాలుని – బంగారుతొట్లలో నుంచి
జోలలుపాడ యు – శోద వచ్చెనప్పుడు॥

వా. ఇవ్విధంబున మందిరంబు వెడలివచ్చిన నందసుందరి ముందటికి నొకచందనగంధి నందగోపాలబాలుని గొనివచ్చెనట యెటువలెను.

ద॥ కేగుప్తి॥ఆట॥

గోపాలబాలకుని – గుర్చియెత్తుక యొక్క–
గోపకన్యక యశోదా స – మీపమున చేరవచ్చెను॥

యశోదవాక్యము:- రారాగోపాల ! రారా ముద్దుకృష్ణ! రారా చిన్నికృష్ణ ! నీకు చందమామను చూపేగాని, చక్కెర పెట్టెదనుగాని రారా మాయయ్య! నామీదకోపమా? రారా మాయబ్బ !

చెలివాక్యము:- అవునే ఓయమ్మ, నీవు చన్నీయని కోపాన బిడ్డ రాకున్నాడే ఓయమ్మ.

యశోద:- ఓయమ్మ వీడెన్ని నేర్చినాడే ! చూస్తివా ఓయక్క!

చెలి:- అలాగందురా ఓయమ్మ ! లాలించవే ! రమ్మనవే ! వేడుకోవే ! నెన్నఁబెట్టెద ననవే !

యశోద:- అయితే పాలుసోసెద రారా గోపాల.

పల్లవి॥ పాలుపోయవె యమ్మా పాలుపోయవె।
పాలుపోయవే యమ్మ పైఁడిగిన్నెలో।
మేలైన కమ్మని మీఁగడతో-పాలుపోయవేయమ్మ
పాలుపోయవే. ॥౧॥

పండువెన్నెలపైటఁ గండచక్కెర నించి
వెండిగిన్నెలోఁ జాల వెన్న పెట్టవే. ॥౨॥

పాలుపోసెదరారా బాలగోపాల
పాలుపోసెదరారా బంగారయ్య. ॥3॥
మేలైనకమ్మని మీఁగడతో
పాలుపోసెదరార బాలగోపాల. ॥౪॥

పండువెన్నెలపైటఁ గండచక్కెర నించి
వెండిగిన్నెలోఁ జాల వెన్న పెట్టెదరా॥పాలు।

వా. అవుర యీరీతిఁ జెలిచేతనున్న కుమారుని జేకొని యశోద చెక్కలినొక్క యక్కునఁజేర్చి ముద్దాడి యొక్కదరువు పాడుచుఁ జక్కనికోపులు రహికెక్క నటించెనఁట యెటువలెను.

ద॥కన్నడ॥ఆట తాళము॥

పొత్తులలో బాలుని యశోద-యెత్తుకొనియప్పుడు
తత్తధిగ్గోమని తగు కర-తాళంబు లొత్తుచు నటియించెను;

వా. ఈరీతి యశోదానారీతిలకంబు నటించి కుమారుని లాలించి లాలినుంచి జోలపాడెనఁట యెటువలెను.

జోల॥శంకరాభరణము॥ఆట తాళము॥

జోజోనాకులదేవత - జోజో మన్నారయ్య
మావారునినుగొల్చి - మన్నారయ్య॥
జోజో నిష్కపట వినోది - జోజోనిష్కపటవినోది
జోజో సుదర్శనశాలి - జోజో సుదర్శనశాలి
జోజో సత్యభామాసమేత - జోజోసత్యభామాసమేత!

యశోదవాక్యము:-

రారేచెలులార, నాకుపనికద్దు, ఈముద్దుగోపాలునిచెంత వింతవారిని రానీక మీరుకాపాడుకొని యుండరే!

చెలి:- అమ్మమ్మ అలాగే యుండెదమమ్మా.

వా. ఇవ్విధంబునఁ బలికి యవ్వధూమణి యబ్బాలుని పాల నిద్దరు బాలికలనుంచి దధి మథనవ్యాజంబున గృహరాజంబున కరిగెనఁట యెటువలెను.

వా. ఆసమయంబున ఆతియ్యవిలుకానిఁ గన్నచిన్నయ్య నయ్యోలనాగ లుయ్యోలనుంచి సారసుధారసధారలు జాలువాఱి జోలలుపాడిరఁట యెటువలెను.

జోల ॥నీలాంబరి॥

శ్రీరాజగోపాల చిన్మయానందశీల
కారుణ్యగుణాలవాల కనకాబ్జనాయికాలోల॥
నాపాలిభాగ్యంబ నాపెన్నిధానంబ।
గోపికాచిత్తచోర గోవర్ధనోద్ధార॥
రత్నమందిరమున రక్తాబ్జనాయికనుగూడి
రత్నశయ్యపైఁ గామినీరత్నంబులు జోలయనంగ॥
విహరించు నీవేడుక వివరించి నన్నింతు।
రహిమీఱ నవధరింపు రాజగోపాలదేవ॥ ॥౧॥

సరిపెణల్ మురుగులు చౌకట్లు నటియింప
నరజాఱు సిగచెంప నసియాడుచుండఁగను
చరణంబులొత్తుచు న్నరుణాబ్జనాయిక
మెఱుఁగుఁ జెక్కులఁ దనమేని నీడలుచూచి
యురమున నన్నుంచినట్ల యువిదలనిద్దఱనుంచినాఁడని
పరికింపఁ దెలిసినపౌఢగోపాల లాలి॥ ॥౨॥

నారాయణాష్టాక్షరి నటియించుచౌకట్లు గాఁగ
సారమైన ద్వాదశాక్షరి సరిలేని కంటసరిగాఁగ

తోరమైన షడక్షరి తురుముత్తెపుఁగుచ్చుగాఁగ
తీరైన పంచణవంబు దివ్యకౌస్తుభరత్నంబుగాఁగ ॥3॥
మురుమైన ద్వ్యక్షరి ముకుపుపూసలై రాణింప
నేరమైన శతాక్షరి యుత్తరిగెలై దీపింపఁ
దిరమైన సహస్రాక్షరి దివ్యరత్నహారముగాఁగ।
వరుసగా వర్ణమాలిక వనమాలికగాఁగ॥ ॥ర॥
తేజమున నేకాక్షరి దివ్యనాసామణిగాఁగ
బీజాక్షరములెల్ల బిరుదు పెండెము గాఁగ॥
వేదకోవిదులెల్ల వినుతించు మీమద్వాయము
పాదద్వాయమున మించు బంగారు మించుగాఁగ।
పాఁజదువు టుయ్యెలపై రక్తాబ్జనాయికనుగూడి
రాజిల్లు మంత్రిమయమూర్తి రాజగోపాల లాలి॥ ॥౫॥
చొక్కపు ముత్తెములపేరు చుక్కలబారుగాఁగ
నక్కున నున్న కౌస్తుభము చుక్కల రాజుగాఁగ
గ్రిక్కునఁ బరమవైష్ణవుల కనుగలువలు వికసింపఁ
జక్కని హేమాబ్జవల్లినిగూడి శయ్యనున్న స్వామిలాలి॥౬॥
పాఁజదువుల కోళ్లగోఁ బ్రణవము మంచమై మించఁ
బాఁజిలువ మన్నీఁడు పానుపై రాణింప॥
చేరిన పాంచరాత్రాదులు జీనిబటువు దింపుగాఁగ।
భారతి రామాయణాదులు బంగారు గొలుసులుగాఁగ॥

పావన వేదాంగములు పగడపుఁ గంబాలుగాఁగఁ ।
దావుకొన్న పురాణములు దంతపుఁ జస్పరములుగాఁగ
చిరత రేతిహాసములు సింగంపుఁబ్రతిమలు గాఁగ।
పరఁగు షడ్దర్శనములు పట్టు కురాళంబు గాఁగ॥
నలువచేఁ బొగడొందు నాలాయిర ప్రబంధంబు
చలువలు వెదచల్లుచు పైనున్న చందువా గాఁగ॥
ఆది కావ్యనాటకంబు లపరంజి రేకలు గాఁగ .
దీదీప్యమానమై మించు దివ్యశయ్యపై నుండి॥
చేపట్టి యేలుకొన్న శ్రీభూమీ నీళలెల్ల
రూపింప హేమాబ్జవల్లీ రుక్మిణీసత్యలై కొలువ
వెంబడించి పాయని విమలాది శక్తులెల్ల
జాంబవతి మొదలైన సతులై యూడిగములు సేయ॥
ఆనందడోలోత్సవ మంగీకరింపుచున్న
భానుకోటి సంకాశ పరబ్రహ్మమూర్తిలాలి॥ ॥2॥

భూరి భుజశాఖలతోఁ బొదలుకెంగేలుచిగురులతోఁ
జారు నఖకోరకములతో శంఖచక్రప్రసవములతో॥
కారుణ్యంపుఁబూఁదేనెతోఁ గస్తురిబొట్టుగండుఁదేఁటితో
గారవంపు హేమాబ్జవల్లితోఁ గనకాంబర పరాగంబుతో॥
కాయచ్ఛాయాదళములతోఁ గౌస్తుభరత్న ఫలముల తో
పాయక కోరికలిచ్చు భక్తపారిజాతంబ లాలి॥ ॥3॥

వలిపె చెంగావిదుప్పటి వలెవాటుతో
చలువగంధపుఁబూఁత పైఁదోఁచు చనుగుమ్మలయెమ్మెతో
పలక వజ్రంపుఁ దిరువుపనిహారువు పదకంబుతో॥
కలలు దేఱుచెక్కుల నటించు కట్టాణి చౌకట్లతో।
తీరుగాఁ గొనగోరఁదీసిన తిన్నని కస్తూరితిలకంబుతో।
కారుణ్యము వెదచల్లు కడకంటి చూపులతో
శ్రీరక్తాబ్జనాయికా చిత్తము కరఁగింపుచు
నారజపు సొగసు మీఱిన శ్రీరాజగోపాలలాలి॥ ॥౯॥

వా. అప్పుడు భద్రిగజయానల గానలహరీసముద్రంబులో నోలలాడుచు యోగముద్రానిద్రితాక్షుండైన బలభద్రాను జుని హింసించెద నని కంసప్రేషితయై చేతనాచేతనభూతజాత భీతిహేతుభూతయైనపూతన బాలెంతరాలి వేషంబును బూని వచ్చెనఁట యెటువలెను.

ద॥ సావేరి॥ ఆట॥ బాలెంతరాలి రూపముఁబూని పూతన
బాలగోపాలుని పాలికి నచ్చె॥

చెలులవాక్యము:-ఓయమ్మ! నీయూరేమి? పేరేమి? యిందురాఁ
గారణంబేమి తెలుపుమా ?

వా. అనినఁ బూతన యేమనుచున్నది.

ద్వి. వినఁగదవమ్మ నావృత్తాంతమెల్ల
వినిపింతు నీకు సవిస్తరంబుగను
ఆదిరాజులయిండ్ల నసనిశంబు నేను
దాదినై వర్తింతు ధవళాయతాక్షి !

బాలురఁ బెంప నేర్పరినైనకతన
బాలవర్థిని యనఁ బ్రఖ్యాతిఁ గంటి.
వేడుకతీయని వీటవర్తించు
పోడరాసుతుల పంపున సంచరింతు.
పుడమిపైఁ బుట్టకుఁ బుట్టినాతనికిఁ
గడవలోఁ బొడమిన కతల పారునికిఁ
బురుషుని కడుపునఁ బొడమినదొరకు
విరిబోణి, యేటికో వెడలినాతనికిఁ
గనుఁప జొంపములోనఁ గలిగినాతనికిఁ
జనుఁబాలొసంగి నే సాఁకితి నమ్మ.
లలితాంగి, నేను బాలగ్రహపీడ
తొలఁగింప నేర్తు జోతు లమర్ప నేర్తు
పక్షిదోష చికిత్స పాటింపనేర్తు
రక్షగట్టఁగ నేర్తు రాకుమారులకు.
కీరసల్లాప ! మీకృష్ణుని యడుగు
నీరు గ్రిమ్మొడుఁ పక్షినీడ పాఱినది
ఓమ్మన నొకమచ్చ రూపింపఁ గంటిఁ
గొమ్మ, యీతనికి నాగులపట్టు గద్దు.
భేరుండ మొకటి యీబిడ్డని మీఁద
నూరక కనువైచి యున్నదోయమ్మ !

ఎడఁబాయకున్న యాదృష్టిచే నితని
యెడలెల్ల గఱుపారి యున్నదోయమ్మ !
ఏలాలతాతన్వి, యిది మొదల్గాఁగ
బాలగ్రహంబుల భయములు కొన్ని
వనిత, సర్పభయంబు వర్ష భయంబు.
ఘనతరాగ్ని భయంబు గజముచే భయము
జ్ఞాతివీరులపోరుచేఁ గొంత భయము
పుట్టంగ నున్నదీబుడుతని కిఁకను.
చెలియ, నేనితనిఁ బోషించితినేని
తొలఁగింపనేర్తు నీదోషంబులెల్ల.
రాజీవనయన, యీ రాకుమారునకు
ఈజీవమిచ్చిన నీవచ్చునమ్మ.
సకియ, యీనిసువు నాచనుదాఁవెనేని
పెకలించి కొండలు భేదింపఁ గలడు.
రాకేందు బింబాస్య, రత్నాకరంబు
నీకుమారుండు చేయూఁత నీడెడిని.
ఎలమి నేఁ బెంచిన నీకుమారుండు
పొలఁతి, చుక్కలు మొలపూసగాఁ బెరుగు.
కావున ననుదాదిగా సంతేరించి
నావిధంబు లెఱింగి నడపుకోవమ్మ.

వా. మఱియు హంసగమనలఁ జూచి కంసదూతిక యేమను చున్నది.

ద॥కాంభోజి॥ఆట॥

పల్లవి॥ ఆదిమరాజుల యింట్లను నేను
దాదినై వర్తింతు ధవళాక్షులార ! ॥౧॥
తరుణి, నాచనుఁబాలు దాగినవాకు
చిరకాలమును చిరంజీవినై యుందు
నరపాలబాలుఁడు నాచనుబాలఁ
బెరిగినవారలు పెక్కండు గలరు ॥౨॥

వా. అని నిశాటవధూటి పెనుజూటుతనంబునఁ దన చాటు వచనంబులు పచరింపఁ గనుబాటు తాఁకునని యాకుమారుని చెంతఁ జేరనీక యాకాంత లాబాలెంతరాలిని జూచి యేమను చున్నారు.

పదము॥కాంభోజి॥ఆట॥

బాలగోపాలుని పాలికి రావద్దు
బాలెంతరాల చలమేల పోనచ్చు॥ ॥౧॥
వనిత, యీడకు వింతవారురారాదమ్మ
పెనఁగకు పిలువని పేరంటమునకు।
కినిసి రావద్దమ్మ కిసరుసోఁకునమ్మ
కనుబాటు దాఁకెనమ్మ కడకుఁబోవమ్మ॥ ॥౨॥

నిన్న దృష్టితాఁకె నేమో చన్నంట కుండఁగానుచిన్ని కృష్ణునకొక్క సిద్ధునిచేత।
కన్నెరో రచ్చ రేకు గట్టించితిమమ్మ మేము
నిన్ను రానిచ్చిన నేరము రాదా॥ ॥3॥

శ్రీకృష్ణదేవుండు చిట్టడుగువెడితే
సాఁకఁబెట్టేమని మాజాతివారెల్ల।
ఏకవీరమకు మీఁదెత్తి మొక్కుకున్నారమ్మ
రాకేందుముఖి, యిందురాకురాకమ్మ॥ ॥ర॥

వా. అని వారించు వారిజముఖులఁ దనమాయ నాపెను మాయలాడి మచ్చుగప్పి సొక్కించి యక్కుమాయని గుర్చి యెత్తి యక్కునహత్తించి యొక్కదిక్కునఁ గూర్చుండి గరళ సామాన్యంబగు నిజస్తన్యంబు గ్రోలింపఁబూని యేమనుచున్నది.

పూతనమాట:- రారా చిన్నికృష్ణ! చన్నిచ్చెదఁగాని నాచన్ను దాఁకితే నీకు వన్నెవచ్చెడిని రారాగోపాల!

దరువు॥ఘంటారవము॥ఆది॥

చన్నుదాఁవరా కృష్ణమ్మ చన్నుదాఁవరా - నా
చన్నుదాఁగితే నీకువన్నె వచ్చుఁగదరా॥ ॥ం॥

ఒకనవ్వునవ్వరా యుగ్గుపట్టెదరా
మొకమెత్తి చూడరా ముద్దుగోపాల॥ ॥ఁ॥

కవివచనము:

క. ఆలోన నయ్యశోదా
బాలుఁడు జగజంత వింతబాలెంత విష
జ్వాలాభీలంబగు చను
బాలానుచు దానిప్రాణ పవనం బెగిచెన్॥

వా. ఇవ్విధంబున యశోదాకుమారుండు ప్రాణమారుతంబు లాకర్షింపఁ బూతన యాతన సహింపఁజాలక యేమనుచున్నది.

పదము॥జయంతసేని॥ఆదితాళము॥

చనుదాఁవకుందురో చన్నిచ్చు దాదిని
పెనుగావు గొందురో బిడ్డలెందైన॥ ॥౧॥

పల్లవి॥ విడువిడు నాచన్ను విడువిడురా యోరి
బడలితిరా చాల బాలగోపాల।
పగదీర్ప లేనైతి భళిభళి నీవు నా
మొగమైతే నేను సగమైతిఁ గదరా॥ ॥౨॥
అమ్మకనే చెల్ల యది యేమిరా నీవు
మొమ్మొక్కితేఁ దలకు దిమ్మొక్కిఁ గదరా॥ ॥3॥
చిన్నవాఁడనియుంటిఁ జెల్లఁబో నీవు నా
చన్నంటితే యుసురు మిన్నంటెఁ గదర॥ ॥౪॥

వా. ఇవ్విధంబున విలపింపుచు వసవల్చు నిసువుచే నుసురు గోల్పడి యసురవనిత పసరంబుకైవడి వసుధాస్థలి దెల్లి.

మూర్ఛిల్లిన చప్పుడాలించి కప్పుడాలిమేని బాలుని పాలిబాలి
కలు హాహాకారంబులు సేయుచుఁ దమలోఁ దా మేమను
చున్నారు.

పదము ॥ ఘంటారవము ॥ రూపకము ॥

ఏమిసేతా మేమిసేతా మమ్మలారా । యీ
గామునేఁ డెందుండి వచ్చె నక్కలారా ॥౧॥
ఎన్నఁడీ వింత లెఱుఁగమమ్మ యమ్మలారా - యీ
చిన్నికృష్ణున కెన్ని బాములె యక్కలారా ॥౨॥
కన్ను లెఱవని నిసువుమూద నమ్మలారా - ఆ
యన్నెకారి కంసుఁ డంపెనో యక్కలారా ॥౩॥
దోసకారి పంపు వచ్చెనె యమ్మలారా - యెంత
మోసము రాఁ దిరిగె నమ్మ యక్కలారా ॥౪॥
ఎందుఁబోదా మెందుఁ బోనా మమ్మలారా -యీ
మంద నెట్లా యుందుమమ్మా యక్కలారా ॥౫॥
తల్లివింటే తాళే దెట్లే యమ్మలారా - గొల్ల
పల్లె కెంత భయము వచ్చెనె యక్కలారా ॥౬॥
బావబిడ్డని పాలఁగల్గి యమ్మలారా -ఆ
దేవుఁ డివెత దీర్చెనమ్మ యక్కలారా ॥౭॥

వా. ఇవ్విధంబున నన్యభూమణులు హాహా కారంబులు
సేయ నాయార్భటి చెవులనాలకించి యశోదా కృష్ణోదరి యచ్చ
టికి వచ్చేక్రిమ మెటునలెను.

దరువు॥ కాంభోజి॥ ఆట

చప్పుడాలించి యీ కప్పుడాలుబాలునిఁ గన్న
కప్పురగంధి వచ్చెను గడుచోద్యమంది ॥

యశోద : ఓయమ్మ ఓయమ్మ యిదేమిచోద్యమే. మీరేలాగు నుంటిరే.

చెలి : ఈవింతలు మేమేమని చెప్పేమే యోయమ్మ.

యశోద : అమ్మ నే నేమిసేతునే యీలాగైతే.

పదము ॥ ఆహరి ॥ ఏకతాళము ॥

అమ్మ నేనేమి సేతునే నావిభుని
నెమ్మో నేలాగు చూతునే ।
నమ్మినదైవము హా నేఁటిపట్లనగుఁ బాటుచేసెఁగద ॥౧॥

ఏమని దూఱుదునే నా విధిని
ఏమని దూఱుదునే – కృష్ణుని కెట్లా
సేమము గోరుదునే –
ఏమరించి వచ్చెనో యీజగజంత
యెట్లా నాయిల్లు చొచ్చెనో ॥౨॥

ఎంత మాట వింటినే బిడ్డనుబాసి
యింత ప్రొద్దేల యుంటినే ।
వింతవారు వత్తురా వచ్చిన ఈ
జంతను రానిత్తురా ॥౩॥

పదము ॥ కాంభోజి ॥ ఆట తాళము ॥

సద్దుసేయకురే మీరెవ్వరు సద్దుసేయకురే ।యీవేళ
వద్ద డాయకురే - ఓ చెలులారా
ముద్దుగోపాలుండు దద్దరించేని ॥౧।

రప్పించరమ్మా మానందుని రప్పించరమ్మా ।
మీరీ సుద్ది చెప్పించరమ్మా - యీబారి
తప్పించరమ్మ ధవళాక్షులారా ॥-౨॥

వా. ఇవ్విధంబున విలపింపుచు నందసుందరి నంచునిఁ బిలువ నంప నా చిదానందుని పాలి కతఁడు వచ్చే క్రమ మెటువలెను.

దరువు ॥ ముఖారి ॥ ఆది ॥

నందనుఁ డున్నట్టి చందమంతయు విని
యందనుండి వచ్చె నందుఁ డావేళ ॥

వా. ఇవ్విధంబున వచ్చిన నందుఁ డానందనుఁ జూచి యే మనుచున్నాఁడు.

నందుని వాక్యం ॥

పదము ॥ ఆహరి ॥ ఆట ॥

ఏలాగు గాసికిఁ దాళితివో నీవు బాలకృష్ణ-మీదాదులు
చేలకుఁ బోయిరో పాలకుఁ బోయిరో బాలకృష్ణ ॥౧॥
వద్ద వారికేల బుద్ధి లేదాయెనో ముద్దుకృష్ణ - యీ
పొద్దున నేనెటువంటిసుద్ది వింటినయ్యా ముద్దుకృష్ణ॥-౨॥

కన్నతల్లి యెంత ఱన్నరాలాయెనో చిన్నికృష్ణ-యింత
పున్నెము గట్టు కొన్నవారెవ్వరో చిన్నికృష్ణ ॥3॥

వా. అని మఱియు నేమనుచున్నాఁడు.

నందుఁడు చదివేపద్యం :

క. ఓతనయా ! పూతనచే
యాతనలకుఁ దప్పితివిగదా దైవకృప
నాతండ్రి నేఁడుగదా
మీతండ్రి కులంబు నెలసె మేదిని మీఁదన్ ॥

క. పుట్టక పట్టిన ముద్దుల
పట్టీ, నాపుణ్యఫలము పరఁగం దిరుగం
బుట్టితివని వింటిఁ గదా
చుట్టములకు నాకు నేఁడు శుభము లభించెన్ ॥

వా. ఇవ్విధంబున నచ్చిన వల్లవపురవల్లభుండు పూతనా చేతనా పహారియైన యాతనయుని దిగిచి తన నాతిచేతికొసంగ నయ్యంగన కుమారునిఁ గౌఁగిటఁ గదియించి మఱియు నేమను చున్నది.

పదము॥ మధ్యమావతి॥ ఆటతాళము॥

ఎందుండి వచ్చెనో గోపాల - యెందుండివచ్చెనో,
యందకు నేఁడీ మటుమాయలాడి ॥౧॥

ఏలాగు తల్లీవో నీవీమె యిచ్చిన
చను బాలు గ్రోలితివో ॥౨॥

మము రమ్మని చాటిరో మీదాదులు
తముఁ దప్పించుక దాఁటిరో ॥3॥

కొడుకా వెఱచితివో దీనిఁజూచి
జడిసె యెంత వాచఱచితివో ॥4॥

కన్నీరు నించితివో నన్ను – గన్నయ్య నీవెంత
కళవళించితివో ॥5॥

మదినేమి తలఁచితివో గోపాల
బెదరి నన్ను పేరఁ బిలిచితివో ॥6॥

ఆఁకొని బడలితివో దీని
యాకారము మాచి యడలితివో ॥7॥

బాలగోపాల చనుబాలు
గ్రోలవయ్య నీవీవేళ ॥8॥

వా. ఆసమయంబునఁ బూతనాకళేబరంబు పరిహరింప నంధుఁ డాభీరకుమారులఁ బిలువనంప, యమునాతీరముననుండి వారు వచ్చేక్రమమెటువలెను.

జతి। సౌరాష్ట్రము॥ ఆది॥

కోలలు చేఁబూని గొంగండ్లు ముసుఁగులు వైచి
పాలకుండలు మూఁపుపైని రాణింప।
చేలలోనుండి గోపాలకులు వచ్చిరి
వేళంబె నందుని పాళెంబుచేర. ॥9॥

గొల్లపదాలు: భూపాలము – రూపకము॥

ఓటికిన్నెర మీటుకొంట గొల్లలారో – ఆ
యేటి సాయెనె నేటిమాపు గొల్లలారో ॥౧॥

తందనాలు పాడుకొంట మనము రాఁగా – ఆ
మందలో నొక్క– సద్దుకేఁగె గొల్లలారో ॥–౨॥

నందయ్య పిలిచెనఁట గొల్లలారా – మన
మందఱిముఁ బోదము రారో గొల్లలారో ॥3॥

గొల్లలు బెదరి తమలో తాము ఆడుకొనే మాటలు:

ఒకఁడు:– ఒరే ఒరే యిదేటి గామురా!

మఱొకఁడు:–ఒరే మన కిచ్చమ్మకు చన్నీయవచ్చిన దాదిరా

మఱొకఁడు:–ఒరే ఓయబ్బ! యిది దాదిగాదు ఏమిగాదు రాకాసేరా.

మఱొకఁడు:–ఒరే నానేతికావడేదిరా!

మఱొకఁడు:–నాపాల కుండేదిరా?

మఱొకఁడు:–ఒరే ఒరే నాబడికిన్నెర యేదిరా?

మఱొకఁడు:– ఒరే ఒరే నాచద్దిచిక్క–మేదిరా?

దరువు॥ చద్దికిచిక్క–ము జారవిడిచి గొల్లలారో – ఆ
పెద్దబొమ్మఁడు జరిగెఁగదర గొల్లలారో ॥౧॥

గుడ్డితిమ్మఁడు కూసెఁగదర గొల్లలారో – దీని
నడ్డివిఱుగ దుడ్డెగదర గొల్లలారో ॥–౨॥

సింగడైతె చెదరిపాతె గొల్లలారో - బొజ్జి
గంగడైతె కసికెగదర గొల్లలారో ॥3॥

బొమ్మ డదిగొ బొబ్బరించె గొల్లలారో - దీని
దొమ్మ తెవులు మొత్తివిడువ గొల్లలారో ॥4॥

బూసి సూసి కేకవేసి గొల్లలారో - వాడు
గోసివిడగ దూసెగదర గొల్లలారో ॥5॥

ఉత్తసుద్దులె ఊపెట్టకురె గొల్లలారో - దీని
నెత్తిసదియ మొత్తివిడువర గొల్లలారో ॥6॥

నేతికావడి నేల వాలేర గొల్లలారో - దీని
మూతిమూసలు పొసికివిడువర గొల్లలారో ॥7॥

పాలకుండలు పగిలెగదర గొల్లలారో-దీని
కాలుబట్టి తియ్యగదర గొల్లలారో ॥8॥

నల్లమూతి కాలెగదర గొల్లలారో-మన
వల్లపు లెంతవణకినారో గొల్లలారో ॥9॥

ఇల్లిల్ల నిండె గదర గొల్లలారో-దీని
వెళ్ళదీసి వేయగదర గొల్లలారో ॥10॥

నందునిమాట:-రారోయి గోపకుమారులార ! ఈరక్క-సురాలి కళేబరము పరిహరింపరోయి.

గొల్లలమాట:-ఆలాగే సేసేమయ్యా.

వా. అని నందుఁడు పంచిన నీలికాసె బిగియించి పూతనా కళేబరంబుసంధించి,పగ్గంబులబంధించి తిగిచిరఁట యెటువలెను.

చరువులు:- ఏలల్లా గోపాల - ఎంతబరువురా గోపాల ॥౧॥
బ్రతికియుందిరా గోపాల-బయమయ్యేర గోపాల ॥౨॥
కదియఁబోకురా గోపాల-కటిచినఁ గజచుర గోపాల ॥3॥
మోవలేమురా గోపాల-మోఁకులుదేర గోపాల ॥౪॥
బండిఁజేర్పరా గోపాల-బయలుదేరరా గోపాల ॥౫॥
కొండగదలెరా గోపాల-కొంత మెదలెరా గోపాల ॥౬॥
ఊరుగడచెరా గోపాల-దూరము సడచెర గోపాల ॥౭॥
పారవేయరా గోపాల॥

గొల్లలమాటలు:- ఒరే ఒరే దీనిని పారవేసి మనమందరమును ఇక్కడ పండుగుసేతాం.

చరువు॥ పండుగుసేయర గోపాల ॥౮॥

గొల్లలభాష:- ఒరే ఒరే చిన్నెంక ! ఒరే ఒరే పెద్దెంక ! ఒరే ఒరే నూక ! ఒరే గుడ్డిబొమ్మ ! ఒరే అమాసపెద్దు ! ఒరే మాంబాకతిమ్మ! ఒరే గంగ! మనకిచ్చమ్మకు వచ్చిన గాచారం తీరెనే మన కాయిసారం వద్దు రాకోరి.

మఱొకఁడు:- ఒరే కిచ్చమ్మకు ఏమిగాచారం వచ్చెరా?

మఱొకఁడు:- ఒరే నువ్వేడ నుంటివిరా ?

మఱొకఁడు:- ఒరే నేనే పొనపొనపొనా కోడెమ్మ గుంటకాడ గొఱ్ఱెలమంద యుండదే ఆ గొఱ్ఱెలమందకాడ ఒక గుడ్డి మానిసి మరకపోతా వుండగా ఆ అంటా చూస్తూ ఉంటిరా.

మఱొకఁడు:- ఒరా ఒరా నువ్వేఁడ ఉంటివిరా?

మఱొకఁడు:- ఒరా నేనే సామిదారంకాఁడనే కాచుకవుంటిరా.
నీవు దారం కాచుకవుంటే నేను సూది యెత్తుకులా
డుతూ ఉంటిరా.

మఱొకఁడు:-ఒరే నువ్వేఁడ ఉంటివిరా?

మఱొకఁడు:-ఒరే నేనే ఆ సంకచక్కిలాలు గలిగిన సామి
ఉండాఁడే ఆసామిని తలుసుకాఁడుతా ఉంటిరా.

మఱొకఁడు:-ఒరే ఒరే నాకు రెండు సక్కిలాలు ఏపిసరా.

మఱొకఁడు:-ఒరే ఒరే గుడ్డిబొమ్మ నువ్వేఁడ ఉంటివిరా?

గుడ్డిబొమ్మ:- అదేపిరా ఓరి, మమ్మల నందఱినిన్ని నువ్వేఁడ
వుంటివిరా నువ్వేఁడవుంటివిరా నువ్వేఁడవుంటివిరా అని
అడుగుతావుండావే! ఒరే గొల్లలల్లా గూడుకొని,బందు
కట్టు చేసుకొని, సంబళమల్లా యెత్తుకొని నాకంబళిపాత
నాచుకుకొని దివిక్కిదద్ద దివిక్కిదద్ద.

మఱొకఁడు : ఒరే ఒరే గుడ్డిబొమ్మ బందుకట్టు బందుకట్టు
అంటూ నలుగుసూ ఇనేట్టుగా ఇట్లా బయలుసేతు
రటరా ఓరి. ఒరే ఒరే అంక, ఆ యెట్టిగొల్లవాఁడు
అల్లా చెప్పితే నీకేమి బయమురా ! నువ్వే నేను కా
దటరా !

మఱొకఁడు : ఒరే నువ్వే నేనైతే మఱినేనేదిరా?

మఱొకఁడు : నువ్వే నేను నేనే నువ్వు.

మఱొకఁడు : ఒరే ఒరే మఱొకసుద్ది యింటివటా!

మఱొకఁడు : ఏమిసుద్దిరా ఓరి?

మఱొకఁడు : ఒరే నేనే ఆకోతిమోరకుళ్లాయబొపనివద్ద సదుచ్చుకుంటేనే నాకు ఏమోయేమో భ్రోస్తూందిరా!

మొదటివాఁడు : ఒరే నీకు కబిస్తరం తోస్తుందేమో

మఱొకఁడు : అవురా ఓరి అళ్ళం జెప్పరా

మొదటివాఁడు : నా మనసెరిగి చెప్పితివేరా యోరి

మఱొకఁడు : అయితే ఒకరాగం వూళబెట్టి రెండు పదాలు గొణగరా ఓరి.

దరువు ॥ సౌరాష్ట్రము । రూపకము ॥

రెండు రెండు యిప్పగింజలే తుమ్మగిలో
రెండువేల మాయావులమందల్ తుమ్మగిలో
మూడు మూడు యిప్పగింజలే తుమ్మగిలో
మూడువేల మా యావులమందలె తుమ్మగిలో ।
కుడుములు పిండికూర వెన్నెలాహే
కూకుండి తినఁగదే వెన్నెలాహే ।
నల్లేరు దురవంట వెన్నెలాహే
నమల వెఱచునె మాగంగ వెన్నెలాహే ।
పల్లేరు ముండ్లంట వెన్నెలాహే
పాఱి వెఱచునె మాగంగ వెన్నెలాహె ।
సాఁకఁబెట్టి నీకు మొక్కేమేకవీర - మమ్ము

సాకి సంతరించవమ్మ యేకపీర ॥ (తిరుగ పాడేది)
ఎట్లో పాఱెడి యెఱ్ఱని గంగ
పాలలో నుండేటి పచ్చటిగంగా ।
ఎట్లో మా యెఱ్ఱన్న యెచ్చరించంగ
పాఱెడి గంగ వచ్చి పవ్వళించంగ ।
చల్లని తల్లి మీకు జాతరలు సేసేమమ్మా
సల్లావులపాలు పొంగళ్ళు పెట్టేమమ్మా ।
గొల్లలకెల్లను కొలము దేవరవై
యెల్లమ్మ యెల్లమ్మ యేలుకోవమ్మ ।

మాటలు : ఒరే ఒరే బొమ్మా నీవటుండరా. నక్క (?) మన
దేవరమీద నేమో యేమో వచ్చి విడిచెరా,

మఱొకడు : అయితే సెప్పికాడరా ఓరి.

దరువులు : తన్ను వేసివాడు నన్నెత్తుకొనిపోయె
కన్నగాడు చూడు కాళ్ళినితోడు ॥౧॥
దూడలు మేప్రతా ఆడనున్న నన్ను
ఈడకుఁ దెచ్చినవాఁ డెవ్వండురా ॥౨॥
గొంగడి గానము కోపము వచ్చెని
గంగడు చేసిన కపటముగాదా ॥౩॥
నా ముక్కలోపల నాలుకగానము
ఏమిచేసిపోయె నెట్టిండు వస్సి ॥౪॥
అక్కలమ్మకు నేడు మొక్కుచెల్లింతాము
వక్కలాకులు వేగ వండరా వోరి ॥౫॥

మాటలు : ఒరే ఒరే మాంబాక తిమ్మా మీరు ఎట్రైట్రి కూతలు కూస్తూ ఉండారు. అట్లాగాదురా ఓరి. నేను రామాయణ బావుతాలు చదుచ్చుకొన్న పదాలు పాడే గాని యినరా నోరి.

మళ్ళొకడు : అయితే అనుకోరా

పదాలు: నల్లనిదేవర నామము సాతిన
బల్లిరాయుడు బసవయ్య కొడుకు ॥౧॥
నారదమయ సుప్పనాతిని పెండ్లాడి
బారతకతసెప్పె బైరదేవరకు ॥౨॥
రంబకు పుట్టెను రావణుండనగాను
కుంభకర్ణుని పెద్దకొడుకు గాదటరా ॥౩॥
అతికాయుడంగదుండుల ధర్మరాజుతో
అతివై పోరాడి రదివింతగాదా ॥౪॥
మనకు వరాలిచ్చే మైలారుదేవర
అనుమంతుదేవర కల్లుండు గాడా ॥౫॥

మాటలు:- ఒరే ఒరే గుడ్డిబొమ్మా మన సామిమీద పదాలు పాడితే సివాలు వస్తావుండదిరా.

మళ్ళొకడు:- ఎట్లా వస్తావుండదిరా.

మళ్ళొకడు:- నక్కెవుళ్ళంగాల్నుండి వుచ్చందల దాకా యెక్కె వస్తూ ఉండదిరా.

మళ్ళొకడు:- ఎట్లా ఎక్కెవస్తా ఉండదిరా ?

మొదటివాఁడు:- చిమచిమా, జిలజిలా, జుమ్మంటా, ఒళ్ళు
ఒకటే యమె, తలసొళ్ళకొని వస్తావుండదిరా.

మఱొకఁడు:-ఏడనుండి వస్తావుండదిరా ?

మొదటివాఁడు:-అదిగో నచ్చె, ఇదిగో వచ్చె.

మఱొకఁడు: అయితే మన సామిని తలంచకాడరా ఓరి.

(అని సినమాఁడఁ గూర్చుండేది)

ఓంకారము॥ ఓకాటమరాజా.

కరకరకర పొద్దుపొడిచి కారెండలు గాసి
బిరాన్న బీరెండ బిరుదు గొట్టంగ వన్నెలాహే॥
తూర్పున మీాయావులు తుంగలుమేసి
పడమట మాయావులు పచ్చికలుమేసి వన్నెలాహే॥

గొల్లలు మొక్కుకొనేది:

ఓయెల్లమ్మ యెల్లమ్మ! ఏకవీరమ్మ, ఓపెద్దేవర,
మాకోరికలెల్లా సేకూరిసి మమ్ము రచ్చించుకోవమ్మా!
అని మొక్కేది.

దరువులు:

మట్టిమాని కిందనున్న మాతంగిరావె
యెట్టమ్మ చెరుపు చేయించేను గాని ॥౧॥
చింతమాని కిందనున్న సివసక్తి రావే
సంతబైటనున్న ఓసాంబవీ రావె ॥౨॥
బత్తితో తిరువళిక యెత్తేను నీకు
బుత్తి ముట్ట లియ్యవమ్మ పోలేరమ్మ ॥౩॥

సత్తెము గల్గినతల్లి సమకూర్పు మేలు
పత్తి చేని బైటనున్న ముత్తేలమ్మ నీవు ॥౮॥
పల్లెండు నేతదీపము పెట్టెను నీకు
సిల్లాడెనమ్మ ఓకొట్లారి గంగ ॥౯॥

ఈతీరున మొదటిగొల్ల లేచి నిలుచుండి సినమాడుచుండగా దగ్గనునుండే గొల్లలు: ఒరే ఒరే మాకును సినం వచ్చెరా అనికొంతసేపు తామును సినమాడి అంతటసివమునిల్వేది.

వా. ఇవ్విధంబున బేరెములు నాఱు నాభీరకుమారుల వారించి నందుడు వారి కుడుగర లిప్పించి పంచెనట యెట్లనవలెను.

వా. అప్పుడానందుడు సంభ్రమానందుడై నందనునకు భూతావేశజాతభీతి విమోచనంబునకు స్వస్తివాచనం బొనరింప బురోహితులు బిలువనంప వ్రజనాయకుని కడకు ద్విజనాయకులు వచ్చిరట యెట్టివలెను.

దరువు॥ గుమ్మకాంభోజి॥ ఆట॥

నందపురోహితు లానందము మీఱగ
నందగోపాలుని నగరికి వచ్చిరి।

పురోహితులు దమలోన దాము ఆడుకొనే మాటలు.

సింగా :- ఓయి రంగావధానులు?

రంగావ :- ఏమయ్యా సింగావధానులు?

సింగావ :- నేడు నందుడుగారు మనలను పిలువనంపిన ప్రయో జనమేదో? ఏమైనా పెండ్లిపేరంటాలు సాగెనో?

రంగావ :- సాగితేనో ?

సింగావధా :- కొన్ని తప్పుమంత్రాలుచెప్పి దబ్బరహోమాలు చేసి నాలుగు పాడియావులు గ్రహించుకోవచ్చునే.

రంగావధాన్లు :- అషంచున్నాడవో ? నీమార్గమల్లా నే బయలు చేస్తేనో ?

సింగావధాన్లు :- అషందురా వెట్టి, నే నీకు సగంపంచి యిచ్చే గాని యూరకుండరా.

రంగావధాన్లు :- అప్పా నాకు సగం చాలదు. మూడు పాళ్లు ఇచ్చేవు నే వూరకుండేగాని.

సింగావధాన్లు :- అదేంషిరా అయిదు తరాలకు పురోహితుం డను నే నషుండఁగా నీకు మూఁడు పాళ్ళు అనగా నేం షిరా ?

రంగావధాన్లు:-ఓరీ వజ్రిశుంఠ, నీకు ఒకపాలు చాలదషరా ?

సింగావధాన్లు :-ఓరీ యిషువలె పెద్ద పిన్నంతరువు విచారించు కోక యెదురు మాట్లాడకురా. నీవడిగినట్లల్లా యిచ్చేము గాని వూరకుండరా.

రంగావధాన్లు : అషయితే నాకు వుత్తరువులందుకొనే కాదంచు న్నావా ?

గొల్లమాట :-ఒరే ఒరే బాపనకేసు గాండ్లాల, మీరేలకొట్లా డేరు ? ఇద్దరు రండండ్రి.

పురోహితులు :- ఆశీర్వాదం చేసేది — మంగళాని భవంతు.

నందునివాక్యం :- రారయ్య పురోహితులారా. ఈకుమారునకు స్వస్తి వాచనం బాచరించరయ్యా.

పురోహితులు : అయ్యయ్య మహాప్రసాదం అలాగే నేనే మయ్యా.

వా. ఈరీతి వచ్చిన భూసుర పురందరులు నందుని పంపున నందనందనునకు స్వస్తి వాచనం బాచరించిరట యెటువలెను.

శ్లో. శుక్లాంబరధరం విష్ణుం
శశివర్ణం చతుర్భుజం ।
ప్రసన్నవదనం ధ్యాయేత్
సర్వ విఘ్నోప శాంతయే ॥

సంకల్పము : శుభేశోభనేముహూర్తే అద్యబ్రహ్మణః ద్వితీయపరార్ధే శ్వేతవరాహకల్పే వైవస్వతమన్వంతరే, ద్వాపరే చతుర్థపాదే జంబూద్వీపే భరతవర్షే భరతఖండే అస్మిన్ వర్తమానే వ్యావహారికే చాంద్రమాన [1]ఖరనామసంవత్సరే ఉత్తరాయణే వసంతర్తౌ చైత్రమాసే శుక్లపక్షే అద్య పంచమ్యాం శుభతిథౌ గురువాసర సంయుక్తాయాం, శుభనక్షత్రే, శుభయోగే, శుభకరణే, ఏవం గుణ విశేషణవిశిష్టాయాం శుభ

1. క్రీ శ. 1651 సంవత్సరమునకు సరిపోవును.

తిథౌ అస్యకుమారస్య సర్వారిష్టశాంత్యర్థం కలశపూజాం కరిష్యే. శ్రీహేమాబ్జనాయికా రాజగోపాలాభ్యాం నమః శ్రీలక్ష్మీనారాయణాభ్యాం నమః సీతారామాభ్యాం నమః ధ్యాయామి ఆవాహయామి సర్వోపచారాన్ సమర్పయామి. భూతావేశభీతి నివృత్తిరస్తు, ఆయుష్యమస్తు, ఆరోగ్యమస్తు, ఐశ్వర్యమస్తు, అనేన కలశోదకమార్జనేన అస్యకుమారస్య సమస్త పీడాపరిహారోస్తు, అస్మిన్గృహే శోభనపరంపరా వాప్తిరస్తు.

శ్లో. అస్మాక మాశిషామోష్టై
రమోష్టై రఘుహారిభిః ।
చిరంజీవ చిరంజీవ
సుఖీభవ సుఖీభవ ॥

వా. ఆసమయంబున గోపాలదేవుని పాలికి నవాళికచలు నివాళి పళ్యంబులు దెచ్చిరట యెటువలెను.

దరువు ॥ ఆరతులు గొనివచ్చి రంగనామణులు
ఆరాజగోపాల మన్నారు దేవునికి ।
మంగళము చెంగమల వల్లిరమణునకు
మంగళము మహనీయ మహితునకును ।
మంగళము నిచ్చలు మమునేలు దేవునకు
మంగళము సంపంగి మన్నారునకును ।

దక్షిణద్వారకాధ్యక్షునకు మంగళము ।
దక్షిణనాయకుండైన ధన్యునకు మంగళము ।
పక్షీంద్ర వాహనకు భక్తజనములనెల్ల
రక్షించు రుక్మిణీ రమణునకును
జయమంగళం శుభమంగళం ॥

వా. ఇవ్విధంబున నానందంబు చెందిన యానందనందనునిపై దివ్యదుందుభి ఘోషంబుతో మందారపుష్పవృష్టి గురిసెనట యెటువలెను.

వా. ఇవ్విధంబున గుమారునకు శుభాచారంబులు నడిపించిన యుత్సాహబాహుళ్యంబున యశోద రంగమధ్యంబున మంగళప్రదముగా నటియించెనట యెటువలెను.

భరతవాక్యము : మన్నారుదేవికి మంగళం. ఇవ్విధంబున పూతనా భంజనంబు చేసిన సనాతన దేవతాచక్రవర్తి రాజగోపాలమూర్తి యచ్యుత విజయరాఘవేందుచిన కాచందాగ్రంబుగా విశ్వ విశ్వంభరాధిపత్య నిత్యాయురారోగ్య భాగ్యంబులు పాలించి రక్షించుగాక.

కాళీయ మర్దనము



విజయ రాఘవుఁడు

కాళీయమర్దనము

విజయరాఘవనాయక కృతము

ఉపోద్ఘాతము.

ఈనాటకము "నృత్తగీత వాద్య పద్య గద్య విద్యాసైశా రద్యంబు గనిపించునుద్యోగంబున విజయరాఘవునిచే రచియింప బడినది."

ఇందు రాజగోపాలదేవునివర్ణనయు, నతనికయి విజయ రాఘవుఁడు నిర్మించిన శిలామంటపము గోపుర ప్రాకారములు వైకుంఠసభయుఁ బేరొక్కనఁబడినవి. రాజగోపాలుఁడేవచ్చి కొలువున్నట్లు వర్ణింపఁబడినది. ఈవర్ణనయందు కవియగు విజయరాఘవుఁడు తాను కొలువుండు లీలలనుగాని తనతండ్రి సభనుగాని మనసునందుంచుకొని వర్ణించెనని యూహింప వచ్చును. ఆతని కొలువుకూటమునకు వచ్చిన మునులు "రాజ గోపాలుని కాళీయభుజంగభంగనాట్యప్రసంగంబు" నొకపరి చూపింప వేఁడుకొనిరి. అంత నాతఁడు గోపికల-కోబయలు వెడలి కాళిందిని జలక్రీడసేయఁ బిలువఁగా, వారు కాళీయుం డను పెనుచిలువవలని వెఱపును దెలియఁబఱచిరి. అతఁడు నీటిలోదుమికి కాళీయఫణిఫణాగ్రంబులఁ బాదంబులహత్తించి

తదాలంబు కేలఁగీలించి నటించెను. అతనిఁ జంపవలదని ప్రార్థించిన భుజంగరాజాంగనలమాట నాలించి యాతనిని సంరక్షించెను. తరువాత జలక్రీడవర్ణింపఁబడినది. అట్టిపై నాతఁడు జలక్రీడసేసినట్లును దక్షిణద్వారకకు వచ్చినట్లును నీరేజ ముఖులు నీరాజనము లిచ్చినట్లును బేర్కొనఁబడినది.

ఇది యెట్లు ప్రదర్శింపఁబడియెడిదో యూహింపవీలు గాదు. జలక్రీడసల్పుట, కాళీయఫణాగ్రమందలి నాట్యము, యమునానదియందు దుముకుట మూఁడును రంగప్రదర్శనము లగుట యెట్లో ఊహింపవలెను. ప్రాయశః ఇందు పాత్రలు వేషముధరించి వచ్చినను, మునులుచేరి యడుగుట, గోపాంగ నలువచ్చి ప్రార్థించుట, అతివలు నీరాజనములిచ్చుటమాత్రము రంగమునఁ బ్రదర్శింపఁబడియుండునేమో యనిపించును.

కాళీయమర్దనము

సీ. భోజకన్యాముఖాంభోజ రాజమరాళ
సత్యాభుజస్తనస్తబకభృంగ
జాంబవతీ విలోచన చకోర శశాంక
మిత్రవిందాతటి న్మేఘరూప
భద్రావశావశ భద్రదంతావళ
వర సుదంతా మనోవన మృగేంద్ర
లక్ష్మణారూప కలాపినీ పర్జన్య
భానుసుతా లతా పారిజాత

తే. షోడశస్త్రీసహస్రచిత్తాబ్ధి పరిసార
హారసార మసార మోహన శరీర
విజయరాఘవభూపాల భజనలోల
కేలు మోడ్చెద రాజగోపాల, నీకు.

పరాకు నిరాకుల మనీషా విశేషావతారు.....పద్మవ్యూహ సాం
బాదులకన్న ముద్దుగా కనకాభ్జనాయిక గన్న మోహచిన్నికుమా
రుండు గనుక తన కవితావితానశృంగా.....
పేర హావణించిన కాళీయమర్దన నాటకంబు నృత్తగీతవాద్య పద్య
గద్య విద్యావైశద్య వైశారద్యంబు గనిపించు నుద్యో.....

ద్వి. శ్రీరాజగోపాల, చిరకీర్తిజాల,
కారుణ్యగుణశీల, కల్యాణలోల,
గోవర్ధనోద్ధార, గోపకుమార,
భావజసమరూప, బహుళప్రతాప,
నందగోపకుమార, నవనీతచోర,
చందనమందార, సమకీర్తిహార,
కరుణారసాపాంగ, గరుడతురంగ,
పరమవచోవేద్య, భవరోగవైద్య,
దక్షిణద్వారకా, స్థలకృతలీల,
రక్షింపఁ గదవయ్య, రాధికాలోల!

అని రాజగోపాలస్వామిని ప్రార్థించి చెంగమలనాంచారమ్మ నేమని కొనియాడుచున్నాఁడు.

ద్వి. కలశాంబునిధి కన్య, కల్యాణధన్య,
సలలితసౌజన్య, జగదేకమాన్య,
పండారు శర్వాణి, వారిజపాణి,
మందరధరు రాణి, మధుకరవేణి,
పరమదయాలోక, పాలితశ్లోక,
నిరతగజానీక, నియతాభిషేక,
భారతీ పార్వతీ, భామలకైన,
గోరిన వరమిచ్చు, కువలయనయన,

శ్రీ చెంగమలవల్లి, చెలువైనతల్లి,
కాచి రక్షింపవే, కనకాబ్జవల్లి.

వ. ఇవ్విధంబున వియజరాఘువభూపాలుండు.....రచింపఁ బూనిన నాటకంబునకుఁ బ్రథమకథాసంవిధానం బేర్పరించిన నేర్పెట్టువలెను.

ద్వి. శ్రీరమణీమణి చెలఁగి నటించు
..... బ్బలికి యూమ్యదిగంతరమున
... ...
పాంచితంబై మించు భరతవర్షమున
శుభవిభవంబగు చోళదేశమున
నభిరామమగు చంపకారామమునను
మునుపు గోపశిళయాఖ్య మునిశిఖామణికి
సాక్షాత్కరించి ప్రసన్నుఁడై భునన
రక్షకుండై మీఱు రాజమన్నారు
చినచెవ్వయాచ్యుత శ్రీరఘునాథ
జనవరార్ణవ పూర్ణచంద్రాయమాన
విజయరాఘువ దత్త విత్త నిర్వ్యూత్త
రజత కాంచన దివ్యరత్నసంఘటిత
రమణీయగోపుర ప్రాకారమధ్య
సమధిక మణిమయస్తంభ సహస్ర

పటుశిలామంటప పశ్చిమభాగ
ఘటిత గర్భగృహోపకంఠదేశమున
హేమాబ్జనాయికా గృహసమీపమున
హైమచిరత్న రత్నాంశు విశాల
భానుకోటిప్రభా భాసురాకార
మైన వైకుంఠ సభాంతరాళమున
నిత్యనివాసియై నిండుకొల్వుండి
నిత్యోత్సవంబుల నెగడెడు వేల్పు
దివ్యహారిద్ర నదీ కృష్ణతీర్థ
భవ్యకుంజర తీర్థ పావకతీర్థ
దివిజార్చా రుక్మిణీ తీర్థాధిరాజ
కవినుత ... సాగరముఖ్యతీర్థ
సంపాదిత ప్లవోత్సవశాలియగుచుఁ
జంపకారామ వాసనలఁ దేలుచును
భూజనకల్పక భూజమై యెపుడు
రాజగోపాలుండు రాజిల్లుచుండు.

వ. అవురా...మన్నారు కొలువుసింగారమై యొకనాఁడు కొలువుకూటమునకు వచ్చెనట యెటువలెను.

జతి॥ దరువు॥ సౌరాష్ట్రము॥ ఏకతాళము॥

శృంగారనాయకుఁడై శ్రీరాజగోపాలుండు
చెంగమలతోడ సేవకులకుఁ జెంగటిపారిజాతమై।

ముంగిటి నిధానమై॥
కొంగుబంగారమై కొలువునకు వచ్చె॥

వ. ఈరీతి వచ్చిన రాజగోపాలస్వామి హేమాబ్జనాయికా సమేతుండై రత్నసింహాసనాసీనుండయ్యెనట యెటునలెను.

వ. అవురా యీరీతిఁ బేరోలగంబున్న శౌరి సముఖమునకు గోభిల గోపకాళయులు వచ్చిరఁట యెటువలెను.

జతి॥ దరువు॥ ముఖా॥ ఏకతాళము॥

ఆభీరభీరు మోహనమూర్తి చెంగటికి
గోభీల గోపకాళయులు కొలువుసేయ వచ్చిరి॥

వ. ఇవ్విధంబున వచ్చిన భూదేవత లాదేవతాచకవర్తినిఁ గీర్తించిరఁట యెటువలెను.

ద్వి. జయ రాజ గోపాల, జయదయాశీల,
జయ శేషఫణితల్ప, జయనిర్వికల్ప,
జయభక్త మందార, జయనిర్వికార,
జయపుండరీకాక్ష; జయసురాధ్యక్ష,
జయశార్ఙ్గకోదండ, జయజగత్కాండ,
జయరమాహృదయేశ, జయచిత్పకాశ,
జయ ఘనాఘనవర్ణ, జయజగత్పూర్ణ,
జయచక్రధారేయ, జయజగద్ధేయ
జయ పతంగతురంగ, జయ కృపాపాంగ,

జయ దేవమూర్ధన్య, జయ జగన్మాన్య,
సాక్షాత్కరించి మాచనవు పాలించి
రక్షించు మముఁ జూల రాజగోపాల.

వ. అని మఱియు నేమని కొనియాడుచున్నారు. శరణు శరణ్యా కరుణాసముద్ర.

విన్నపము ॥ రుక్మిణీప్రాణవల్లభా, ద్రౌపద్యభిమాన రక్షక, గజేంద్రవరద, అహల్యా శాపవిమోచన, కాళీయఫణి ఫణా రంగనాట్య లీలావినోద, విశాలవక్షస్థల కౌస్తుభాభరణ, నీలమేఘశ్యామ, పద్మాక్ష, నీదయ మాయందుంచి మమ్ము రక్షింపవే సహజగుణసంపన్న సంపంగివన్న.

వా. ఇవ్విధంబునఁ గొనియాడి యామునిరాజులు రాజ గోపాలస్వామిని జూచి మఱియు నేమనుచున్నారు.

మునీశ్వరులమాట: రాధికారమణీరమణీయశీల, రాజ గోపాల, మాపాలఁ బ్రిన్నన్నై మున్నమీరు నటించిన బాల లీలలు చూపితిరి కద. కాళీయ భుజంగభంగ నాట్య ప్రసంగం బింకొకపరి చూడ వేడుకగుచున్నది, మమ్మనుగ్రహింపవయ్య.

వా. అని ప్రార్థింప నట్లకానిమ్మని సమ్మతించి యమ్మని పురందరులఁ గల్పిత కాళిందీతీరంబునకు నంపఁ గానిపించుకొని యమ్మునులు యమునకువచ్చే క్రిమ మెటువలెను.

వా. ఇవ్విధంబున యదుకుల సార్వభౌముండు మునిసార్వ భౌముల నంపి తదనంతరంబ యంతఃపురంబు ప్రవేశించే క్రిమ మెటువలెను.

వా. ఈవిధంబున శుద్ధాంతంబుఁ జేరిన వేదాంతసిద్ధాంత మూర్తి రాజగోపాలరూపవిస్ఫూర్తిఁగో గోపాలబాలికలఁ గూడి నగరువెడలి వచ్చెనఁట యెటువలెను.

దరువు॥కల్యాణి॥ఆటతాళము॥

బాలసూర్యుని లీల భాసిల్లుచు నపుడు
బాలకృష్ణుఁడై రాజగోపాలుఁడు వచ్చె॥

వా. ఇవ్విధంబున వెడలి కడలిరాచూలినేలిన బాలగోపాల శౌరి కాళీయఫణిభంజన కేళీవినోదార్థియై కాళిందీతీరంబుఁజేర వచ్చెనఁట యెటువలెను.

ద॥ఆహరి॥ఏకతాళి॥

యమునానదీతీరముఁ జేరఁగావచ్చె
గమలామనోహారి కంసారి శౌరి॥

వా. ఇవ్విధంబున వచ్చిన మన్నారుదేవుండు ఆయమునా సైభవంబు కన్నారఁజూచి గోపాంగనలతో నేమనుచున్నాఁడు.

స్వామిమాట:-రారే గోపికలార, సారంబగు యమునానదీ పూరంబులో విహారంబు సల్పుదమా.

గోపాంగనలమాట:-అయ్యయ్య మీరానతిచ్చినట్లే యమునా జీవనంబు పరమపావనంబగును. అయిన నిది కాళీయుండను పెనుచిలువ నెలవుగనుక కనకాంబరధర మనకుఁ బనికిరాకున్నది. అటుగాన వానినెడలించి మాభయంబు సడలింపవయ్యా.

వా. అని విన్నవింప మన్నారుదేవుం డన్నదిఁ జేరవచ్చి యందున్న పన్నగేంద్ర ఫణామండలంబుపైఁ గుప్పించిన క్రీమ మెటువలెను.

ద॥ రేవగుప్తి॥ ఏకతాళి॥

పీతాంబరపుచుంగు బిగియంగఁ గట్టి
చేతిచెంగులు మొలను జెలువుగాఁ జెక్కి
కౌతూహలంబునఁ గాళిందిలో నౌరి
వాతాశనేంద్రునిపై వడిమీఱి డిగ్గె॥

వా. ఇవ్విధంబునఁ గుప్పించి తర్జలంబులఁ గలంచి యూడినఁ జలించి యున్న దీ సలిలాంతర్గతుండైన కాళియుండు బయలుదేరి నౌరిపై నిగిడెనట యెటువలెను.

ద॥నాట॥ఏకతాళము॥

బాలకృష్ణదేవునిపైఁ జాల మచ్చరించి
కాళియుఁ డావేళఁ గనిపించుకొనియె.

వా. ఈవిధంబునఁ గదిసిన కాళీయుఫణిఫణాగ్రంబునఁ బదాగ్రంబు హత్తించి తద్వాలంబు కేలఁ గీలించి బాలగోపాలుండు నటించెనట యెటువలెను.

దరువు॥ కాంభోజి॥ఆట తాళము॥

అందెలు గజ్జెలు నందంద మెఱయంగ
కుందనపుసొమ్ములు గునిసి యూడంగ
కందుమీఱఁగఁ గాళీయఫణముపై
నందనందనుఁడు నటియించె నప్పుడు॥

వ. ఇటువలె నటించుచుఁ గుటిలదానవవిరోధి శిరోధిపై నిలిచి నిజాధీశ్వరు నొంపఁ గంపమానమానసలై కాళీయాంతఃపురకాంత లాగోపాలచూడామణిని వేడుకొన వచ్చిరఁట యెట్టు వలెను.

దరువు॥మధ్యమావతి॥ఆది॥

మన్నారుదేవ మా మగనిఁ గావుమనుచు
పన్నగాధీశుని భామలు వచ్చిరి॥

వా. ఇవ్విధంబున వచ్చిన యప్పన్నగాధీశ్వరునికాంత లాపన్నగరాజశాయినిఁ బ్రార్థించే క్రియ మెటువలెను.

శరణు శరణయ్యా కరుణాసముద్ర.

ఆ. వె. మమ్మఁ బెండ్లిసేయు మాప్రాణనాథుని
ప్రాణ మిచ్చి నేఁడు భక్తవరద
నీవు సేయుపెండ్లి నిక్కంబు భద్రంబు
పిన్ననాఁటిపెండ్లి పెండ్లిగాదు.

వా. అనిన భుజంగరాజాంగనలఁ జూచి యంగజగురుండు మనుచున్నాఁడు.

మన్నారుసామిమాట :

లేరే భామలార, మీ మనవిగైకొని మీవిభుని ప్రాణంబు గాచితి భయపడక సుఖంబున నుండరే.

వా. అని కమలోదరుం డాకాకోదర శాత్రోదరుల నాదరించి కాళీయుని కాళిందిమడుఁగు వెడలించి, గరుడభయంబు సడలించి పంచిన వారు మగిడేక్రియ మెటువలెను.

వా. వారి నటువలెఁ బంచి పంచశరగురుండు జలక్రీడ సలిపే క్రియ మెటువలెను.

ద॥ గుమ్మకాంభోజి॥ ఆటతాళము॥

1 జరుగు పేటల జాలుచు నపుడు
శౌరి గోపికలతో జలకేళి సలిపె॥

వా. ఇటువలె జలక్రీడసల్పి గోపాలుండు గోపాంగనలతోఁ దత్క్షణంబ దక్షిణద్వారకా నగరంబు ప్రవేశించెనఁట యెటువలెను.

దరువు॥ సావేరి॥ ఆటతాళము॥

జలకేళి చాలించి జలజనాభుఁ డావేళ
వలనొప్ప దక్షిణ ద్వారకకు వచ్చె॥

వా. ఇవ్విధంబున నిజరాజధానిఁ జేరిన రాజగోపాలస్వామికి నీరజముఖులు నీరాజన మిచ్చిరఁట యెటువలెను.

దరువు॥ వసంతభైరవి॥ ఆది॥

హారతులు గొనివచ్చి రంగనామణులు
ఆ రాజగోప మన్నారు చెంగటికి॥
మంగళము (శ్రీ) చెంగమల వల్లిరమణునకు
మంగళము మహనీయ మహితునకును।
మంగళము నిచ్చలును మమునేలు దేవునకు
మంగళము సంపంగి మన్నారునకును ॥౧॥

---

1. జాకుడు పేటలై గుండు నేమో.

దక్షిణ ద్వారకాధ్యక్షునకు మంగళము
దక్షిణ నాయక ధన్యునకును ।
పక్షివాహనుఁడైన భక్తలోలునకు
రక్షించు రుక్మిణీ పాణిశునకును ॥౨॥

వా. ఇవ్విధంబున నీరాజనంబులు గైకొని యారాజగోపాలుండు హేమాబ్జ నాయికాసమేతుఁడై శుభోదర్కంబుగా నటించెనఁట యెటువలెను. మన్నారుదేవికి మంగళం.

వా. ఇటువలె నటించిన నటనంబునకు మెచ్చి వియచ్చరులు గురియించు పుష్పవర్షంబులకు హర్షించుచు విజయరాఘవ భూపాల భవనంబున రత్నసింహాసనాసీనుండై రక్తాబ్జనాయికఁ గూడి నిండుకొల్వుండు రాజగోపాలస్వామి, తనకు నాటక చాటుకవితాకన్యక నొసంగిన విజయరాఘవ భూమండలాఖండలునకు నవఖండమండిత మహీమండలాధిపత్యనిత్యాయురారోగ్య భాగ్య దిగ్విజయంబులు పాలించి రక్షించుఁగాత.

కాళీయమర్దనము నాటకము

సంపూర్ణము

మహాభినిష్క్రమణము

స్వయంవరము



మన్మారుదేవుడు

హేమాబ్జనాయికా స్వయంవరము.

(మున్నారుదేవ కృతము.)

ఉపోద్ఘాతము.

ఈయక్షగానమునుఁరచించివవాఁడు మన్నారుదేవుఁడుం ఈతఁడు తానువిజయరాఘవభూపాలచంద్రుని కుమారుఁడ ననియు, "విజయరాఘవాభ్యుదయాది ప్రబంధనిబంధనచాతురీ ధౌరేయుఁడ" ననియుఁజెప్పికొనియున్నాఁడు. విజయరాఘవ భూపాలుఁడు రఘునాథనాయకాభ్యుదయమును యక్షగానము గాను ద్విపదకావ్యముగాను రచించియున్నాఁడు. అందు తన తండ్రి కీర్తిప్రతాపములు, చరిత్ర, దినచర్య మున్నగునవి వర్ణింపఁబడుటయేగాక, ఆతనిపై నొకవారిజలోచన మరులు కొనుటయు, ఆతనిచే పరితపించుటయుఁ దరువాత విప్రలంభమును మున్నగునవి నిండుగావర్ణింపఁబడినవి.

ఆరమణీమణికేలు కేలఁగీలించి రఘునాథభూపాలుండు కేళీభవనంబు ప్రవేశించి పంచశరకళాప్రపంచం బెరింగించి యమ్మెఱుఁగుఁబోఁడిని కరిగించి "యచ్చట ముచ్చటదీరనమ్మచ్చె కంటిఁబచ్చవింటిదొరతనంబునకు గురిసేసి యేలుచు నిజలీలా

విలాసశృంగాటకంబు హావణించిన తన ముద్దుపట్టియగు విజయ రాఘువపట్టభద్రినకు" అనివార్రిసెను. ఇట్లు తండ్రిశృంగారమును విజయు రాఘువుఁడొకరీతిని వర్ణింపఁగాఁ గుమారుఁడాతని ననుక రించి మార్గాంతరమున నిందు వర్ణించినాఁడు.

ఇందలి కథ:- రాజగోపాల హేమాబ్జనాయికావివాహము విషయముగాఁగలది. దక్షిణద్వారకలో (మన్నారుగుడియందు) నవతరించిన రాజగోపాలస్వామి కొలువుండ దేవతలువచ్చి సముద్రిము మథింపవేఁడిరి. ఆతఁడంగీకరించి దేవదానవులను వాసుకినిబిలిపించి సముద్రిమును మథింపఁగా, అందుండి పారి జాతాది నిస్తులవస్తుజాతంబు లుద్భవిల్లినవి. లక్ష్మీయునందుఁ బొడమి రాజగోపాలునిజూచి మరులుకొని మనసుగొనియుండఁ గడలిరా జచటికివచ్చి తన కొమార్తెను దీసికొనిపోయెను. తరువాత సుధారసంబు హరించుటకు దేవదానవులవివాదము, మోహినిసచ్చి సురాసురులకుసంధియొనర్చి యమృతమును బంచియిచ్చుట, విష్ణువు అత్తరి మత్తులగు దైత్యవీరుల నవకర్రి చక్రిధారల నుక్కడంచి సరోజభవవాసవాదుల నిజనివాసంబు లకుఁ బంచి తానునాక్షణంబె దక్షిణద్వారకానగరంబు చేరుట, హేమాబ్జనాయికయైన లక్ష్మి రాజగోపాలునిగూర్చి విప్రలంభ మనుభవించుట, శృంగారవనముప్రవేశించుట, కుసుమాప చయము, ఒక సఖీమణీ యామె విరహబాధనుచూచి సహింప

లేక కారణమెఱిగి విజయరాఘవుని దోడితెచ్చెదనని కానికల పట్టించుకొని దక్షిణద్వారకానగరంబునకువచ్చుట, ఆమె స్వామికిఁ గానికలర్పించి యాతనినుండి గుఱుతుగా ముద్దుటుం గరమును, కాన్కలుగా రతనంబుసొమ్ములు దివ్యాంబరంబు లును గొని తిరిగివెడలుట, నాయిక యిందు కందప్పుల దర్పంబుసైరింపఁజాలక వానినినిందించుట, విజయరాఘవేం ద్రులు స్వామినిదర్శింపఁబోవ ఆతనిచే స్వామి తనకోర్కి చెప్పుట, విజయరాఘవుఁడు కడలి రాజునుదర్శించి యాతని కోమాత్తెను స్వామికిచ్చుటకునిర్ణయించుట, నారదుఁడు వచ్చుట, విష్ణుమూర్తులలో స్వయంవరము, తదువాత వివాహము, వివాహవేదికమీఁద పురోహితులు, పేరటాండ్రును హాస్యపోషకమైన ప్రసంగములు గావించుటతో కథ ముగియుచున్నది.

వివాహముహూర్తమునందుఁ జెప్పఁబడిన సంకల్పము "అస్మిన్ వర్తమాన వ్యవహార చాంద్రమానే సౌమ్యనామ సంవత్సరే ఉత్తరాయణే వసంతర్తౌ చైత్రమాసే శుక్లపక్షే" అని యుండుటంజేసి క్రీ. శ. 1669 సంవత్సరము మార్చి 21 తేదినుండి ఏప్రిల్ 5వ తేదీలోగా సరిపోయెడి దివసము ఇందుఁ జెప్పఁబడినది. కాఁబట్టి యీగ్రంథము, పూతనాహరణము రచింపఁబడిన 18 సంవత్సరములకు, అనఁగా విజయరాఘవుని

మరణమునకు నాల్గుసంవత్సరములు ముందు వ్రాయఁబడ్డట్లూహింపవచ్చును.

విజయరాఘవుఁడు వ్రాసిన రఘునాథాభ్యుదయమున కును ఈగ్రంథమునకును గొంతభేదమున్నది. రెండిటి యుద్దేశమును కుమారునకుఁ దండ్రియందుఁగలభక్తిని నిరూపించుటయే. రఘునాథాభ్యుదయమున ఈ రాజులవంశవర్ణనము, విజయరాఘవునితండ్రియగు రఘునాథుఁడు "మాయవతారమై మహినుదయించి" యని విష్ణ్వవతారముగానుదయించినట్లు చెప్పుట, ఆయనచేసినదానములు, సంపాదించినవిజయములు, పరాక్రమము, ఆయనసభ, అందలి కవితాగోష్ఠి, ఆయనపోషించినకవయిత్రుల గొప్పదనము మొదలయినవి వెలయించుట, చిత్రరేఖ యనుయువతి యాతనిఁ జూచి మోహించుట, వారి వివాహము ననునవి వర్ణితవిషయములు. ఈగ్రంథమునందు రఘునాథరాయల పరిపాలనక్రమము, మణియములు మొదలగువారి వివాదములు మున్నగునవి నిరూపింపఁబడినవి. ఈగ్రంథమును రఘునాథరాయలు రాజుగానుండినపుడు యువరాజైన విజయరాఘవుఁడు రచించెనా, లేక తాను రాజ్యమునకు వచ్చినపుడు రచించెనా యను ప్రశ్న యుదయించుచున్నది. ప్రస్తావనలో: "విజయరాఘవ పట్టభద్రుఁడు భద్రసింహాసనాసీనుండైన క్రమమెటువలెను" అని చెప్పుటచేతను, కలలో దేవుఁడు విజయరాఘవునుద్దేశించి

"తొలుదొల్త నీమేన దురితంబులెల్ల
దొలఁగించి రాజ్యంబు ధ్రువముగా నొసఁగి"

అని చెప్పినట్లు వ్రాయఁబడుట వలనను, గ్రంథము తుదిని "విజయరాఘవపట్టభద్రునకు సామ్రాజ్యపట్టంబుగట్టి" అని యుండుటనలనను, ఈగ్రంథము వ్రాయునప్పటికి విజయరాఘువుఁడు పట్టాభిషిక్తుఁడయ్యెనని తెలియుచున్నది.

"ఈరీతి మెఱుఁగుమంచములమీఁదఁ గూర్చున్న తండ్రి పాలికి వచ్చి విజయరాఘవభూపాలుం డాతనిచరణారవిందంబులకు వందనంబుగావింప, రావోయి కుమారకంఠీరవ!" అని చెప్పుటచే తానప్పటికి యువరాజుగామాత్ర ముండెననియు నూహింప వీలగుచున్నది. కాఁగా విజయరాఘువుఁ డీగ్రంథమును వ్రాయుశకి తానుయువరాజుగా నున్నప్పుడు వ్రాసి యుండెననియుఁ, దరువాత నందుఁ గొన్నికొన్ని తత్కాలో చితములైన మార్పులుచేసి యిది తనయెదుటఁ బ్రదర్శింపఁ జేసెననియు నూహించుట సమంజసమని తోఁచుచున్నది.

హేమాబ్జనాయికాస్వయంవర మన్ననో మన్నారు దేవుఁడు యువరాజుగా నున్నపుడు వ్రాసి ప్రదర్శింపఁబడినదనుట నిస్సంశయము. ఇందు రాజగోపాల హేమాబ్జనాయికల శృంగారము వర్ణింపఁబడినది. తండ్రియగు విజయరాఘువుఁడు రాజ

గోపాల హేమాబ్జనాయికలకు ప్రతిసంవత్సరము నొనరించు కల్యాణమహోత్సవముల మనస్సునందుంచుకొని, సముద్ర మథనము, లక్ష్మీ యుత్పత్తి మొదలైన విషయములతోఁ గలిపి యీగ్రంథమునందలి కథావస్తువు సంపాదింపఁబడినది. విజయ రాఘవుఁడు కడలిరాజును దర్శించుటయు, అతనిచే గౌరవింపఁ బడుటయు విషయముగాఁగల వర్ణనలు, కవి మనోగత పితృ విషయక గతిప్రదర్శకములై యున్నవి. కొమరుఁడు తండ్రి యొక్క శృంగారమును వర్ణించుట యను ననౌచిత్యము రఘు నాథాభ్యుదయమునందున్నది. దీనియందు లేదు. ఇందు నారదుని రాయబారము సరసముగ నుచితముగనున్నది. అందు చిత్ర రేఖ శుకముచే రాయబారముల నడిపించినట్లు కల్పింపఁబడి యున్నది. విజయరాఘవుఁడు తనకల్పనచే ఆత్మీయమైన శృంగార పరవశత్వము నప్రయత్నముగా నిరూపించెననియు, మన్నారుదేవుఁడు తన తండ్రియందలి భక్తియే ప్రధానముగా నిరూపించెననియుఁ గల్పనలఁబట్టి విశదమగుచున్నది.

ఈకృతి కాలమునకు విజయరాఘవుఁడు కడువృద్ధుఁడు. విష్ణుభక్తి ప్రధానుఁడై యున్నవాఁడు గావున అతనికీకల్పనయు గొంత హృదయంగమముగా నుండియుండును. రఘునాథా భ్యుదయమునందు సమస్యాపూరణము, కవితా చమత్కృతియు నధికముగా వర్ణింపఁబడినవి.

ఇందలి స్వయంవరక్రమము మిక్కిలియుచితముగా వర్ణింపఁబడినది. విష్ణువుయొక్క ముఖ్యమైన స్థలదేవతలే యిందు వరులగుట ఔచిత్యమును బోషించుచున్నది. ఇందు మతీ స్వయంవరము, దమయంతీస్వయంవరము మొదలగు వర్ణనలు ఈకవికి వరవడిగానోపు. ప్రౌఢములై శృంగారరసప్రధానములైన పద్యకావ్యములందలి విప్రలంభశృంగారములు, ఔత్యము, వివాహము, చంద్రమన్మధోపాలంభము, నగరు వర్ణన మొదలైనవి ఈ యక్షగానములందుఁ బ్రవేశించినవి.

వివాహవేదికయందు పురోహితులు అమ్మలక్కలు ఆత్మీయదోషములను అల్పత్వమునువినరించుచు హాస్యప్రసంగములుసేయుట ఆనాటి యక్షగానములందు సాధారణముగాఁ జూపట్టుచుండును. అవియిందును గలవు. తక్కిన యక్షగానములందువలెనే ఆనాఁటి రాజుల జీవితము లిందును బ్రతిబింబించుచున్నవి.

కృతికర్తయైన మన్నారుదేవుఁడు రాజ్యముచేసినట్లులేదు. తుదివఱకుఁ దండ్రిచేఁజెఱనుంపఁబడి యాతనితోఁగలసి శత్రువులతో యుద్ధముచేసి మరణించినట్లు తంజావూరి నాయకరాజుల చరిత్ర నుడువుచున్నది.

VIII

భోమాబ్జనాయికా స్వయంవరము

సీ. శ్రీరమణీ సముజ్జృంభమాణకటాక్ష!
హారమణీ లసదూర్ధ్వరివక్ష !
వార్తాచమత్కార వైభవప్రదనామ!
మార్తాండమండల మహీతధామ!
మాణిక్య కేయూర మండితభుజదండ!
చాణూరగర్వ శిక్షాప్రచండ!
తంజాపురాధిప స్తవనీయచారిత్ర!
కంజాతపత్ర సంకాశనేత్ర!
ద్వారకాధీశ ! కాంచనవసనివేశ!
పాకరిపుమిత్ర ! చెంగమలాకళత్ర!
మముఁగటాక్షించి శుభలీలమనుప్రచాల
రాజగోపాల ! రాధికారతివిలోల!

పరాకుస్వామి !

ద్వి. శ్రీరాజగోపాల, జితదైత్యజాల,
నారదస్తుతిలోల, నవనీతలీల,
ఫుల్లాంబురుహనేత్ర, పుణ్యచారిత్ర,
యుల్లసన్మణివేత్ర, యుర్వీకళత్ర,

బాణబాహువిదార, పర్వతోద్ధార,
వేణుగానవిహార, విబుధమందార.
కాళీయమదభంగ, ఘనకృపాపాంగ,
నీలవర్ణశుభాంగ, నిగమాంతరంగ,
రక్తాబ్జవల్లీశ, రమ్యపీఠాశ,
భక్తచిత్తనివేశ, భానుసంకాశ,
నారీమనోహారి, నవ్యశృంగారి,
కారుణ్యగుణహారి, కౌస్తుభధారి,
గజరాజసంరక్ష, కంసవిపక్ష,
విజయరాఘవదేవ, విమలపీఠావ,
నీపట్టి పట్టివై, నెగడిన నన్నుఁ
జేపట్టి రక్షించు, చెండలంకార!?
కనకాంబురుహనల్లి, కాంతామతల్లి,
ననుగన్నతల్లి, యానతకల్పవల్లి,
కడలిరాజుకుమారి, కలిమిమిటారి,
వెడవిల్తుఁ గన్నమ్మ, వెలలేనిసొమ్మ,
తళుకుబంగరుబొమ్మ, తావులరెమ్మ,
చెలువ మన్ననికొమ్మ, చెంగమలమ్మ!
నిరతంబు భావింతు, నిన్నె సేవింతు,
గరుణమీఱఁగ నన్ను, గడుఁ గటాక్షించు.
హరిదళవాయి, సర్వాభీష్టదాయి,

పరమవైష్ణవధుర్య, పావనచర్య,
సూత్రవతీనాథ, సుగుణసనాథ,
చిత్రచారిత్ర, యాశ్రితపద్మమిత్ర,
కరమున రాణించు, కనక వేత్రమున,
దురితంబు లన్నియుఁ దొలఁగింపవయ్య.

వ. అని వినతులొనర్చి, యనంత గరుడుల కనంత నమస్కారంబు లాచరించి, పంచాస్త్రజనకుని పంచాయుధంబుల నుతించి, వన్నెమీఱ పన్నిద్దఱాళువార్ల నిత్యసూరుల నారాధించి, యాదిమ కవుల నాదరించి, కుకవిలోకంబు నిరాకరించి, యతులితాశ్చర్య తపశ్చర్యలగు శతక్రతు శ్రీనివాస తాతయాచార్యులకు గంభీరసూక్తులకు సంభావనమీఱ నమస్కరించి, నిజవంశకర్తయై వార్త కెక్కఁ-చెవ్వభూభర్తను గీర్తించి, తనదు పరపితామహుని మహామహుని వీరవైష్ణవ సార్వభౌముని అచ్యుత తాళ్వాకుల నభినుతించి, తనదు పితామహుని అభినవభోజుని రఘునాథ జననాథ బిడౌజుని సన్నుతించి, శాశ్వతైశ్వర్యంబున నెలయుచు విశ్వవిశ్వంభరాచక్రం బాచంద్ర తారార్కంబుగా బాలింపుచు, చాల నర్థిల్లుచున్న తనతండ్రియగు విజయరాఘవ భూపాల చంద్రుని యుదార పదారవిందములకు వందనంబు గావించి, యతని యనుమతి గాంచి, హెచ్చుగా వెలసిన యల చినచెవ్వయాచ్యుతాధిప ప్రపౌత్రుండును, రఘునాథ జన

నాథ పౌత్రుండును, విజయరాఘవ భూపాలక ప్రియపుత్రుం
డును, రాజగోపాలకాంబికా గర్భ కలశజలధి కువలయ మిత్రుం
డును, అతుల కనకతులాపురుష నిఖిలమహాదాన దీక్షా ధురీ
ణుండును, అనేకాగ్రహార ప్రతిష్ఠాపన ప్రవీణుండును, విజయ
రాఘవాభ్యుదయాది ప్రబంధ నిబంధన చాతురీ ధౌరేయుం
డును, అతులిత పితృభక్తి గురుభక్తి భాగధేయుండును, మహి
తానుభావుండును నగు మన్నారుదేవుండు భువనస్తవనీయం
బుగా నవనించు శృంగార రసగర్భసందర్భ విభాసురంబగు
హేమాబ్జనాయికా స్వయంవరంబను నాటకంబునకు కథా
సంవిధానం బెటువలెను.

ద్వి. వర కవీంద్రులు మెచ్చ వసుమతి మ్రోఁద
తిరమగు నమరావతీ పురం బనఁగ,
బాగైన నెఱిదంట పంట వాల్గంటి
పైగోవ రతనాల పతకం బనంగ,
పట్టిన దిక్పాల పట్టణంబులకు
దట్టంపు మెఱుఁగునిద్దపుటద్ద మనఁగ,
ప్రజలకుఁ గన్నుల పండువు సేయు
గుజరాతి కెంపురాగుంపు రాణించు
మెచ్చుల గోడల, మేటి కిరీటి
పచ్చల మేడల, బటువు నీలంపు

నిగరాల కోటల, నిండుఁ జెక్కడపు
మగరాల పేటల, మానికంబులను
దీరినవీధుల, తేజంబుచేత
మీఱిన జోదుల, మేలి కడాని
తీరులచేత, ముస్తైన మస్తు
గౌరులచేత, చొక్కపు విరిదేనె
కొలఁకుల కెలఁకుల, కొత్తనెత్తావి
కలువల చలువల, కలికిరాచిలుక
పలుకుల కులుకుల, పటువీరభటుల
కలుముల బలుముల, కవిబుధోత్తముల
మాటల తేటల, మరులు పుట్టించు
బోఁటుల నీటుల, పొలుపొందు రాయ
బారుల బారుల, బ్రహ్మిష్ఠలైన
పాఱులఁ బౌరుల భాసురంబగుచు
జగతీసతీమణి చరణనూపురము
గగన పరిస్ఫరత్కనక గోపురము
శరధికన్యా విలాసముల దాపురము
ధరనొప్పు దక్షిణద్వారకాపురము.

వ. ఆరాజధానిఁ బాలించు వేయంచులకైదువదాల్పు, విజయరాఘవు పాలివేల్పు, కన్నెలకన్నుదోయి వెన్నెలపులుఁ

గుల వలపించు కలువలకేఁడు, కరుణారసము చెదచల్లు కడకంటి చూపులవాఁడు, రాధావధూమోహనశీలుఁడు, రాజగోపాలుఁడు, చెలువపుమీఱఁ బదియారువేవురు చెలువలు గొలువఁ గొలువునకు వచ్చెనఁట యెటువలెను.

పదము॥ మధ్యమావతి. ఆది॥

కొలువుకు వచ్చెను – గోపాల దేవుండు
చెలువైన రతనాల – కొలువు కూటముచేర॥
బంగారు చాయల – బాగుమీఱిన యట్టి
చెంగులు కెంగేలఁ – జెలువుగాఁ బట్టి।
రంగుగా సిగను సం – పంగి సరులుచుట్టి
పొంగుచు హొయలుగ – బురుసా రుమాలుగట్టి ॥ ఎ॥

వ. ఈదారి రాజగోపాలశౌరి చెలువ పొంగారఁ గొలువు సింగారమై పదారువన్నెబంగారు కొలువు కూటమునకు వచ్చి, యందుఁ జెన్నొందు వినూత్న నవరత్న సింహాసనంబు చేరి, చెలువు మీఱి సుళువు పట్టుగద్దియపైఁ గూర్చుండి, యిరుగడలఁ బదియారువేవురు చెలువలుగొలువ, నొక్కచక్కనికొమ్మను చొక్కపుమాటలఁ దేలింపుచు, ఒక్క జక్కవగుబ్బెతకుఁ బుక్కిటివిడెము పాలింపుచు, ఒక ముద్దులగుమ్మ సుద్దులకుఁ జొక్కుచు, ఒక యిందుముఖి మోవివిందుకై మొక్కుచు, ఒక మిటారి చెక్కిలి గోరఁజీఱుచు, ఒక జన్వనితో నవ్వుచు, వేరఁ

జీకుచు, ఇత్తెఱంగున శృంగారలీలలఁ దేలుచున్న బంగారు మన్నారు తన చెంగటనున్న యొకయంగనను జూచి యేమను చున్నాఁడు.

గోపాలుఁడు:- రావే యో బరాబరి! మన నాటకశాలలోని బిరుదు పాత్రను రప్పించవే.

బరాబరిమాట:- ఓస్వామి ఆలాగే తోడి తెచ్చేనయ్యా.

వ. అని పలికి యాచెలువ పిలువ నయ్యంగజజనకుని చెంగ టికి సంగీతమేళంబుతో నొక యంగనామణి వచ్చెనట యెటు వలెను.

దరువు॥ బిలహరి॥ ఆది॥

సంగీతమేళంబు జతచేసికొని యొక తె
శృంగార నాయకునిఁ జేరవచ్చె నపుడు॥

వ. ఈరీతిఁ జేరి యానారీతిలకం బొకనకవనవిహారునకు జోహారు చేసెనట యెటువలెను.

మెల్లిక్కను మెల్లిక్కనయా
చక్కని మన్న॥

వ. ఇక్కరణి మ్రొక్కిన యక్కనకాంగితో చక్కనిమన్నఁ డేమనుచున్నాఁడు.

స్వామిమాట:- రావే ఓబాలిక! ఇంచుకసేపు పదకేళిక విని పించుమా.

(అంతర్నాటిక) చెలిమాట:-ఓస్వామి ! మహాభాగ్యము ఆలాగే నేర్చినయట్లు వినిపించేనయ్యా.

వ. అని మందలించి యాకెందలిరుఁబోడి కుసుమాంజలి యొసంగెనట యెటువలెను.

(కేళిక వినిపించే పాత్ర)చదివే శ్లోకము)

శ్లో॥ రాజగోపాయ విజయరాఘవాభీష్టదాయినే।
రాజద్గుణకలాపాయ రచయే కుసుమాంజలిమ్॥

వ. ఇవ్విధంబున నవ్వధూటి విరచితకుసుమాంజలియై రంజిలి యాకంజలోచనుని యెదుటఁజేరి యుదుటు మీఱి, దరువుల హరువులఁ బాటలనీటులఁ బలుకుల కులుకులఁ గన్నులసన్నల వన్నెమీఱి కొంతసేపు వింతకోపుల యేపుచూపునైపుణి గనుపించ పదకేళిక వినిపించెనట యెటువలెను.

పదము॥ శ్రీరాగము॥ ఆది॥

వలచిన వానినంటినా - వాదు నేసేవు
చెలువమన్నారు మ్రొక్కెరా-చెలిమిలో నన్నేలుకోరా॥
సారె వేడుకొన్నా రాక - చలమునేతురా యిందాఁక
జోరార నాపై దయలేక - యలయించే వేమి పరాకా॥

వ. ఇటువలె నటించిన యల పాటలగంధి యాటపాటలకు మెచ్చి, యెంచఁ దగురతనంపుసొమ్ములు కాంచనాంబరమ్ములు పాలించి లాలించి నారీమణులతోఁ బేరోలగం బుండెనట యెటువలెను.

వ. ఈచెలువున నిండుకొలువున నుండు చిలువబోనంపు కంఖాణంపు తేజీ నెక్కి–జేజేవజీరుసమ్మఖమ్మునకు సమ్మదమ్మున నవసరమ్ములవారు వచ్చిరట యెటువలెను.

దరువు॥ముఖారి॥రూపకము॥

బంగారుమన్నారు – చెంగటికి వచ్చిరి
పొంగుచు నవసర – మ్ములవార లపుడు॥

వ. ఈరీతిఁ జేరిన యవసరమ్ములవా రానవసరోజాక్షునిఁగోరి నవసరోచితవార్తల నేమనుచున్నారు.

అవసరాలవారిమాట:స్వామీ! దేవాదిదేవ ! పరాకు. తామర చూలి మొదలైన దేవతాధీశులు దేవరసమ్మఖమ్మున పొడగనఁ దలంచి వచ్చి కాచుకయున్నారు. స్వామి చిత్తము.

గోపాలస్వామిమాట:-ఆలాగే వారిని రప్పించరోయి.

వ. అనిన విని వారు పిలువఁ జెలు వమరఁ జెలువ మన్నని కొలువునకు నలువ మొదలైన తెఱఁగంటిదొరలు. వచ్చిరట యెటువలెను.

సారంగ॥ఆది॥దరువు॥

జలజభవుం డాదియగా – సకలదేవతలెల్ల
చెలువమన్నారుకొలువునకు – చేరవచ్చి రపుడు.

వ. ఇవ్విధంబున వచ్చిన యవ్వేలుపువజీరు లాజగద్గురువునకు హారువుగా మ్రొక్కిరట యెటువలెను.

దేవతలమాట:- మొక్కెము మొక్కెమయా
చక్కెర విల్తుని గన్న సంపంగిమన్నా॥

వ. ఈచందంబున వందనములొనర్చు నరవిందభవపురంద రాది బృందారకవీరుల వేఱువేఱ చూపి కటికవారు వారివారి పెంపు లెచ్చరించిరట యెటువలెను.

కటికవారు చదివేపద్యము:-

సీ. పరమేష్ఠి యదె నీకుఁ బ్రణతు లొనర్చని
రాజగోపాల, పరాకుదేవ!
సంక్రందనుఁడు నమస్కారంబు చేసేని
రాధికాలోల, పరాకుదేవ !
హవ్యవాహనుఁడు నీకంజలి గావించె
రాజీవనేత్ర, పరాకుదేవ!
దక్షిణాధీశుఁడు దండంబు వేఁడెని
రతిరాజజనక, పరాకుదేవ!

గీ॥ నైర్ఋతుఁడు నీకు సల్లా మొనర్చెదేవ !
వరుణవాయు కుబేరులు వందనములు
చేసి, రీశానముఖ్యులై చెలఁగు సురలు
నీకు మ్రొక్కెదరయ్య పరాకుదేవ!

వ. అని కంచుకులు విన్నవించ మన్నారుసామి వేలుపు మన్నీల మన్ననమీఱఁ జేసన్నల నుచితరత్నఖచితపీఠమ్ములఁ గూర్చుండ నియమించి దయమించి మంజులకటాక్షవిలాసం బులఁ మందహాసంబుల గారవింపఁగ నుప్పొంగి వారలలోఁ దద్దయుఁ బెద్దయఁగు విరించి హరింగుఱించి యేమని కొనియాడు చున్నాఁడు.

ద్వి. జయరాజగోపాల ! జయ రమాలోల !
జయ చంపక నివాస ! జయ చారుహాస !
జయ రుక్మిణీనాథ ! జయ దివ్యబోధ !
జయ సత్యసంకల్ప ! జయ భోగితల్ప !
ఆ నారదసనందనాది మౌనులకు
మానసవీథి సమాధి మార్గమునఁ
జిక్కని చక్కని చిన్మయమూర్తి !
మ్రొక్కేము మీపదాంభోరుహంబులకు
కదిసి మీసముఖంబు గాంచినయప్పుడె
కొదవలు తీఱె మాకోర్కులీడేరె
నీ కసాధ్యంబేమి నేఁడు మామనవి
చేకొని రక్షింపు చెలువమన్నారు.

వ. అనిన విని పరిసన్నుండై రాజమన్నం డారాజీవగర్భు దులగు జేజేవఱీకులఁ జూచి యేమనుచున్నాఁడు.

పదము॥ సావేరి॥ ఆది॥

సేమమూ సురలార చేరవచ్చిన కార్య
మేమి మాధ్యోఁ దెల్పుఁడీ వేగమీరు ॥౧॥
ఇందఱు వచ్చుచందము ముందుగాఁ దెలిసినాము ।
మంద లింపుఁ డైనను మక్కువమీఱ ॥౨॥
ఎంతటి పనికైన నేఁ గ్గల మీకింత ।
చింత యేటికి కోర్కిచేకూర్తు నిపుడె. ॥౩॥

వ. ఈ చందంబున నందనందనుండు మందలింప నుల్లంబున నుల్లాసంబు పల్లవింప నల్లన దేవతావతంసు లాకంసవైరిఁ గో నేమనుచున్నాఁడు.

పదము॥ పంతువరాళి॥ ఆది॥

విన్నపము గలదొకటి – వివరించెదము మేము
మన్నించి చిత్తగింపు – మన్నారు దేవ ॥౧॥
నిను నమ్మినారము – నెనరుంచి నేఁడు మా
మనవి చేకొనుమయ్య – మరునిఁ గన్నయ్య ॥౨॥
అమృతాబ్ధి మథియించి – యమరవర్యులకెల్ల
అమృతము పాలించి – యాదరింపవయ్య. ॥౩॥

వ. అనిన విని యపార కృపారసతరంగంబు లంతరంగంబున దురంగలింప విహంగపుంగవతురంగుండు వారిమనవి యంగీకరించి యేమనుచున్నాఁడు.

గోపాలస్వామి చదివేపద్యం :—

తే. అమృతజలధి మధించి యయ్యమృత రసము
విందు గావింతు మీకు నో వేల్పులార !
ఇందుకై యింత సందియంబేల యిపుడె
చేరుదము రండు కలశాబ్ధి తీరమునకు.

వ. అని లాలించి యభయము పాలించి యీ వేలుపులఁ దోడ్కొని వేడ్కతో గోపాలదేవుం డాపాలమున్నిటి చేరువకుఁ జేరవచ్చెనట యెటువలెను.

దరువు॥ సౌరాష్ట్రము॥ ఆది॥

చెలువ మన్నారు సామి – జేజేలు గొలువంగఁ
గలశాబ్ధి చెంగటికిఁ – గదలి వచ్చెనపుడు।

వ. ఇవ్విధంబున వచ్చి యచ్యుతుండు చెంగటనున్న కటిక వారింజూచి యేమనుచున్నాఁడు.

స్వామిమాట : రారోయి కంచుకులార ! యీక్షణమే రాక్ష
సుల నిటకుఁ దోడి తేరోయి.

కటికవారిమాట :– ఓస్వామీ అలాగే తోడితెచ్చేమయ్యా.

వ. అని పలికి యీ కటికవారు పిలువ సముచిత సంరంభ ముతో నముచి జంభ నికుంభ శంబర హేతి ప్రహేతి కాలనాభ పౌలోమ కాలకేయ నివాతకవచాది దైత్యవీరు లభంగుర సంగరశూరులు జలధిమథనాయత్తచిత్తులై భుజబలోన్మత్తులై యచ్చటికి వచ్చిరట యెటువలెను.

జతి॥ దరువు॥ నాట॥ ఆది॥

చేకత్తు లెగఁజిమ్మ్నుచుఁ – జెలఁగి మీసాలుదువ్వుచు
కేకలు వేసి నవ్వుచు – మూకలు గూడి ।
భీకరాకారులైనట్టి – బిరుదురక్కసవజీను
లాకలశాబ్ధిచెంతనున్న – హరిఁ జేరవచ్చిరి॥

వ. ఇవ్విధంబున వచ్చునప్పు డప్పాలదండి బలుదండిమగ లొండొరులు తమలోఁ దా మేమనుచున్నారు.

రాక్షసుల మాటలు :

ఒరే యిప్పుడు మనమేడకు వస్తాఉండామురా?

మరియొకఁడు :–ఏరా ఒరే మరిస్తివి; ఆ పాలసంద్రం దేవ ళ్లంతా మథియిస్తా ఉండారఁట. మనకు ఇబ్బందే మంటే కిచ్చమ్మ పిలిపించిందే గదరా.

మరొకఁడు :–కిచ్చమ్మ మాయలు ఒరే నమ్మరాదురా. ఒరె అందుకుతోడు జంభారిగాఁడు కూడినాఁడురా. ద్రోర కిన అమృతం లంకించుకపోదుట్రా. ఒరే వాండ్లంతా విసపాలవిత్తులు, పోటిరా వార్ని నమ్మరాదురా.

మరొకఁడు :–ఆహా! ఓరి నాముందరనా? గద తీసుకొనివేయునా!

మరొకఁడు:–ఓరీ నన్నేల కొట్టితివిరా ?

మరొకండు:– నువ్వుదా దొండ్రా, నీపేరుదా యేమిరా?

మరొకండు:– నేనా నాపేరా? నీవేనేరా.

మరొకండు:- నన్ను నీవంటా ఉండావా? ఒరే వీనికి వెట్టి పట్టెనేమో?

మరొకండు:- నాకు వెట్టిపట్టె. నీకెట్లు దెలిసెరా? అహహా! సెబాసు! వగకంటివిలే.

మరొకండు:- నీకన్నా వెట్టివాండగనక నాకుదెలిసెరా.

మరొకండు:- ఇప్పుడిప్పుడురా వీనికి వెట్టి సోకుతావస్తూఉండది.

మరొకండు:- ఒరే అందుకేమాయెరా, మనచేతగాదంటరా! రారా.

వ. ఇవ్విధంబునఁ బలుకుచు వచ్చినయవ్వియచ్చరవైరు లచ్యుతునకు సమ్మోదంబున సలాముచేసిరట యెటువలెను.

దరువు॥పంతునరాళి॥ఆట॥

సల్లాము సల్లామయా - సంపంగిమన్నా!
సల్లాము సల్లామయా!
వల్లభీమోహనాకార - వసుదేనకుమార॥

వ. అనిన విని కనకవసీవినేత యాభైతేయవ్రాతంబుఁ జూచి కౌతుకంబున నేమనుచున్నాఁడు.

గోపాలస్వామిమాట:-రారోయి దైత్యవీరులార! మీర లమరులత్రోసరిగాఁగ నమృతరసంబు సరుసుకొందురుగాని యీసుధాజలనిధిమథనంబునకు పెన్నిద్దులై సన్నిధులై యుండరోయి.

రాక్షసులమాట:- మహాభాగ్యం. ఆలాగే ఆనతిచ్చినబుద్ధి విని నడుచుకునేమయ్యా.

వ. అనిన విని వారినాదరించి యామురవైరి సుగవీరులఁ జూచి సమ్మదంబున నమ్మహార్ణవం బేమని వర్ణింపుచున్నాఁడు. గోపాలస్వామి చదివే ద్విపద॥

శ్రీకరంబగుచు, నశేషసత్యముల
కాకరంబగుచు, దివ్యారామతతుల
భవ్యమై సనకాది పరమయోగీంద్ర
సేవ్యమై సరిలేని చెలువంబుఁ బూని
కిన్నరగంధర్వగీర్వాణయక్ష
పన్నగ చారణపరివృఢు లెల్లపుడు
బహుశైఖరులు మించ పడఁతులఁగూడి
విహరించు మణిమయదీపముల్ గలిగి,
కుటిల తుంగతరంగ ఘుమఘుమారావ
పటలిచే మీఱు నీపాలమున్నీరు
పంటలజవరాలి బటువు ముత్తియపు
గంటల మొలనూలికరణి రాణించి
చూడ్కికిఁ గడునింపు సొంపు ఘటించు
వేడ్కఁ గన్గొంటిరే వేలుపులార!
గరిమ నయ్యమృతంబు గైకొనఁబూని
సరిలేని యిమ్మహాజలరాశి డాసి
మనమందరము గూడి మథియింత మిపుడె
మనమంధరము దెండు మనసు రంజిల్ల.

ప. ఈచందంబునఁ జిందంబుదాలుపువేలుపు మందలిం సు
నానందంబు కందలింపఁ గొందఱు సురాసురవరు లమందరయం
బున మందరనగంబు చేరవచ్చిరట యెటువలెను.

ద॥ శంకరాభరణము॥ ఆది॥

అసురులు దివిజులు - నట్టహాసములు సేయుచు
మసలుచుఁ జేరిరా - మంథరనగము॥

వ. ఈరీతిఁ జేరి వార లుల్లంబు రంజిల్ల నల్ల ధరాధరంబు
పెల్లగించు క్రియంబెటువలెను.

ద॥ ఏల్లో గోపాల మందర మెత్తర గోపాల ఓరి
ముందర హత్తర గోపాల ॥౧॥
ఎంతఘనమురా గోపాలా యీ
వింత గనుమురా గోపాల ॥౨॥
చేతుల నానర గోపాల నీ
జాతులు మానర గోపాల ॥౩॥
జరిగి పోకురా గోపాల యిది
యెఱిగ నీకురా గోపాల ॥౪॥

ఇక్కడ ఒకఁడాడేమాట:-

ఒరే ఒరే పెల్లగిలెరా పెల్లగిలెరా
ఓరి వస్తుందిరా వస్తుందిరా
సన్నలు సేయర గోపాల (యిఁక)
నన్నిట డాయర గోపాల ॥౫॥

సరుసుకొొగదరా గోపాల దీని
సరసకె పదరా గోపాల
చాల గొప్పరా గోపాల యీ
మూాల దిప్పరా గోపాల
కడలికిఁ జేర్పర గోపాల నా
బడలిక దీర్పర గోపాల

॥౬॥

॥౭॥

వ. ఇవ్విధంబునఁ బెల్లగించిన యల్లధరాధరంబు నసురవిసర సహితంబుగా సురప్రకరంబు సుకరంబుగాఁ దెచ్చిన క్రమం బెటువలెను.

ద॥ కేదార॥ ఆట॥

మందర శైలంబు – మహిమచేఁ గైకొని
కొందలు బృందార – కులు దెచ్చిరపుడు.

వ. ఆసమయంబున వాసుదేవుండు దలంప వాసుకి తన నిలా యంబు వెడలి ప్రళయకాలానల జ్వాలాభీల విషదంష్ట్రాకరాళ వదనుండై యచ్చటికివచ్చినట యెటువలెను.

ద॥ కేగు ప్తి॥ఆది॥

ఘోరవిషధారలుగురియు–కుటిలము లౌకోరలత్రోో
వారిజాక్షునిచెంతకు–వాసుకివచ్చె॥

వ. ఇవ్విధంబున వచ్చిన యవ్వాసుకినిం జూచి సురాసుర వరులు చెదరి పటాపంచలై పాఱిరట యెటువలెను.

బ్రహ్మమాట:

ఓయి సురాసురులార ! చెదరక వాసుకిని దెచ్చి తరి
తొడుగా హవణించరోయి.

దేవతలున్ను రాక్షసులున్ను ఆడుకొనేమాటలు:

ఒకరు:- ఓసామి, దీనివిసానకూ దప్పిగద మాకమృతము గావలె.
మే మటు రావెఱతుము పోరయ.

మరొకరు:- ఓరి, యిదెంత పామురా అబ్బా! చేర వెరపా
చున్నదిరా.కిచ్చమ్మ దీనిచేత కరపించ పిలిపించెనేమో
మనముల.

మరొకరు:- ఓరి కిచ్చమ్మకు మంత్రం కద్దురా కాగానే వాడు
ఏవేళా పాముమీదనే పడుకున్నాడు.వానికిభయంలేదు.

మరొకరు:- ఆమంత్రం బొమ్మదేవరా నేర్చుకున్నాడేమో
కాగా భయంలేక దగ్గరనేఉన్నాడు.

మరొకరు:- ఓరీ, నాకున్నూ పాముమంత్రం నచ్చురా.ఇదుగో
పట్టుకో వస్తున్నానుచూడు. (అనిపడెను)

మరొకడు:- ఓరీ, పడ్డవాణ్ణి లేవనెత్తరా లేవనెత్తరా.

బ్రహ్మమాట:- ఓయి సురాసురులార, ఈపామును మేము
తడకట్టినారము. మీరు వెరవక రారోయి.

(రాక్షసులున్ను దేవతలున్ను ఆడుకొనే మాటలు)

ఒకరు:-ఓరి, యింత మంత్రివాది కొడకవు. ఆపాముపద్దకి చేరు
చూతాం, దూరాననుండి సుద్దులుచెప్పేవు.

మరొకడు:-ఓరి, యిదంతవట్టన్ను ఇంద్రుడు చేసేవగలు.ఉసురూ
గలిగితే ఉప్పమ్మిక బ్రితుకవచ్చును. పదపదండ్రా.

బ్రిహ్మ:-జడియకురోయి నమ్మిరారోయి.

మరొకడు:-అయితే చూతాం రారోయి.

వ. ఆసమయంబున నాసరోజాక్షుండు తనచెంగట మ్రొక్కి-
నిలిచిన భుజంగపుంగవుని జూచి యేమనుచున్నాడు.

స్వామిమాట :-ఓయి వాసుకి, యీసముద్ర మథనంబునకు
నీవు తరిత్రాడుగా నిలువవోయి.

వాసుకిమాట :-ఓస్వామీ, అలాగే కానీవయ్యా.

వ. అవ్వేళ కవ్వంపుకొండ నా సుధాజల నిధానంబులోన
నానించి కాకోదరలోకాధిపతిని అత్తటి తరిత్రాడుగా హవ
ణించి కట్టాయితంబై శూరులగు దేవదానవ వీరులు పొంకం
బుగా నిరువంకల తీరుగా బారుగా నిల్చి రంగదుత్తుంగ తరంగ
సంఘ ఘుమం ఘుమ ఘూోషవిశేషంబుచే దిక్కులు పిక్కటిల్ల
మకర నికరంబులు సుడివడ, మత్స్యకచ్ఛపంబులు తడబడ,
మతంగజంబులు కొట్టువడ, భుజంగమంబులు మ్రోట్టువడ, కల్లో
లంబులు హల్లకల్లోలంబులై ఘూర్ణిల్ల నమ్మహాంబుధి మథించి
రట యెటువలెను.

పదము.శ్రీరాజగోపాల - చిత్తగింపు మీవేళ
గారవంబున చాల - కరుణింపు మాపాల (1)
యేలేలో యేలేలో - అయ్యా యేలేలో యేలేలో (2)

బలమొసంగి పలుమారు – పనిగొంటికౌ మీరు
చెలువొందు దయమీరు – చెలువమన్నారు (3)
సంసంగిమన్న – సరసపఁసన్న
సొంపొందుచున్న – సుగుణ సంపన్న (4)

దేవతలమాటలు:–ఒరేఒరే మంథరపర్వతం బరిగెరా బరిగెరా!
మరొకడు:– ఓరి చెలువమన్నడు నిలువనెత్తెరా. నిల్చెరా
నిల్చెరా.

వ. ఇవ్విధంబున మథియించు సమయంబున మంథర ధరా ధరంబు క్రిందుపడ గోపాలుండు కూర్మరూపంబు వహించి యద్ధరణీధరం బుద్ధరించి సురాసురసమూహంబునకు వాసుకి దేహంబునకుఁ దానె బలంబు ప్రబలంబు గావించుకతన అప్పుడు కోలాహలంబు మీర జనించుహాలాహలంబు భద్రిడగు రుద్రిండు కబళించేఁ గనుక ఆవెనుక పారిజాతాది నిస్తుల వస్తు జాతంబు లాపయఃపయోధిగర్భంబుననుండి యావిర్భవించెనట యెటువలెను.

ద॥ కురంజి॥ రూపకము॥

వెలిమావు చౌదంతి – వేలుపుటావు
కలువల చెలికాఁడు – కల్పతరువులు।
తలఁపు మానిక మమృత – కలశంబు కౌస్తుభము
జలరాశిలోనుండి జనియించి వచ్చె.

వ. ఆసమయంబున నాసుధాజలనిధానంబుననుండి తీవిఁ
గనకాబ్జదేవి యవతరించెనట యెటువలెను.

ద్వి. పొంగెడు నల సుధాంభోనిధానమున
రంగ దుత్తుంగ తరంగ మధ్యమునఁ
గనకారవిందంపు గర్భగోళమున
జనియించి దివ్యతేజంబున మించి
నిద్దంపు సవరాలు నీలంపురాలు
పొద్దు కూఁతురిజాలు పోనాడఁజాలు
జగజంపు నిడువాలు జడముడివేలు
సొగసు గల్గిన మేలుచూపుటిల్లాలు
పచ్చపైకపుపంట భక్తులయింట
నిచ్చలుఁ గడకంట నిగుడించుదంట,
దిగ్గజంబులబారు దెచ్చుబంగారు
నిగ్గు బిందెలజాఱు నీరాడఁగోరు
చిగురాకుబోణి, యాజీనికడాని
నిగరంపు జిగిమేని నెఱిదొరసాని,
మొలక నవ్వులజోటి, ముదితలనేటి,
కలికిపల్కులయింతి, కమ్మపూబంతి,
చిలుక కాతుకటూరి, చికిలిమిటూరి
ఎలజవ్వనపుఁజాన, యిభరాజయాన,

వలపులదీవి, సంపంగినత్తావి
చెలువంబుగల కొమ్మ, చెంగమ్మ యపుడు
కాంచనాంభోజముల్ కరముల మెఱయ
మించుబంగరుచాయ నేనిడాల్ నెఱయ.
సకలభూపావిశేషము లింపునింప,
చికిలి కస్తూరిబొట్టు చెలువురాణింప
అచ్చెరు వంది సురాసుల్ చూడ,
నచ్చరచెలులతో నావిర్భవించె.

వ. ఈవిధంబున నావిర్భవించిన యాబాల యాపాలకడలి వెడలి యెయ్యారంబుమీఱ దీరంబుచేరవచ్చెసట యెటువలెను.

ద॥ రేవగుప్తి॥ ఆది॥

వేలుపుటొయ్యారులు-వెయ్యారులు గొలువంగ
బాలామణు లిద్దరు-చేలాగు లీయంగ।
పాలమున్నీటినుండి-బయలుదేగి హాయలుమీఱి
జాళువానెత్తమ్మి-జవరాలువచ్చె॥

వ. ఈలాగున వచ్చు పాలమున్నీటిరాచూలి దివ్యతేజో విశేషంబుచేఁ గన్నులు మిఱుమిట్లుగొన నశేషసురాసుర బృందంబులు డెందంబుల నచ్చెరువొంది నివ్వెఱపాటుచెంది చూచుచున్న సమయంబున నల బృందారక సందోహంబుల

నెంచక దైతేయవ్రాతంబు విలోకించక వచ్చి యచ్చేరువ నిర్వి
కారుఁడై మేరుధీరుండై యున్న చెండలంకారుని జగన్మోహనా
కారంబు విలోకింపుచుఁ దదేకాయత్తచిత్తయై యున్న యత్తతి
నలకెందమ్మిబిత్తరి ముందఱి చేరి వందనము లొనర్చి యురవింద
భవ పురందరాదిబృందారకులు కానుకలు దెచ్చి పొగడిరఁట
యెటువలెను.

దరువు॥ పూరిచి ॥ఆది॥

పద్మాక్షి మాతల్లియని – పద్మభవుం డావేళ
పద్మమాలిక దెచ్చి – పద్మకు నొసఁగె ॥౧॥

చెలిక లైమాటలు :

ఓ చెలువలమేలుబంతి, నలువ యిదె పరాకు.

ద॥ భువనత్రయము నేలు – పురుహూతుఁ డాయింతికి
నవరత్నసింహాస – నము దెచ్చి యొసఁగె ॥౨॥

మాటలు॥ ఓ చంద్రిముఖి, యిందుఁ డిదె పరాకు.

ద॥ కెంపురాచాయల – సొంపొందుననలుండు
కెంపులతాళి యొసఁగె – సంపదలచెలికి ॥౩॥

మాట॥ కనకాబ్జవల్లి, అనలుం డిదె పరాకు.

ద॥ బిలహరి ॥ఆది॥

ఇనతనయుఁ డావేళ–హేమాబ్జదేవికి
కనుపట్టు నీలాల – కడియము లొసఁగె ॥౪॥

మాట॥ ఓమానినీమణి, భానునందనుం డిదె పరాకు.

ద॥ రక్కసులమన్నిఁడా – రక్తాబ్జవల్లికి
చెక్కడపుపచ్చ్ల – చేసరు లొసఁగె॥

మాట। ఓ జక్కవ గుబ్బెత, రక్కసరా జిదె పరాకు.

ద॥ కేదారగౌళ ॥ఆది॥

వరుణుఁ డావేళ న – య్యురు ణాబ్జదేవికి
సరిలేనిముత్యాల – సరులు కానుక చేసె ॥౬।

మాట : ఓతరుణీమణి, వరుణుం డిదె పరాకు.

ద॥ గోమేధికపుపావలు – గొంచు వచ్చి పవనుండు
హేమాబ్జదేవికి – నిచ్చె నావేళ ॥౭॥

మాట : కమ్మ దమ్మి కొమ్మ, తెమ్మెరదోర యిదె పరాకు.

ద॥ గౌడిపంతు ॥ఆట॥

కిన్నరాధీశుఁడా – కిన్నరకంటికి
నెన్నదగు కనకాంబరంబు – లెన్నైన నొసఁగె ॥౮॥

మాట : ఓరాజముఖి, రాజరా జిదె పరాకు.

ద॥ ఇగురాకుఁబోఁడి కా – యాశౌనుఁ డావేళ
మగరాల కమ్మలు – మతి కానక్కచేసె.

మాట : ఓశరధికన్య, ఈశౌనుం డిదె పరాకు.

వ. ఈచందంబున బృందారకబృందంబులచేఁ బూజలంది యానందంబున మించు కనకారవిందంపుటందంపుమచ్చకంటి

పచ్చవింటినెఱిదొర యరవిరితూపుల మించుచూపులతోపుల నా గోపాలదేవునిఁ గనుఁగొని పెనఁగొనిన దట్టంపువలపు రెట్టింపఁ జొక్కఁపూ నతనిచక్కఁదనమునకుఁ జొక్కి దక్కి మిక్కిలి యురుదంది మొలకచన్నుల గగుర్పాటు దిలకింప నెమ్మేను వులకింపఁ జిరుచెమ్మట దులకింప నెంతయు సంతసించి తనచెంత నున్న కాంతను జూచి యేమనుచున్నది.

పదము॥ ఎరుకలకాంభోజి॥ రూపకము॥

శ్రీమించు రతనంపుఁ - జెంగులవాఁడు
నీలంపుఁజాయల - నెమ్మేనివాఁడు ॥౧॥
ఈ జగన్మోహనాంగుఁ - డెవ్వండు తెలుపవె
ఓ జవ్వని యితని - యూరేమి పేరేమి ॥౨॥
కస్తూరి తిలకముచేఁ - గనుపట్టువాఁడు
కౌస్తుభ మురముపైఁ - గలిగినవాఁడు ॥౩॥
పొలఁతి, చుక్కలలోనఁ - బూర్ణచంద్రుని రీతి
నల వేల్పుదొరలలో - నలరెడు వాఁడు ॥౪॥

వ. అని పలుకు కలిమిజోటియుఁ జెలిమిబోఁటియు వెండి యుఁ దేటలగుమాట లాడిరఁట యెటువలెను.

సాంగత్యము॥ ఎరుకలకాంభోజి ॥ఆట॥

చెలువైనశ్రీవత్స - చిహ్నాంబు ఉరముపైఁ
గలిగి రాణించుఈ - ఘనుఁ డెవ్వఁడే చెలియ!

బదులు॥

పొలఁతి మీనరూపముఁ – బూని యానలువకుఁ
దొలిసల్కు– లొసఁగిన – దొర యితఁడమ్మా (1)

మధ్యమావతి ॥ఆట॥

చెలఁగుచు రతనాల – చెండు తన కరమున
నెలమితోఁ బూనిన – యితఁ డెవ్వఁడే చెలియ।

బదులు॥

వెలఁదిరో కూర్మమై – వేల్పువజీరుల
నెలయించి మించిన – విభుఁ డీతఁడమ్మా (2)

ముఖారి ॥ఆట॥

మోదమునఁ జిఱునవ్వు – ముసుఁపుచే మెఱసిన
ఈ దేవాదిదేవుఁ – డెవ్వఁడే చెలియ ।

బదులు॥

ఆదినఁ గాహమై – యసురేందు ఖండించి
మేదినిఁ బోఁచిన – మేటి యితఁడమ్మా (3)

బిల్హారి ॥ధ్రువం॥

మెఱుఁగు బంగరు సాల్వ – మేలివలెవాటుచే
హరువుగా విలసిల్లు – నతఁ డెవ్వఁడే చెలియ।
విరిబోణి వింటివా – నరసింహమూర్తియై
సురనైరి నణఁచిన – శూరుఁ డితఁడమ్మ (4)

ఆహారి ॥ఆది॥

కరుణారసము చల్లు - కడకంటిచూపుల
సరిలేక మెఱయు నీ - సరసుఁ డెవ్వఁడె చెలియ ।
తరుణికో వినవమ్మ - తను గొల్చువారికి
వరములు పాలించుగో - పాలుఁ డితఁడమ్మ (5)

వ. అని యయ్యిందుముఖితో సఖి మఱియు నేమను చున్నది.

పదము॥ పంతువరాళి॥ఆది॥

తలిరుఁబోణి దక్షిణ - ద్వారకాపురిని
జెలువు మీఱినయట్టి చెలువ - మన్నఁ డితఁడె (1)
వెలఁదిరో పదియారు - వేవురు జవ్వనుల
వలపించి యేలుకొన్న - వన్నెకాఁడె యితఁడు (2)
కనకాంగి, విజయరాఘు - వునింట వెలయుచు
దినదినము పూజలందు - దేవుండే యితఁడు (3)

వ. అనిన విని కమ్మఁదమ్మిదివాణంపుఁగొమ్మ తననెమ్మనం బున సమ్మదంబుఁజెంది యమ్మగువతో మఱియు నేమను చున్నది.

పదము॥ కాంభోజి॥ఆట॥

ప్రేమతో నీవిభుని - బిగువుఁగౌఁగిట నుండు
భామిను లెటువంటి - నోము నోచినారో। (1)

తొయ్యలి యీతని - తొడలపైఁ గూర్చుండు
నొయ్యారు లెంతతపము - లొనరించినారో (2)

జలజలోచన యితని - జతగూడి యున్నట్టి
కలకంఠు లెంతటిభా - గ్యము చేసినారో (3)

మొలక నవ్వు గులుకు నీతని- ముద్దుమోమునఁబొడగన్న
వలచి పైకొనినట్టి - వనితలు గలరె (4)

ఓయమ్మ యీతని - హొయలు గనుఁ గొన్నపుడె!
రాయబార మంపని - రమణు లున్నారె (5)

వ. ఆసమయంబున నాసరోజాక్షి రూపరేఖా విలాసంబులు గనుఁగొని చొక్కి- యనంగునకుఁ జిక్కి- యాచకనిమన్నారు తనమనంబున నేమని వితర్కించుచున్నాఁడు.

మా॥ స్వామి అమ్మవారినిఁ జూచేది.

ద్వి. అవుదార ! యీసతి యందచందములు
వివరింప నెందును విని కని యెఱుఁగ.
తొలఁగక నిలిచిన తొలకరిమెఱుపు
వలె మిటారించె నివ్వని తాలలామ.
ఈ విలాసంబులు నీరూపరేఖ
లీవికాసంబు లేయింతికి లేవు.
తలఁపఁగ నిటువంటితలిరాకుఁబోణిఁ
గలియుటకన్న భాగ్యము వేఱె కలదె !

ముద్దుగా నీభామ ముచ్చటలాడి
పొద్దు పుచ్చుటకన్నఁ బుణ్యంబు గలదె !
తొడలపైఁ జేరి యీతోయజ్యాక్షి నన్ను
దడఁబాటు మాటలఁ దమిఁ దేఁచు టెపుడో !
ఉదుటు సిబ్బెపుగుబ్బ లురమెల్ల నిండఁ
గదిసి యెప్పుడు దీనిఁ గౌఁగిటఁ జేర్తు !
నామనోరథము లెన్నఁడు నెఱవేఱు
కోమలి నన్నును గూర్చువా రెవరు.

వ. అని యూహించి మోహించి చిత్తజగురుం డత్తఱి నా చిత్తరిపై హత్తినచిత్తంబుతోఁ జెలంగు నవ్వేళఁ బాలమున్నీటి మన్నీఁడు తనముద్దు కన్నియయగు చెంగమ్మచెంగటికిఁ గెం గేల నొకబంగారుకమ్మనెత్తమ్మిపూదండపూని వేదండయాన లతో నచ్చటికి వచ్చెనఁట యెటువలెను.

ద॥ శంకరాభరణము॥ ఆది॥

ఇరువంక నదులెల్ల నింతులై గొలువంగ
సరిలేనిరత్న భూషణములు మెఱయ।
మురువు మీఱఁగఁ బాల మున్నీటిమన్నీఁడు
అరుణాబ్జనాయిక సరస చేరవచ్చె.

వ. ఈచందంబున నిజమందిరంబు వెడలివచ్చి యాకడలి రాజు చాతురి మీఱి నాతఁతో తనకూఁతురి నాదరించి యసమ కుసుమమాలిక యాబాలికకేలి కొసంగి యేమనుచున్నాడు.

పదము॥ శ్రీరాగము। జంపెతాళము॥

రావమ్మ ముద్దుపట్టి రక్తాబ్జవల్లి (1)
తోడికన్నియలఁ గూడి యాడుదువుగాని॥
ఈడ నొంటిగ నుండనేల యింటికి రావమ్మ ॥ (2)
చెలులు నీవు బొమ్మపెండ్లి సేయుదువుగాని
చెలఁగున బంగాసుమేడ చేర రావమ్మ (3)

వ. అని పలికి యాజలధిరాజు తన తనయయగు కనకాబ్జదేవిని దీవిని దోడ్కొని వేడ్కమీఱి నిజమందిరంబు చేరెనటయెటువలెను.

దరువు॥ గుమ్మకాంభోజి॥ ఆది॥
మున్నీటిమన్నీఁడు తనముద్దుపట్టిని దోడ్కొని
చెన్నుమీఱుఁ దననగరు చేరె నావేళ॥

వ. ఇవ్విధంబున నవ్వనధిరాజు తోడ్కొనిరా నెంతయు వేడ్కతోఁ నంత హేమాబ్జనాయికాకాంత నిజాంతఃపురంబుఁ బ్రవేశించి రత్నాకరుం డొసంగిన రత్నసింహాసనంబునఁ జెలులుఁ దానుఁ జెలంగుచు నుండె. అసంతరకథాసంవిధానం బెటువలెను.

వ. ఆసమయంబున నాసుధారసంబునకై సురాసురవీరులు భుజగర్వదుర్వ్యాప్తులై మట్టుమీఱి యట్టహాసంబులు సేయుచు రోసంబున డాయుచు, బాణసంబులు చేపట్టుచు, మీసంబులు వడివెట్టుచు, కరవాలములు పెరుకుచుఁ గదిసినవారిపై నుఱు

కుచు, విజృంభించి, ప్రళయకాలాంభోధరగంభీరస్వరమున గర్జింపుచుఁ, దర్జింపుచు, రోషద్వేషంబులు నెఱయ నన్యోన్య భాషావిశేషంబులు మెరయించిరట యెటువలెను.

రాక్షసులమాటలు:-

ఒకరాక్షసుఁడు:-ఓరి జంభారి,యమృతకుంభం బేల వేలనంటేవు. ఈసంరంభంబులు నాముందఱనా ?

ఇందు)ఁడు:-ఓరి నికుంభ, యెన్నిడంభంబులు చేసేవు ? నాదం భోళ్ళి నెఱుంగవా ?

నికుంభుఁడు:-ఓరి యెగ్గుసిగ్గులు లేక యెన్నివగలఁ బోయేవు నిలు నిలునరా.

అగ్ని:-ఓరీ తారకా ! మీఱిక ఊఱకే నోరుమూయరా.

రాక్ష:-ఓరీ దండధర, యీచండితనంబు లటుండ నీరా.

యముఁడు:-ఓరీ శంబర ! నీయాడంబరంబులు కట్టిపెట్టరా.

రాక్ష:-ఓరీనైర్ఋతి, గొఱ్ఱెవలె ఏల వెక్కికూతలు కూసేవురా?

నైర్ఋతి:- ఓరిసుమాలి ! బైసిమాలి యేమి గొణిగేవురా?

రాక్ష:-ఓరి పాశి ! గాసిపడక తీసిపోరా.

వరుణుఁడు:- ఓరి బాణ, నీదుతాఁణ నేనెఱుంగనా ! నాదు బాణంబుల పాలుగాక తొలంగిపోరా.

రాక్ష:-ఓరి పవమాన! అవమానపడక యడంకువతోనుండరా.

వాయువు:-ఓరీ హేతి! నాచేతిహేతి నెఱుంగవేరా ?

ధుందుభి:-ఓరి కుబేర ! నీకు బేరజంపుమాటలేలరా?

కుబేరుఁడు:-ఓరి దుందుభి! ఇందు నీతలకిందు చెల్లునా?

కాలనేమి:-ఓరి యీశాన! యీసేనలోఁ దగులక నీదేశానికి పోరా.

ఈశానుడు:-ఓరి కాలనేమి! ఈవేళనేమి వదరేవు? నాశూలంబు పాలుగాక తోలంగిపోరా.

వ. ఈదారి నాదేవదానవీరభటులు ఆరభటులు మీఱి సముద్భటులై వీరసంవాదం బొనర్చి యీరసంబున సుధారసంబు నకై తారసంబై పోరు సంఘటించి ఘోరసంగరం బొనరించిరట యెటువలెను.

దరువు॥ శంకరాభరణము॥ ఆది॥

అమృతముకొఱకై - యమరులు నసురులు
సమర మొనర్చిరి - సంభ్రమ మమర.

వ. ఈక్రమంబున విక్రమంబునమీఱి సురాసురచక్రంబు లొండొంటి నాక్రమించుసమయంబున, నమరవరనికరంబుల నిరాకరించి యఖర్వబాహుగర్వదుర్వారులై సుధారసంబు హరియింపనెంచు నసురవీరుల పంచాస్త్రజనకుఁడు వంచింపఁ దలఁచిన క్రమంబెట్టువలెను. (మోహిని వచ్చేది)

ద్వి. ఆసమయంబున నలమన్న నారు
వాసవముఖులఁ బోవఁగ మదినెంచి
సరిలేని తనమేనిచాయను మించు
నెఱికప్పు కేలొక్కప్పు నీటు మీఱంగ,

తనచేతి శార్ఙంబు దారినెంతయును
గనుపట్టు నందంపు గనుబొమల్ మెఱయ,
తనదైన పృథమావతారంబు లీల
గనుపించు నిడువాలుకనుదోయి సెలఁగ,
సతతంబు తాఁ దాల్చుసంపంగిమొగ్గ
వితమున నాసిక విలసిల్లుచుండ,
సొగసైన తనదు కౌస్తుభమణికరణి
జిగిమించుకెమ్మోవి చెలువు రాణింప
పఱికించఁ దన నాభిపద్మంబురీతి
ముసుపైన ముద్దునెమ్మోమును చెన్నొంద,
భావింపఁ దనచేతి పాంచజన్యంబు
శ్రీవడిఁ గంఠంబు కడుమిటారింప,
తన వైజయంతికాదామం బనంగ
నొనరెడు భుజలతాయుగ మింపునింప,
జగతిఁ దాఁదాల్చిన శైలరాజముల
పగిది నబ్బురపు సిబ్బెపుగుబ్బ లమర,
ననువొందఁ దన నృసింహాకృతిలీల
గనఁజేయు సన్నంపుఁగౌను రాజిల్ల,
తిరముగాఁ దానున్న తెలిదీవిఠీవి
గరిమఁ బ్రికాశించు కటిచక్రి మమర,

తనదైన కూర్మావతారంబు లీల
మినుకులు వెదఁజల్లు మోఁగాళ్ళ నలర,
తనదు చిహ్నములెల్లఁ దనయంగములనె
గనుపట్ట మోహినీకాంతయై నిలిచె.

వ. ఇత్తెఱంగున నిలిచినయయ్యంగనామణి కాఱుమొ
యిలుమఱుంగు దొఱంగుమెఱుంగు తెఱంగునఁ దుఱంగలిం
పఁగా నరమావిమోవి చందురకావిఱేవి గ్రమ్మొబొమ్మలించు
కెమోమ్మావిపై చిఱునవ్వు చెంగలింపఁగా నిరుల తెరల దువాళించు
కురులపెరల గుబాళించువిరులసరులఁ బిసాళించునెఱిసాము
కప్పుకీలొఁకప్పు మిటారింపఁగా, తనరువాఁకంబు లచ్చరమచ్చె
కంటులఁ దుటారింపఁగా, నాజగన్మోహిని వచ్చెనట యెటువలెను.

దరువు॥ కాంభోజి॥ఆది॥
మురిపెంపుసిగ్గులోను-ముద్దునెన్నడలతోఁ
మెఱుంగువాలుచూపులోఁ-మేలిసొగసులోఁ।
చిఱునవ్వునెమోమ్మాములోఁ-జిలిబిలిపలుకులతోఁ
మురళైరి యపుడు జగ-న్మోహినియై వచ్చె॥

వ. ఇవ్విధమ్మున వచ్చి కమ్మదమ్మిదోదుమ్మి యెమ్మెకాని
సమోమ్మోహనాస్త్రంబు చందంబున నందంబుమీఱి యీవంచనా
కాంచనామోద యీమోదభరంబు మించ తన యంచనున్న
మించుబోణిఁతో నేమనుచున్నది.

పదము॥కాంభోజి॥జంపెతాళము.

ఇదియేమివింతయో యిపుడు।
సుదతిరో నామదిని చోద్యమయ్యేని॥ (1)
వెలఁదిరో వీరలెవ్వారొ వీరు
కలహింపుచున్నట్టి కారణ మదేమొ॥ (2)
ఓరమణీ వీరిజగడములు।
వారింపఁగానేర్చు వార లెవ్వారో॥ (3)

వ. అని పలుకు మటుమాయలసటలక్తోనల కుటిల కుంతల యేమనుచున్నది.

పదము॥మధ్యమావతి॥ఆది॥

వెలఁది దేవదానవ వీరులె వీరు।
కలహించెద రమృతము గైకొనఁబూని॥
చెలఁరేఁగి రక్కసులు జేజేల నదలించి
అలసుధ తాము చేకొనఁ దలఁచియున్నారు.

వ. అనిన విని యావన్నెలాడి యా కన్నులకలికిన్తో నేమనుచున్నది.

పదము॥కాంభోజి॥ఆట॥

పండెముగద్దా ఓచెలియ పండెముగద్దా।
అందచందములచే నసురుల నెలయించి
విందు సేతు నమృతము వేల్పులకెల్ల॥

నీవె మెచ్చేవు ఓచెలియ నీవె మెచ్చేవు।
కావరంబునమించు కడిందిరక్కసుల
భావములఁ గరగింతు హావభావముల॥

వ. ఈరీతిఁ బలికి యా నారీతిలకంబు తన యందచందంబులకుఁ జొక్కి డెందంబున నాశ్చర్యంబు నొందు సురాసురబృందంబుల వివాదంబు నిజకరారవిందంబున వారించి మోదంబున వారింతో నేమనుచున్నది.

పదము॥ కేదారగౌళ॥ ఆది॥

రారోయి వేలుపులార రక్కసులార
ఈరీతిఁ బోరాడ మేరగాదు మీకు (1)
ఇందఱి కే నమృతంపువిందు గావింతు॥
నిందుకై సందియమేల యే వింతదాననా॥ (2)
మనసున నిటునంటి మచ్చరంబులు మాని।
అనురక్తి మీరంద జోకజై యాదరింపరాదా॥ (3)

వ. అని యొడఁబడఁ బలికి యాకలికి చిలుకల కొలికి తొలివేలుపుల నలవేలుపుల నిండువేడుక రెండు తెఱంగుల నేర్పమర నేర్పఱించి యసురవీరులఁ దనవిలాసంబుల నెలయించి సురవరులకు సుధారసం బొసంగి, వెలయించెనట యెటువలెను.

ద॥ కల్యాణి॥ రూపకము॥

రమణీమణి దనుజుల బ్రిమయించి యావేళ।
అమరవీరులకెల్ల నమృతము నొసఁగె॥

వ. ఇవ్విధంబున నవ్వధూరూపంబునఁ జూపట్టి పరిహాస దర హాసవిలాసంబుల దైతేయ నికాయంబు నెలయించి సొలయించి సారసుధారసధారల బృందారక బృందంబులకు విందుగావించి వారికి పారిజాతాది సమస్త వస్తుజాతంబు నొసంగి తాను నిజ రూపంబుఁ బూని నిస్తుల ప్రభంబగు కౌస్తుభంబు కరంబువేడుక నురంబున హత్తించి యత్తఱి మత్తులగు దైత్యవీరుల నవక్రచక్ర ధారల నుక్కడంచి యల వాసుదేవుండు ఆ సరోజభవవాస వాదుల నిజనివాసంబులకుఁ బంచి తాను నాక్షణంబె దక్షిణ ద్వారకానగర వరంబుఁ జేరి మంతనంబున నతఃపురంబునఁ జెలు నలఁ గూడి కొలువై యుండె. అనంతర కథాసంవిధానం బెట్టు వలెను.

వ. అంత హేమాబ్జనాయికాకాంత యేకాంతంబుగా నిజాంతఃపురంబునం దొకగందంపుమ్రానిదండ యిందుకాంత వేదికాంతరంబున నుండి యా నందనందనుని యుదంచచందములు డెందంబునఁ దలంపుచు నిలుపరాని వలపుపొలుపున తాళఁజాలక చాలఁ గలంగి యొక నీలనీలాలకత్రోఁ దనముచ్చట విచ్చల విడిగా దెలిపెనట యెటువలెను.

పదము॥ కాంభోజి॥ ఆది॥

మన్నారుసామిపై-మాటికినేనేల
మరులుగొంటినే-చెలియ।
ఎన్నరాని ప్రేమ వానిచక్కఁదన
మేనేల కనుఁగొంటినే॥ (1)

కనుఁగొన్నయప్పటినుండి నానెమ్మేనఁ-
గాకహెచ్చెనే - చెలియ।
నసవిల్తుఁడంతలోఁ జాలమచ్చరించి -
నాపైఁ దాడివచ్చెనే॥ (2)

హృదయేశుఁగలియక యింతిరో యీరేయి
యెట్లు తెల్లవాఱునే। చెలియ
ముదిత వానిమోపితేన లానక యెట్లు
ముచ్చట లీడేరునే॥ (3)

వ. అని వెండియు నల నిండుజవ్వని తనదండనున్న వేదండ
గమనతో నేమనుచున్నది.

పదము॥ భైరవి॥ఆది॥

మగువరో వినవమ్మ-మన్నారుదేవుండు
మనసిచ్చి యెన్నండు-మాటలాడునొ।
చిగురుఁబోణి వినవె యీ-శృంగారనాయకుని
చిత్తమురా సేవ-సేయు నెన్నఁడొ॥ (1)

చెలువ మన్నని జేరి-చెక్కిలి గోరఁ జేరి
కులుకుగుబ్బలరోమ్మ గుమ్మ్మనెన్నఁడొ।
చలువవెన్నెలబైట-సంపంగిపూఁదోఁట
చెలి వానికోఁగిటఁ-జెలఁగునెన్నఁడొ॥ (2)

కలకంఠి మన్నారు-గారవంబున నన్ను
కళలంటి సమరతులఁ-గనియు నెన్నండొ।

కలికి వానియురమున-కౌస్తుభంపుటియ్యెలపై
నెలకొని యుపరతుల నల-యించు చెన్నఁడొ॥ (3)

పల్లవి॥ తాళఁజాలనె। వానిపై మేలుదానన।

బాలరమ్మని నన్ను బంగారుమన్నారు
చాల లాలించి నన్నేలు చెన్నడొ॥ (4)

వ. అనిన విని యాకాంతను జూచి చెంత నున్నయంతరం
గప్రుఁజెలు లామెఱుంగుఁబోణితో నేమనుచున్నారు.

పదము॥ కలికిరో నీవిట్లు-కలఁగేది నాయమా।
కులకాంతలకు నిది కొదవగాదటవె॥ (1)
చెలియరో నిన్నఁటి-చిన్నదానవు నీవు
భళిభళి నీ కింత-వలపేలనమ్మా॥ (2)

వ. అనిన విని హేమాబ్జవల్లి ఆభామలతో నేమనుచున్నది.

పదము॥ ఘుంటారవము॥జంపె తాళము॥

ఓ వెలఁది నావలపు నన్నింతసేయఁగ
నొకరి దూఁఱగనేలనే।
నావిభుఁడు రాకున్న హితులెల్ల నహితులై
నన్నెంచెదరు కంటివా॥ (1)
ఇన్నాళ్ళు తనకిరనైన యీకమ్మతామరలె
కన్నుల విల్తుతూపులై న న్నెలయించెనె।
ఎన్న నాతోఁబుట్టువో - యీచందమామయె
వెన్నెలకాఁకలు - వెదచల్లెఁ గదవె॥ (2)

వ. అనిన విని యొకలతాంగి భంగ్యంతరంబునఁ జెంగమ లాకాంతవంత దీర్చునుపాయంబు చింతించి యేమను చున్నది.

(చెలికత్తె చదివేపద్యం)

సీ. కోమలి, వింటివా గుజ్జుగొజ్జుఁగి పొదల్
చిన్ని మొగ్గలచేతఁ జెలువుమీఱె
మగువరో, వింటివా మకరందరసములఁ
జేలియాడెడినమ్మ తేటిగములు
సుదతిరో, వింటివా సురపొన్న గున్నలఁ
గోయిలల్ గానంబు సేయఁ దొడఁగె
బిత్తరి, వింటివా పేరెములవాఱె నీ
గందంపు గుబ్బలి గాడ్పు రేఁడు
చిగురుఁబోణి, యల్లశృంగారవనమున్న
చెలువమెన్నఁ దరమె నలువకైన
వేడ్క నచట మనము విహరించి వత్తము
గాన వేగరమ్మ్ము కలికి లెమ్ము.

వ. ఇవ్విధంబున నవ్వధూరత్నంబు యత్నంబునఁ దోడ్కొనిరా వేడ్కతోఁ నలకెందమ్మిజవరాలు ముందటి వెనుక కొందలు చెలువలు గొలువఁ జలువ తెమ్మెర లెదురుకొని పొదరిండ్లఁ

పూవులతావుల్లకై కానుక లొసంగ శృంగారవనంబు చేరవచ్చె నట యెటునలెను.

పదము॥ త్రోడి॥ ఆది॥

కలకంఠు లిచ్చిరు - కైదండ లియ్యంగ।
ఎలదోటకు వచ్చె - హేమాబ్జవల్లి।

వ. ఇవ్విధంబున నవ్వనిఁ జేరుజవ్వనిం జూచి మచ్చికతోఁ నెచ్చెలు లేమనుచున్నారు.

పదము॥ సావేరి॥ ఆది॥

అంగన కనుఁగొంటె - యాకార నేఁటి।
శృంగార వనమెంత - చెలువు రాణించె॥ (1)
పొగడఁగావచ్చు నీ - పొగడల పెంపు
సొగసాయెఁ గురువీర - జొంపము సొంపు।
బుగులుకొను సంపంగి - పొంతనె కెంపు
జిగిమించెనదె మావి - చిగురుల గుంపు। (2)
గరిమ మిటారించె - గాడ్పుచే మెదలు
సురపొన్నవలగొన్న - సొగసు తుమ్మెదలు।
అరుదాయె కంతుని - యమ్ములపొదలు
హరువునఁ బొదలు - నీయులరుల పొదలు (3)

వ. ఆ సమయంబున నొకసఖియు నాయిందుముఖియు సరసంపుమాట లాడిరట యెటువలెను.

పదము॥ కాంభోజి॥ ఆట॥

చెలి :— తెఱవ నేఁడిచ్చోఁట – తిలకవిలాసంబు
హరువొందెఁ గనుఁగొంటివా చెంగమ్మ ।
చెం:—తిరమైన యదువంశతిలకవిలాసంబె
నిరతముం జూచెదనే ఓ చెలియ॥ (1)

చెలి:—ప్రతిలేక రాణించు పాటలనైఖరి
జతమించెఁ జూడ వమ్మా చెంగమ్మ।
చెం:—పతి వేణునాదంపుపాటల నైఖరి
హితవుగ వినఁ జూతునె ఓ చెలియ। (2)

చెలి:—వనజాక్షి యిచ్చటి వకుళాతిశయమెల్ల
కనుఁగొనఁ గదవమ్మా చెంగమ్మ।
చెం:—వనితరో యిలమాధవకులాతిశయమెల్ల
కనుఁగొన మనసయ్యెనే ఓ చెలియ॥ (3)

చెలి:—ఇందీవరాక్షి, యీకుందనైభవము
పొందుగాఁ గనుఁగొనవె చెంగమ్మ।
చెం:—అందము మీఱి ముకుంద నైభవమె
ముందుగాఁ గనుఁగొంటినే ఓ చెలియ (4)

చెలి:—ఎనలేనివేడుక నీనవమాలిక
కనుఁగొని చొక్కేవేమే చెంగమ్మ।
చెం:—అనువుగా మొదలింటియక్షరంబులు రెండు
వెనకముందుగఁ బల్కవే ఓ చెలియ (5)

వ. ఆవేళ జాళువాతామరగద్దియ ముద్దియవద్దనున్న ముద్దుగుమ్మ లమ్మగువకు పొద్దుపోకగా ముద్దులసుద్దులుమెఱయ పుష్పాపచయంబు సల్పిరట యెటువలెను.

పదము॥ ఘంటారవము॥ రూపకము॥

ఈ మొల్ల పూబంతి యే మొల్లమే యింతి
ఆ మల్లెతే టేటి దామల్లి బోటి (1)
ఈ పారిజాతమె యేపాఱి జూతమె
ఏ పెన్నఁదగు హస్తి యీపొన్నగుత్తి॥ (2)
చిగురాకు చేఁబూని నగరాకు వేలేని
జగడాలు మానుమదె జగడాలుమాను॥ (3)
భామ, యీవిరవాది ప్రేమనంటకు మాది
లేమా, విలోకింప లేమావిగుంపు (4)

వ. ఇత్తెఱంగున నమ్మొఱుంగుఁ బోణు లచ్చట ముచ్చటలు దీఱఁ బలుకులఁ దేలుచుఁ జిలుకలఁ దోలుచుఁ, బాటలుపాడుచు బోఁటులఁ గూడుచు పరువులు వాఱుచుఁ దరువులఁ జేరుచు, కొమ్మలు వంపుచు రెమ్మలు తుంపుచు, కేవల డాయుచుఁ బూవులఁ గోయుచు, చెలువలఁ జీరుచుఁ జలువలు గోరుచు, నివ్వీధంబున విహరించు సమయంబున నంతంత కుప్పొంగెడు కంతుసంతాపంబునఁ బరికాంతయై విభ్రాంతయై యున్న హేమాబ్జనాయికాకాంతచెంతఁ జేరి యాచెలువలు చలువలు చేసిరట యెటువలెను.

భైరవి॥ ఆది॥

కన్నియకు మేలైన కపురంపుఁదిన్నెపై।
సన్నజాజులశయ్య సవరించె నొకతె। (1)

కలిగి గుబ్బలమీఁద కమ్మగంధము నలఁది
యలరులదుప్పటి హొవణించె నొకతె (2)

జవ్వనిమైనిండఁ జలునపన్నీరు నించి
పువ్వులసురటులు పూని విసరె నొకతె (3)

వ. ఈలాగున బాలామణు లొనరుచ్చలువలచేఁ గలువ కంటికి నలరువింటిరాయల మాయలవిరాళి జాలి హెచ్చేఁగనుక కనకాబ్జవల్లి యాకనకవనస్వామి తన కన్నులఁ గట్టినట్లున్న నతనిఁ బేరుకొని దూఱుకొని యేమనుచున్నది.

పదము॥ కాంభోజి॥ ఆట॥

ఏలరా చలమేలరా । చాలా వలచితి నీకు
సంపంగి మన్నా । యేలరా చలమేలరా॥ (1)

మదనుఁ డమ్ములనేయ, చేరి – మత్తకోకిల గూయ।
చెదరెరా నామనసు – చెల్లఁబోనను నీవు।
కదిసి కౌఁగిటఁ జేర్చి – గారవంబునను॥ (2)

వెన్నెల కాఁక మించెరా నా – చన్నులు పులకరించెరా।
వెన్నయై నామనసు – వేమాఱుకరగేని।
కన్నడసేయక – కరుణమీఱఁగ॥ (3)

వ. ఈచందంబునఁ గెందమ్మ్నొయింటివాలుగంటి యొంటిమై వెడవింటిరాయల మాయలఁ దూలి విరాలి జాలిపడుచు పడుచులఁ చేరఁజీరక, పరిమళంబులుగోరక, చిలుకలకుఁ బలుకులు నేర్పక, చెలులమాటలు చెవిఁ జేర్పక, కొనగోరఁ జికిలి కిన్నెర పలికించక, కొమ్మలనాట్యమ్ములు విలోకించక, పంతువగఁ బదాలుపాడక, యింతులతో సరసంబులాడక, విన్నఁబాటుతో వింతనీటుతో నున్నయావన్నెలాడికడకు వేడుకతోడ రూపవతి యను ప్రోడనెచ్చెలి నచ్చెనట యెటువలెను.

దరువు॥పంతువరాళి॥ఆట॥

పొంగుచు సంపంగిపూబంతి చేఁబూని।
చెంగమ్మచెంగటికిఁ జెలియ వచ్చెనప్పుడు॥

వ. ఇవ్విధంబున వచ్చిన యాయింతి తెచ్చిన పూబంతి మచ్చికతోఁ కానుకయిచ్చి యామున్నీటిమన్నీని చిన్నికన్నియ విరహంపుచిన్నెలు చూచి యాచెలియ తెలియనడుగు చందంబున కాయిందుసోదరి తనడెందంబు దాఁచి మందలించు నందంబునకు వారికిఁ బరస్పర వచనరచనలు నడచెనట యెటువలెను.

పదము॥మధ్యమావతి॥ఆట॥

మొలకనవ్వులాడి నీ-ముద్దునెమ్మోమును పై
కలికి చెమ్మటగ్రమ్మ-గారణమేమొ
చెలువలఁ గూడి నే-చెండు గోరింపఁగ
చెలియ, నానెమ్మోము-చెమరించెనమ్మ॥

నారీమణి, యంచలకు నడకలునేర్పక'
యూరకె బడలి నీవున్నావదేమె।
కూరిమిచెలులతోో గుజగుజ రేకులాడి
ఓరమణి, నే బడలియున్నానమ్మ।।
చలమేల తెల్పు నీచక్కనినెమ్మోను
కలువకంటి, యింత కందువాఱెనే।
ఎలదోఁట విహరింప నెండకాకలచేత
కలికిరో నామేను కందువాఱెనే।।

వ. అనిన విని యారాజవదన రాజనాయికతో నేమను చున్నది.

ద్వి।। జలజాక్షి, నీవున్నచంద మిదేమి?
భళిభళి మనసిచ్చి పలుకనదేమి?
కన్నెలఁ జీరవు; కపురంపుఁబలుకు
తిన్నెలుచేరవు; దిట్టకోయిలలఁ
బాడింప నొల్లవు; పడఁతులఁగూడి
క్రీడింప మళ్ళవు; కిలకిలమనుచు
నవ్వుచుఁ గులుకవు; ననుపుఁజిల్కలను
దువ్వుచుఁ బలుకవు; తొయ్యలుల్ పిలువ
మొగమెత్తి చూడవు; మోడిగోనున్న
వగ హత్తి వీడవు; వదలినకొప్పు

ఘటియింప నోపవు; కలికినెమ్మోములను
నటియింపఁజూపవు; ననుజేరఁదీసి
మాటలాడ వదేమి మాచెలి, భయాన !
పాట పాడవదేమి భద్రేభయాన;
ఈవిన్నఁబాటేమి! యిటుతలవంచి
నీవున్ననీటేమి! నిక్కంబుగాఁగ
నాతోడ నీదుడెందము తెల్పవమ్మ !
నాతోడదాఁచకే నాతోడునీడ!
నెలఁతరో నానంటి నెనరైనచెలియ
కలుగంగ నీ వింత కలఁగంగ నేల !
ఇంతిరో నీతలంపెఱిఁగించి తేని
ఎంతటిపనియైన నే నొనఁగూర్తు.

వ. అని పలికి యాబోఁటి యవ్వనూటి వలపుపొలుపు తన తలంపులో నూహించి, యామోహనాంగి పజ్జఁజేరి, లజ్జాభరం బుజ్జగించి యేమనుచున్న ది.

పదము॥ గుమ్మకాంభోజి॥ ఆట॥

మగువరో యిటుచూడవమ్మ । యిఁకనైన నీ
మనసిచ్చి మాటలాడవమ్మ । నీమదిలోని
నెగులేఁ దీర్పలేన తగువైనదానఁ గాన॥ (1)

రమ్మని చేపట్టవేమమ్మ ! నేఁదెచ్చిన
కమ్మవిరులు చుట్టవేమమ్మ ! ఔరౌర యీ
మమ్మరమా కాక లేమి మోహంపుడాక లేమి॥ (2)
తలఁపు దెలుపవేమమ్మ ! చిన్ననాఁటి
చెలిమియింత తలఁపవేమమ్మ !
నెలఁతయెంత కోరికైనా నేనె చేకూర్చుదాన॥ (3)

వ. అనిన విని యెంతయు సంతసించి కొంతవంతదీరి యూ
కమలాంతఃపురకాంత యుచ్చెలిని మెచ్చి యేమనుచున్నది.

ద్వి. లలితాంగి, నీవింతలాలించి నఘుడె
తలఁపు లీడేరె వంతయుఁ దీఱె నమ్మ.
నీకన్న నెనరైన నెచ్చెలు లెవరు ?
ఈకోర్కి చేకూర్ప నీవె నేర్పరివి.
సుమతిరో, నీనంటిచుట్టముల్ గలరె !
హృదయంబు దాఁచక యెఱిఁగింతు వినుము.
మున్నీటిచెంగట మొన్నమన్నారుఁ
గన్నులపండువుగాఁ గనుంగొంటి.
అతని జగన్మోహనాంగ శృంగార
మతివరో, కనుఁగొన్న యప్పటినుండి
నలపు రెట్టించఁగా వలరాజుచేతి
యలరుల తూపుల నసుమసుర్తి.
కాంతుని ననుగూర్చి కలఁకలు దీర్చి
యింతిరో నాకోర్కి లీడేర్పవమ్మ.

వ. అనిన విని బోటి యా సంపద్వధూటిత్తో నేమను చున్నది.

పదము॥ సావేరి॥ ఆది॥

జోకార కొండంత కోరిక కోరితివి।
ఈ రాయబారంబు లెవ్వరిచే నమరు॥ (1)
మగవారు వలచిన మర్యాదయుండు।
మగువలు వలచిన మిగులఁ జొకగాదా॥ (2)
పదియారువేవురు పడఁతుల వలపించు।
హృదయేశు పొందు నీకేలాగు హత్తు॥ (3)
చెలువమన్నరుసామి చెల్లఁబో మనకింత
సులభుఁడ యీకోర్కి సుదతి, చాలింపు। (4)
ఓజవ్వని యిటునంటియూహలు చెల్లున
రాజకన్యల కిది యోజ గాదమ్మా॥ (5)

వ. అనినవిని కనకాబ్జవల్లి యాకనకాంగితో నేమను చున్నది:

ఉ. అక్కట నీవె నాపలుకు లారడిఁబెట్టిన నెట్లులోర్తునే
చక్కెరవిల్తుడాకకును చందురుకాఁకకుఁ దాళనేర్తునే
మక్కువమీఱి నెట్లయిన మన్నరుసామిని ననుఁగూర్పవే.
మొక్కెద నీకు నోచెలియ, ముమ్మరమైనవిరాళి దీర్పవే.

వ. అనిన విని యుల్లంబునరంజిల్లి యల్లసఖీమణి యా భావమును జూచి యేమనుచున్నది.

పదము॥ కేదారగౌళ॥ ఆది॥

నీయంద మీవలకు నేదెలియనైతి
దోయలి, నీవిభునిఁ దోడితెచ్చేవమ్మ! (1)
మంతనమున నాతో నీమనసు దెల్పఁగా
ఇంత మేలుదానవని యిపుడు దెలిసేనమ్మ! (2)
చెలఁగి నీకోరిక చేరిక గావింతు
నెలఁత యీయేలఁతమాని నెమ్మది నుండవమ్మ (3)

వ. ఇవ్విధంబునఁ బలికి యాకలికి యవ్వనధిరాట్కన్య పను పున వేడ్కతో గ్రామారామ నదీతటాకానేకమహారణ్య పుణ్య ప్రదేశంబులు గడచి నడచి శుభనిమిత్తంబులకుఁ జిత్తం బున నానందింపుచు, ముందటి వెనుకఁ గుందరదనలు కొందఱు దెచ్చు హెచ్చు కానికలు మానికపుఁ దట్టలఁ బట్టించుకొని యీక్షణంబె దక్షిణద్వారకా నగరంబునకు వచ్చినట యెఱుఁగవలెను.

దరువు॥ కల్యాణి॥ ఆది॥

చెలులు కొందఱు కానుకల్ చేకొని వెంటరాఁగ
తలిరుఁబోణి దక్షిణద్వారకఁ జేరె।

వ. ఈరీతిఁ జేరి యప్పుడా కప్పురగంధి యప్పురంబున విజయ రాఘవ పట్టభద్రుండు గట్టించిన గుజరాతిజాతి కెంపుచెక్క డంపుఁబనుల మిటారించు నత్యున్నతప్రాకారంబులగు గోపుర

ప్రాకారంబులు, శ్రీవైష్ణవపుంగవగేహంబులు, శృంగారవన సమూహంబులు, హరిద్రానది మొదలుగాఁ బొదలు ననేక తటాకంబులు, హాటకమయమంట పానీకంబులు, నాలోకింపుచు సొంపొంది యాసంపంగిమన్నారు నగరివాకిలిఁ జేరి యామిటారి యచ్చట నున్న యవసరంపుమచ్చెకంటినిం జూచి, మందర ధరుని సమయంబు దెలుపుమని మందలింప, నాకాంత యిప్పు డేకాంతసమయమని పరిహరింప, నాదారికి వారికిఁ బరస్పర వచనరచనలు నడచెనట యెటువలెను.

పదము॥ ముఖారి॥ ఆట॥

ప్ర॥ జలజాక్షి, యీవేళ సంపంగిమన్నారు
సమయ మేమి తెలుపవే।

బ॥ నెలఁదికో పదియారువేవురు చెలులతో
విహరించువేళ గాదా॥ (1)

ప్ర॥ భామరో, మన్నారుసామితో నొకసారి
నామనవి వివరింపవె।

ప్ర॥ కోమలి యలసత్యభామ పొలయల్కదీర్చి
కూడియున్న వేళగాదా॥ (2)

బ॥ కన్నెరో, నేవచ్చుకార్యము శౌరికి విన్నవింపఁగదవె।
మన్నారుదాసుని మానసపూజల
చెన్నొందువేళ గాదా॥ (3)

వ. అనిన విని యప్పు డప్పడంతి యొడఁబడఁ బలికినపలుకు లంగీకరించి యంగజగురునిచెంగటఁ జేరి యామదావళగమన పరిసంగం బెఱిఁగించెనట యొటునలెను.

హెగ్గడికత్తెమాట:

ఓస్వామి పరాకు. ఒకపడంతి దేవరను పొడగనఁదలంచి కైకానుకలు చేకొని వాకిటను గాచియున్నది. నీసమ్మఖమ్మున కాకొమ్మను రమ్మందునా!

స్వామిమాట:- ఆలాగే రమ్మనవే.

హెగ్గడికత్తెమాట:- ఓభామిని, స్వామి పిలిచేని రావే.

వ. అనినవిని యా చిగురాకుఁబోఁడి నగధరుని నగరుప్రవేశించి యచ్చట హెచ్చులగుపచ్చలగచ్చుల నిచ్చలంబగు శాతకుంభస్తంభ సహస్రంబుల మించు విజయరాఘవభూపాల మంటపరాజంబుచేరువ తేజంబుమీఱుచు మేరుసమానంబై భానుకోటి ప్రభాభాసమానంబగు స్వాయంభువ విమానంబున నందంపుగందంపుఁ జప్పరంబున నొప్పువినూత్న నవరత్నసింహాసనంబునఁ గూర్చుండి చెలువలతోఁ గొలువున్న చెలువమన్ననిసమ్మఖమ్మునఁ జేరి సమ్మదమ్మున మొక్కి తెచ్చిన కైకానుక లిచ్చి నిలిచిన యాచెలినిం బిలిచి యాదరించి యాదొర యేమనుచున్నాడు.

(స్వామి చదివేపద్యం)

క. ఎవ్వారు పోషింతురు ? నీ
నెవ్వరి తెగ ? యెచటనుండి యిటువచ్చితి ! నీ

వెవ్వారు నిన్నిటు పంచిరి
యవ్విధ మెటిగింపు మాకు నంతయుఁ జెలియా !

న. అనిన విని యాచెలువ యాచెలువమన్ననిత్తో నేమను చున్నది.

(చెలికత్తె స్వామిత్రోమాటాడే ద్విపద)

ద్వి. అవధరింపుము దేవ, యతులప్రభాన,
భువనరక్షణదక్ష, పుండరీకాక్ష !
భోజకన్యాలోల, పుణ్యసంశీల,
రాజద్గుణావాల, రాజగోపాల!
మొన్న దేవరవారి మున్నీటిదరిని
కన్నులపండువుగాఁ జూచి చొక్కి-
కన్నుల విలుకాని గాసికిఁ జిక్కి-
కన్నియలమిటారి కడలికుమారి
కాంతామతల్లి మాకనకాబ్జవల్లి
యంతరంగమున నీయందచందములె
యూహించి మోహించి యోర్వంగరాని
మోహసాగరమున మునిఁగి తేలుచును
నిను దోడితెమ్మని నేఁడు మాయింతి
నను నిటు పంచె నోనలినాయతాక్ష !
మానినీమదన, నామనవు లాలించి
యేను వచ్చినకార్య మిఁకేర్పవయ్య.

వ. అని పలికి యాకలికి చిలుకలకొలికి చెండలంకారునితో వెండియు నేమనుచున్నది.

పదము॥ఘంటారవము॥ఆది॥

చక్కనివారిలోఁ – జక్కనిది మిగుల
చొక్కమౌ పలుకుల నిన్ను – జోక్కించ నేర్చు (1)
వింతకవిత హావణించు – పీఠె వాయించు
ఎంతయు సరసురా – లెల్ల విద్యలను (2)
అన్నిట నెఱజాణ – యందచందములచే
వన్నెలాడి సాటియెవరు – మన్నారుదేవ। (3)

వ. అని యా చెలువ కలువచాయల చెలువు రాయలతో మఱియు నేమనుచున్నది.

పదము॥కాంభోజి॥ఆట॥

నీకెతగురా ముద్దుబాల।
రాకేందువదన ఓరాజగోపాల॥ (1)
తేఱైన విరిదేనె యొలుకు । మిగుల
మాటల నీటుల మఱిముద్దుగులుకు।
మేటియౌ నాటపాటలకు । అల్ల
ఆటఱైన లోనౌను ఆయింతివలకు॥ (2)
ఉదుటుగుబ్బల వింతమురువు । మా
యొయ్యారికే తగు నెంఱైన హరువు॥

పదపద్యములఁ జాలనేర్చు । ఆ
భామను నీయురమునఁ బ్రేమనుఁ జేర్చు (3)
కామించి పిలిచెను నిన్ను । జాణ
వేమాఱు చొక్కెను నినుజూచి మున్ను॥
స్వామి, యీజవరాలినేలు । ఇంత
చలమేల చేసేవు నేలునేలు॥ (4)

వ. అని యీవన్నెలాడి సన్నజాజిన రాజిమన్నీనిం గన్న య్యతో మఱియు నేమని విన్నవింపుచున్నది.

సీ. ముద్దులుగులుకురా సుద్దుల చిలుకరా
బంగారు తళుకురా పలికిచూడు,
కమ్మపూబంతిరా కామునిదంతిరా
వలపులదొంతిరా యెలమిఁ జూడు,
కలువనెత్తావిరా కఱురంపుదీవిఁగా
తేనెలసోనరా యీనిచూడు,
మరుకేళిజాణరా మాటలజూటురా
వలపించ నేర్చురా పిలిచిచూడు,
వనజనేత్రలమేటి మావనితసాటి
బోఁటి గలుగునె భువి నెఱనీటులందు
అలరు విలుకానికేళిని అలరులీల
బాలనేలుము రాజగోపాల దేవ!

వ. అని యామిటారి చిగురుకటారిరాయలఁగన్నయ్యతో మఱియు నేమనుచున్నది.

పదము॥ ఎరుకలకాంభోజి॥ ఆది॥

వనిత నేలుకోర – వగలేల చేసేవు
ఎనలేని తమినున్నదిరా – యేమిరా సంపంగిమన్న (1)
కన్నెపాయముసీకు – జన్నెవట్టిన దాని
కన్నడ సేయక – కరుణ మీఱంగ॥ (2)
కురులుకూడని నాఁడె – మరులుకొన్నదాని
సరికాఁగిటఁ జేర్చి – చక్కెర మోవియాని॥ (3)

వ. అనిన విని యాకనకవనస్వామి యాభామనుజూచి యేమనుచున్నాఁడు.

గోపాలస్వామి చదివేపద్యం:–

తే॥ సుదతి, యీనాను మేమును జూచినార
మావధూమణి రూపరేఖావిలాస
మంగనరో, నీవు వేఱె తెల్పంగవలతు
కలికికోరిక చేకూర్తుఁ గలఁకదీర్తు.

వ. ఓచెలియ, యీకలశాంబుధి చెంత నాయింతిని జూచినప్పటినుండి కంతునిబారికిఁ జిక్కి యెంతయుఁ జింతిలుచుండఁగా, నాకొమ్మను మమ్మును గూర్చెదనని నీవువచ్చిపలికితివి గనుక నుల్లంబురంజిల్లె. ఓభామా ! యిఁక మేమటువచ్చునుపాయం బేమి తెలుపుమా.

రూపవతిమాట:-ఓస్వామి, మామున్నీటిమన్నీనికి విన్నవించి రేపెళ్ళి మిమ్ము స్వయంవరమునకు రప్పించెదము. అప్పుడు పరాకుసేయక దేవర యటువిచ్చేసి మానెచ్చెలి నేలుకోవయ్యా. ఇందుకు గుఱుతుగా మీకరంబున నున్న ముద్దుటుంగరము బాలింపవయ్యా.

స్వామిమాట:-ఓకుటిలకుంతల, యటువలెనే వచ్చి మానెచ్చెలి మనోరథంబుచేకూర్తు. ఆయంగనకు ఈముద్దుటుంగ రము నొసంగవె.

వ. అని యాదరించి రతనాలసొమ్ములు దివ్యాంబరంబు లొసంగి సొంపున సంపంగిగుంపుదివాణంపుజేజేవజీకుం డొసంగు ముద్దుటుంగరంబు చేపట్టి యారూపవతి యాపాలకడలికుమారిక చేరికకు మరలె. అంత హేమాబ్జనాయికాకాంత తన డెందంబు చిందఱవందఱిసేయునిందుకందర్పులదర్పంబు సైరింపఁజాలక, వారిని నిందించెనఁట యెటునలెను.

ఏలపదము॥ కురంజి॥ ఆట॥

ఎంచిచూడఁ దమ్ములకు నెప్పుడు పగదాయువు నీవు।
మంచివాఁడవా చెల్లెండ్రికు । వెన్నెలరాజ
ఇంచుకయు నీవగ మానవు॥ (1)

విరులు నీకుమ్మలని వింటి వింతగా నామోఁద నేఁడు।
మెఱుఁగువాఁడితూపు లేసేవు । ఓవలరాజ
తరుణుల నిట్లలయింతురా॥ (2)

వ. ఈలాగున బాలానుణి రజనీనాయకుని రాజీవసాయకుని నిందించి, కాంతునిచెంతకుఁ బంచిన యింతిరాక కెదురుచూచి వేసరి యొక కేసరిమధ్యతో నేమనుచున్నది.

దరువు॥ ఆహరి॥ ఆట॥

చెలువ మన్నారుసామి చెంతకు నింతకు
చెలిచేరునో లేక చేరఁగాలేదొ॥ (1)

చేరిన నామాట చిత్తగించి వినునొ।
యారడిఁ బెట్టునో యందతిలోన ॥ (2)
ఏతీరు నాకోర్కు లీడేరు నమ్మ ।
నాతిరొ విభుఁడెట్లు నను జేకునమ్మ॥ (3)

వ. అని చింతింపుచున్న యయ్యింతిచెంతకు గోపాలుని దండనుండి రూపవతీ సతి వచ్చెనట యెటువలెను.

గుమ్మకాంభోజి॥ ఆట॥

మురనైరి యొసఁగిన ముదుటుంగరముపూని
యరుణాబ్జదేవిచెంత కప్పుడా చెలివచ్చె॥

వ. ఇవ్విధంబున వచ్చినయాభామ హేమాబ్జనాయికతోఁ నేమనుచున్నది.

పదము॥ కల్యాణి॥ ఆది॥

చాల లాలించెనె । రాజగోపాలుఁడు
నీమనవు లాలించెనే (1)

ప్రేమ నీమనవు లాలించెనే । నీకిమ్మని
భామ, యీ ముద్రిక పాలించెనే । (2)

కలఁకలన్నియుఁ దీఁతెనే । ఈప్రొద్దు
నెలఁత, నీకోరిక నెఱవేఁతెనే॥ (3)

వ. అని పొసఁగఁబలికి యయ్యంగన యొసఁగిన ముద్దు టుంగరంబు చేకొనియు చెంగమ్మ బత్తితోహత్తి తనకన్నుల నొత్తి చెలిఁ జూచి తలయూఁచి మేలుమేలని మేలెంచి లాలించి యేమనుచున్నది.

పదము॥ కాంభోజి॥ ఆది॥

హృదయంబు చల్లనాయెనే – యీవేళ తనకు
సుదతి, మాటవాసెల్ల – నీ సొమ్మాయెఁ గదవె॥ (1)

చపలలోచన నీవు – సవరించినట్టి
యుపకారమునకు ప్ర – త్యుపకారమేమి॥ (2)

సకుల నెందఱైన – సంతరించితిగా
ఒకరైన నీవలె – నొదవిర యిఫుడు॥ (3)

నీవంటి నెనరైన – నెచ్చెలి గలుగ
ఈవేళ నాకోర్కి – లీడేరె నమ్మ॥ (4)

వ. ఈరీతి నా నారీతిలకంబు నాదరించి యా చంగమలా కాంత వంతమాని యెంతయుసంతసించి నీరాకరశాయిరాక గోరుచునుండె. అనంతర కథా సంవిధానం బెటునలెను.

వ. ఆవేళ గోపాలదేవుఁ డారూపవతీసతి పలికిన పలుకులు తన తలంపులో నూహింపుచు, మోహంబునెఱియ, దేహంబునఁ బులకలు మొలకలు మెఱియ, యల కెందమ్మిజవరాలి యందచందమ్ములు తన చిత్తమ్మునఁ గీలించి నెత్తంబును జాలించి తిలకంబుదీర్పక కలపంబు గూర్పక వేదండగమనలఁ జేరక, పూదండలుగోరక, చిలుకల పలుకుల కులుకుచు, చెలులు పిలువకే పలుకుచు, పలికి యంతలో బెళుకుచు, తాళరాని విరాళిజాలిదేలి, యా మున్నీటిమన్నీనికన్నియ తన కన్నులకుఁ గట్టినయట్లు తోఁచిన యా చెలింజూచి యేమనుచున్నాఁడు.

పదము॥ ఘంటారవము॥ ఆట॥

ఏమనేవె ముద్దుగుమ్మ – యేలుకొనవె బంగారు
బొమ్మా (1)

నెలఁతరొ నీపాదమాన – నీ సరసకు రాకమాన
చలమునేయ నాయమానా–చాల నమ్మిన బంటగాన(2)

దక్కితిఁ జొక్కితిఁ జాల – దయఁజూడవె నన్ను బాల
మక్కువతోఁ బిలువవేల–మనుని బారికిఁ దాళఁజాల(3)

మగువ నాపైదయలేద – బిగువుకొఁగిటఁ జేర్పరాదా।
పగలు రేలును నాతోవాదా నా–పలుకు నీచెవి కింపు
గాదా (4)

వ. అని యాసరోజేక్షణతో దక్షిణ ద్వారకాధ్యక్షుఁడు మఱియు నేమనుచున్నాఁడు.

పదము॥ కాంభోజి॥ ఆది

ఇంత యేఁతురా నన్ను పంతసేతురా।
యింతిరో మొక్కేను న - న్నేలుకోవె॥ (1)

కన్నెరో నీముద్దుమోము - కనుఁగొనిన యప్పటినుండి
కొన్నిన వాఁడాయెనే యీ-పండువెన్నెల వేడాయెనే
నిన్నెడఁ బాసియున్న - నిమిస మేడాయెనే॥ (2)

ముదితరో నీదుచక్కెర - మోవి విందుసేయకున్న
నిదురరాదె నాకంటికి - నే తాళఁజాల
మదనుని చెఱకువింటికి వాని
దండి బారెదిరించె నేనోర్వ నొంటికి (3)

వ. అని మఱియు నేమనుచున్నాఁడు.

సీ. చెలుల నెవ్వరినైనఁ జేరి నే పిల్చిన
నీపేరె వచ్చునే నీరజాక్షి,
ఇంపు మీఱఁగ నే నేదిక్కుఁచూచిన
నీయందమే తోఁచు నీలవేణి,
ఘల్లను నాసాముకత్తి పల్కులె నీదు
చేతిగాజుల సద్దురీతిఁ దోఁచు
గజనిమ్మపండ్లను గనుఁగొన్నయపుడె నీ
వలిగుబ్బపాలిండ్లు తలఁచుకొందు,

ఇంక నిన్నెడఁ బాసి నేనెట్లులోర్తు
పచ్చవింటి వజీరుని భారఁ జిక్కి-
హత్తి దయమీఱి నీమీఁద బత్తిచేత
మకులు కొంటిని నన్నేలు మచ్చికంటి.

వ. ఇత్తెఱంగున నవ్వీహంగపుంగవతురంగుండు అంతరంగంబునఁగంతుసంతాపంబున నెంతయుఁ జింతింపుచు, చెంగమలా సతి సంగతిఁ గోచుచున్న తత్సమయంబున, నుత్సహించి యీ చెలువ మన్నని గొంబువఁదలంచి నేమంబుమీఱి నామతీక్ష్ణంబై సంచపుశేకుల నిగనిగల తెగలుమించు తనమేన ద్వాదశోర్ధ్వపుండ్రంబులు మిటారింప, తన నిష్టామహిమ వశిష్టాదుల దుటారింప, నంతరంగంబున నామోదరస తరంగంబులు తురంగలింప, వింత చిఱునవ్వుమోవి చెంగలింప, నాశ్చర్యచర్య దులకింప, నంగంబు పులకింప ఆనంద బాష్పాంబుధారలు నెఱయ, అపారభక్తి పారవశ్యంబు మెఱయ, మన్నారుదేవుని సన్నిధానంబునకు మన్నారుదాసుండు వచ్చెనట యెటువలెను.

కేదారగౌళ॥ ఆట॥

శృంగారవతులు తన - చెంగటఁ జేరికొలువ
సంగీత మేళంబు - సరస రాణింప।
రంగు మీఱంగ విజయ - రాఘవేంద్రుఁ డావేళ
బంగారు మన్నారు - పజ్జకు వచ్చె॥

వ. ఇవ్విధంబున మన్నారుసన్నిధి చేరవచ్చి పెన్నిధిఁగన్న చందంబున నానందంబుఁ జెంది, పునఃపునఃప్రణామంబులు గావింపుచు మనఃపదంబునకు రావింపుచు, తన్మూర్తిభావింపుచుఁ, దనలోనె సంభావింపుచు, తదీయ దివ్యనామంబులుచ్చరింపుచుఁ, దరుణులకు హెచ్చరింపుచుఁ, గైకానుక లొసంగుచు, గడుభక్తినెసంగుచుఁ, బూజలు సేయుచు, బొంగుచు డాయుచు రంజిలి కృతాంజలియై విజయరాఘువేందుకిఁ డావిజయసహాయుని వినుతించెనట యెటువలెను.

నాయండు చదివే ద్విపద:—

ద్వి. జయదేవకీపుత్ర, జయపద్మనేత్ర,
జయ మోహనాకార, జయ యదువీర,
జయ దైత్యసంహారి, జయ కీర్తిహారి,
జయ రాజగోపాల, జయ దయాశీల!
చేరి మీపాదముల్ సేవింపఁ గంటి
కోరిక లీడేరెఁ గుతుకంబు మీఱె
తపము ఫలించె నే ధన్యుండనైతి
నిపుడు వేడ్క-చెలంగ హృదయ ముప్పొంగ
నీకటాక్షంబున నిరుపమశ్రీలు
చేకొని యభివృద్ధి చెందంగఁ గంటి
పాయని బహుపుత్ర పౌత్రాభివృద్ధి
యాయురారోగ్య భాగ్యములందఁ గంటి

వారిజభవ భవ వాసవాదులును
సారె కింతింతని చర్చింపలేని
మహిమమీఱ జెన్నొందు మన్నారుసీవె
సహజ సత్కరుణచే సాక్షాత్కరించి
నావీట నెలకొని నన్ను నీకీర్తి
నేవేళఁ బోషింప నింపొందఁ గంటి
నీముద్దు పట్టివై నెగడిన నన్ను
ప్రేమతోఁ జేపట్టి పాలయింపవయ్యఁ

వ. అని మస్తకన్యస్తహస్తుఁడై ప్రస్తుతించి, తన శుభసూచకుల కభిముఖుండుగాక, యూఁచిక వేఁటొకపరాకున విన్నవైయున్న చెండలంకారునిదండఁ జేరి దండంబు లర్పించి ప్రార్థించి పెండియు చోళభూమండలాఖండలుం డేమని విన్నవింపుచున్నాఁడు.

పదము॥ భైరవి॥ ఆట॥

స్వామి, నేఁడీలాగున్న చంద మిదేమి।
వేమాఱు వేడెదను వివరింపవయ్య (1)
సమయము తెలియకయప్రుడు సముఖానకు నేవచ్చిన ।
క్రమముతో విజయరాఘవ రమ్మటంచు ।
మమత మీఱలాలించి మనవు లాలించి ప్రేమ
యమరఁ జనవు పాలించి – యాదరింతురుగా (2)

పొలఁతులపైఁ బొలయల్క పూనియున్న చందమో।
ఎలమి నారదగానముచే - నింపొందు సమయంబా।
అల సనకాదిమౌనుల - యభినుతు లాలించేరో ।
అలరంగ మీచిత్తమేమి - యానతియ్యరాదా॥ (3)

వ. అని పలుకు తనముద్దులపట్టి సుద్దులకు నుప్పొంగి నిజ ప్రభావంబు భావంబునఁ దలంపుచు, సంపంగి మన్నఁడు దయా సంపన్నుండుగానఁ బ్రసన్నుండై వత్స, రా రమ్మని వాత్సల్యం బునఁ గరంబు పేరొక్కని పిలిచి, శిరంబు మూరొక్కని, వీపు మాపు హస్తంబున మస్తరింపుచు వింతపలుకులఁ గుస్తరింపుచు, నఖిలచింతలు నిస్తరింపుచు, నామోదంబు విస్తరింపుచు, నత్త నింతో నేమనుచున్నాఁడు.

స్వామిచదివే ద్విపద:—

మన్నారుదాస, యో మంజు విలాస,
చిన్నారి పట్టై సేవచేయుచును
బహువిధ గోపురప్రాకారములును
మహనీయ మణిమండప మంటపంబులును
కనక రథములు శృంగారవనములు
ఘన విభూషణములు గజతురంగములు
మాకు సమర్పించి మాపేరఁ గృతుల
నేకముల్ చెలయించి నిత్యోత్సవములు
బహువైభవంబులు ప్రకటించు నీదు

సహజ సద్భక్తికి సంతసించితిమి.
తనయుండు మంత్రియు దళకర్తనీవె;
అనురక్తుడును భక్తుడాప్తుండు నీవె;
పరమ బంధుడును మాప్రాణంబు నీవె;
అరయంగ హితుడును నన్నిట నీవె.

వ. అని మందలించి కెందలికుమోవిపై మందహాసంబు చిందులుద్రొక్క చెందినసిగ్గుతో ప్రియునందనుంజూచి యీలమంద చెలులడెందంబులు గరంచు సౌందర్యశాలి మఱియు నేమనుచున్నాడు.

పదము॥ సావేరి॥ జంపెతాళము॥

వినవోయి నాపలుకు – విజయరాఘునవత్న।
తనకు నీకన్నమిగుల – తగునైన వారెవ్వరు॥ (1)
కలనైననీకు దూచు – కార్యమేమున్నది।
తెలిపెద వినుము నా – తెఱగెల్ల నిప్పుడు॥ (2)
మున్నీటిరాజుకన్నియను-మొన్నకనుగొన్నది మొదలు
కన్నులవింటివాడు నాపైగలహింపుచున్నాడు॥ (3)
రయమున నీపొద్దు కడలి – రాజుతో మాటలాడి
ప్రియముగా మాక యీ-పెండ్లి యెనగూర్పుము (4)
మకుఁవ మీఅంగనిపుడె – మగువనునన్ను గూర్పుము।
నిక్కముగ నీకార్యము నీవల్లనే యమరు॥ (5)

వ. అనిన విని సంజాతమహోత్సాహుండై కంజాతనేత్రు నిత్తో తంజాపు రేందుం డేమనుచున్నాఁడు.

నాయఁడు చదివేద్యపద:-

దేవాదిదేవ, యో దేవకీ తనయ,
దేవర యిపు డానతిచ్చిన యట్లు
నడచెద నింతకన్నను భాగ్యమేమి?
అడియనిత్తో నింత యానతీవలెనె!
జ్ఞానయ్య ప్రద్యుమ్న సాంబుల తోడి
వానిఁగా ననున్ను దేవర కటాక్షించు
గరిమచే నీకార్యఘటనం బొనర్చి
యిరువురఁ గూర్చి యభీష్టముల్ గాంతు.
ఇంతమాత్రమున కింతేల చింతింప?
కొంతసేవు వినోదగోష్ఠి మైఁజెలఁగి
యింపుగా దేవర, యిందుంటి రేని
సొంపుతో నీపొద్దె శుభవార్త దెత్తు.

వ. అని పలికి యాకంతుజనకునిచెంతనుండి యతని యను మతిఁ గాంచి, యానగరాజధీరుండు తన నగరు ప్రవేశించి చెలువలుకై సేయఁ గొలువుసింగారం బవధరించెనట యెటు వలెను.

నాయకుని కొలువుసింగారం ద్విపద:-

ద్వి. విజయరాఘవ మహీవిభు చిత్తమెఱిగి
గజరాజగమన యొక్కతె చెంతఁజేరి
తిరముగాఁ గస్తూరి తిలకంబు దిద్ది
విరిసరుల్ సిగనిండ వింతగాఁ జుట్టి;
పొలఁతి వేఱొక్కతె బురుసా రుమాలు
చెలువుగాఁ గట్టి నాచెలువరాయనికి
అతివ వేఱొక్కతె యూరాజు కపుడు
రతనాల హెచ్చుతురాయి గీలించె;
చవుల హెచ్చగుపెద్దచౌకట్లు నతని
చెవులను హత్తించే జెలువ యొకర్తు.
మురుపులు హవణించె మురువుగా నొకతె;
మెఱియించె నొక్కభామిని కంటసరులు;
సుళువు పట్టుహీజారు సొగసుగాఁ బూన్చి,
యలరు ముత్యాలజంటి యఱచట్ట దొడిగి
వలువ నీరాజిదుప్పటి కటిఁగట్టి
మొలక కెంపులవంకి మొలచెక్కె నొకతె;
చిలుకల తాళీలు చేసరంబులును
తళుకుటుత్తరిగెలు తగుబాహుపురులు
విడి కెంపురనల హంవీరతాయెతులు

కడుమించు నక్షత్ర కంఠమాలికయు
మొదలైనసొమ్ము లామోహనాంగునకు
ముదితలు చేసేసి ముదమంది రపుడు.

వ. ఈచెలువునఁ జెలువలుచేయ హొయలుమీఱి తన నగరుబయలుదేరి పాఱులుదీవింపఁ బౌరులు సంభావింపఁ దురంగంబునెక్కి చతురంగబలంబులుగొలువ నిరర్గళ వేగంబున మార్గంబునిర్గమించి గజరాజనరదుని పనుపున విజయ రాఘువేంద్రుఁ డాపాలసాంద్రంపువజీరునిదివాణంబు చేరవచ్చె నట యెటువలెను.

దరువు॥ కల్యాణి॥ ఆది॥

వెలలేని తేజినెక్కి విజయ రాఘువేంద్రుండు
కలశాబ్ధిరాజు నగరికిఁ గదలి వచ్చెనప్పుడు॥

వ. ఇవ్విధంబున వచ్చిన యచ్యుతాధిపపౌత్రుని నదీకళత్రుండు హయంబునెక్కి రయంబున నెదురొక్కినెనట యెటువలెను.

పదము॥ పున్నాగవరాటి॥ ఆది॥

సరగున విజయరాఘున చందుని రాకకుప్పొంగి
శరధి రాజెదురుగా వచ్చెఁ బరిజనుల్ గొలువ॥

వ. ఇవ్విధంబున నవ్వనధిరాజెదురొక్కని ముదముతో హయంబు రయంబున డిగ్గి, ఆచెంగట తురంగమును డిగ్గి

యెయూరంబుమీఱి వచ్చు నయ్యచ్యుత విజయ రాఘవ భూమండలాఖండలుని దండఁజేరి కైదండయొసంగి వేడ్కఁగో నతనిఁ దోడ్కొని వచ్చెనట యెటువలెను.

ద. ఘనతమీఱఁ గడలిరాజు కైదండయొసంగి
తనదు నగరికి మన్నారు దాసుఁదోడితెచ్చె॥

వ. ఇవ్విధంబునఁ దోడ్కొనివచ్చి యుగరుధూపవాసనలఁ బొగడుమీఱు తన నగరుప్రవేశించి, చామగారుత్మతచ్ఛాయా నికాయ దంతురంబులగు కొన్నికక్ష్యాంతరంబులు గడచినడచి, యందు వివిధకీరశారికాపుంజంబుల రంజిల్లు మంజుతరకనకపంజ రస్థులు, వేలుపురాచ ఱాచలువల వెలుపలఁ బొలుపలరఁదీర్చిన మదకుంజరస్థులు రంగారుపదారువవ్వె బంగారు కంబంబులు, రత్న మయ నూత్న సౌధవీధికానికుసుంబంబులు, మగరాల నిగరాల నిగనిగల తెగలఁ జాలమెలంగు జాలమార్గంబులు, మానికంపుఁ జెక్కడంపుఁ బనులఁ జొక్కటంబులై మించుకాంచనపాంచా లికా వర్గంబులు గొప్పసుప్పాణిముత్యాల సరాల చందువాలఁ బరఁగు మెఱుంగు సరిగజంటి నునుకుట్టుపనులఁ గనుపట్టు నును పట్టు దట్టంపు మేలుకట్టులు, రువారంబులఁ గులుకు సిబ్బెపు గబ్బిగుబ్బెతల యబ్బురంపు సిబ్బరంప్రు నెన్నడలఁ దడఁబడు నడుగుకెందమ్మ్రోల నందంబులగు కుందసంపుటందియల ఝుణం ఝుణధ్వనుల మరిగి యంచలఁదికుగు రాచుంచల సంచారంబులు

వెడఁద నిడుఁదయుంకణంబుల పొంకణంబులు, విశాల చంద్ర శాలాకనత్క–నక పర్యంకంబులు, సాంద్రితరచంద్రికాంత కాంత వేదికాంతరనిరంతర రాజదాజ్రిపచారనిస్తులసమస్త వస్తుజాతం బులు, శాతకుంభకుంభ రంభాస్తంభ రంగవల్లికామతల్లికా రంగదుత్తుంగశృంగాటకవాతంబులుఁ గలిగి చెలఁగి చెలువు మీఱు కొలువుకూటంబుఁ జేరి యందుఁ జెన్నొందు భద్ర పీఠంబుపై నవ్విజయ రాఘవ పట్టభద్రునుంచి యుపచరించి గారవించి యేమనుచున్నాఁడు.

పదము॥ సావేరి॥ ఆది॥

సుదినమాయె నేఁడు మిమ్ముఁ జూడఁగల్గినపుడె।
మదనవిలాస చక్రని మన్నారు దాస। (1)

నిరుపమకీర్తులుగాంచి నిత్యాన్న దానముచే
ధరణివెలసెదవనుచుఁ దాను విన్నాఁడ। (2)

తఱచుగాఁ బదియారు దానముల్ గావించు
పరమపుణ్యుండ వెంతయు బ్రహ్మణ్యుండ వీవు (3)

మచ్చికమీఱ మీరిటకు నచ్చుకార్యమేమి।
అచ్యుతరఘునాథతనయ ఆనతీవయ్య॥ (4)

వ. అనిన విని యాపట్టభద్రుం డాసముద్రనిభో నేమను చున్నాఁడు.

పదము॥ ఓ॥ ఆది॥

. మున్నీటిరాజ వినుము మన్నారుసామికి మీ
కన్నియయగు చెంగమ్మను గ్రిక్కునఁ బెండ్లిసేయు (1)
కులశీలసౌందర్య గుణవైభవము లెన్నఁ
జెలువమన్నారు సామికిఁ జెంగమ్మకే తగును॥ (2)
ప్రేమతో నిరువురకుఁ బెండ్లికావింపు
తామసముసేయవలదు ఈముహూర్తమునను॥ (3)

వ. అనిన విని యాగుణరత్నాకరునితో రత్నాకరుఁడేమను చున్నాఁడు.

సముద్రుని ద్విపద :

విజయరాఘవ, ధీర, విజయావతార,
విజితారివీర, గోవిదజనాధార,
విన్నపంబొక్కటి వినఁగదవయ్య
మన్నారుదేవుండు మహితానుభావుఁ
డెక్కువౌ కీర్తుల నింపొందువాఁడు
చక్కనివారిలోఁ జక్కనివాఁడు,
అతులిత గుణముల పేరువొందు మేటి
అతనికి మాతనయ నొసంగి వేడ్క
లందుటకన్న భాగ్యము వేఱుగలదె!

ముందుగాఁదగు విష్ణుమూర్తులఁ బిల్వ
నంపించినాము స్వయంవరమునకు
సంపంగిమన్నారుసామియు నిటకు
వచ్చినఁ జెంగమ్మ వరియించు నాదు
ముచ్చటయునుఁజెల్లి ముద్దుపట్టియును
ఎంతయు ముదమందు నియ్యర్థమునకుఁ
జింతింపఁ బనిలేదు చేకూడు రేపె

అన్నిట ధన్యుండ వఖిలమాన్యుఁడవు
వన్నెవాసియుఁ గల్గు వఙ్గిల్లు దొరవు
నీయంతవాఁడు పూనినయట్టి కార్య
మోయయ్య యెట్టులైన నొనఁగూడు టరుదె !

వ. అని పలికి యాకలశాబ్ధిరాజు నేర్పార గర్పూరతాం బూల కనకాంబరాభరణంబుల బహుమతులు గావించి గార వించిన నుప్పొంగి యప్పుడావిజయరాఘువపట్టభద్రుం డా సుభద్రాసోదరునిచెంతకు మరలి తరలివచ్చెనట యెటువలెను.

దరువు॥ కన్నడ॥ ఆది॥

మున్నీటి మన్నీనిఁగోను – ముదమున మాటలాడి
మన్నారుదాసుఁడు వచ్చెఁ మన్నారు చెంగటికి.

వ. ఇవ్విధంబున వచ్చిన యచ్యుతవిజయరాఘువభూపాలుం డా గోపాలదేవునికి మ్రొక్కి యేమని విన్నవింపుచున్నాఁడు.

పదము॥ ధన్యాసి॥ ఆది॥

కోరికలెల్ల ఫలియించె గోపాలదేవ।
జొరార మీసొమ్మయ్యె నయనాబ్జవల్లి॥ (1)

ఆవసధిరాజు వద్దియాప్తులగు మంత్రులు।
ఈవేళనె మిముఁ బిలువ- నిటువచ్చెదరయ్య (2)

ఉల్లమునఁగలుగు చింత-లెల్లఁ దొలఁగింపుము
కల్లగాదు నేఁడె మీకుఁ-గల్యాణమగును (3)

వ. అనినవిని యెంతయు సంతసించి యీ రాజమన్నఁ డారాజచంద్రునితో నేమనుచున్నాఁడు.

రాజగోపాలస్వామి చదివేపద్యం:-

క. రారమ్ము విజయరాఘవ
ధీకుణి నీవంటి ముద్దుతనయుఁడు గలుగన్।
సారెకు మామదిలోఁగల
కోరిక లొనఁగూడుటరుదె గుణరత్ననిధీ.

వ. అని భుజగశాయి విజయరాఘవభూపాలుని మేలెంచి, లాలింపుచున్న యీ సమయంబున, నా సంద్రంపుమన్నీఁడు తన చిన్నికన్నియయగు కనకాబ్జదేవియున్న విన్నఁదనంబు సభా పరంపరబవలన విన్నవాఁడై, యాతఁడే దనకూఁతురికి సన్నహాంబుగా వివాహంబుసేయనూహించి స్వయంవరమహోత్స

వముచాటించి వార్తకెక్కిన భగవన్మూర్తుల వారివారిఁ బేర్వేరఁ బిలువ నియోగుల నియోగించేఁ గనుక నతనిపంపున సొంపున నీరదవర్ణునికడకు నారదమహానివచ్చెనట యెటువలెను.

దరువు॥ ఖాచి॥ ఆది॥

శ్రీరాజగోపాలుని చెంగటి కావేళ
నారదమహానిచంద్రుండు- చేరఁగావచ్చె.

వ. ఈరీతిఁజేరిన యాకయ్యంపు నెయ్యంపు సువారంపురువా రంపుటరినారంపుజడదారి పొంకముగాఁ బంకజాక్షునిపై సంకీ ర్తనపాడినటియించెనఁట యెటువలెను.

పదము॥ భైరవి॥ఆట॥

జయము జయము నీకు సంపంగిమన్న। నన్ను
దయఁజూడు దక్షిణద్వారకాధీశ॥ (1)

మదిలోన నేనునీ పదములే నమ్మితి।
మదనజనక నన్ను మన్నింపవయ్య॥ (2)

యదువంశచంద్ర, నిన్ను ముదమునఁబొడగంటి
హృదయము రంజిల్లె నిపుడు ధన్యుఁడనైతి॥ (3)

వ. ఇవ్విధంబునవచ్చిన వియచ్చరమునీంద్రుని యచ్యుతుం డెదురుకొని యర్ఘ్యపాద్యాదిసత్కారంబుల గారవించి కాం చనపీఠంబుననుంచి యుపచరించి యేమనుచున్నాఁడు.

స్వామిః- రావయ్యా మానివగ్య మీరిటువిచ్చేసిన కార్యమేమి దెలుపవయ్యా.

నారదుఁడుఃఓ స్వామి గోపాలదేవ! ఆ పాలమున్నీటిమన్నీఁడు తన కన్నియయగు చెంగమ్మస్వయంవరమునకు దిగ్గల నున్న విష్ణుమూర్తుల నందఱినిన్ని పిలువనంపినవాఁడై దేవరను గోడిదెమ్మని నన్ను నిటకుఁ బంచి తమ వగ నియోగిచే పసుపుపత్రిక యంపించినాఁడు. వినవధరింపవయ్యా.

వ. అనిన విని మన్నారుదేవుండుకనుసన్నసేయ నొక రాయసంపుకొమ్మ యాకమ్మచేకొని సమ్మోఖమ్మునలిచి చదివె నట యెటువలెను.

కమ్మవక్కణఃఃః

వ. అని యిటువలెఁ గన్నియ చదివిన మున్నీటిరాజు విన్న పపత్రంబు వక్కణ వినవధరించి నెమ్మది సమ్మదంబుఁజెంది యమ్మునివరునితోఁ నమ్మురలైరి యేమనుచున్నాఁడు.

గోపాలస్వామిమాట:- ఓమునిపుంగవ, ఆలాగే యిదిగో కదలి వచ్చేము. ముందుగా మారాక నీరాకఁ బ్రమున కెఱిఁగింపవయ్య.

వ. అని సబహుమానంబుగా నతనిఁబంచి యంచితవైభవంబుతోఁ కాంచనవనస్వామి హేమాబ్జనాయికాస్వయంవరంబునకు నుత్సహించి, చెలువుపొంగాకుకొలువు శృంగారంబు పూనెనట యెటువలెను.

(స్వామికొలువు శృంగారం ద్విపద)

ద్వి. ఆరాజగోపాలుఁ డపుడుత్సహించి
తీరుగాఁ గస్తూరితిలకంబు దిద్ది
జగజంపు సంపంగిసరు లరజాఱు
సిగఁ జుట్టి యాపైని జీనికడాని
సరిగ ముత్తెపు జంటి సవరణ యొంటి
హార బురుసారుమాల్ పొలుపొందఁ గట్టి,
బలుడంబు చలడంబుపై రహిమీఱు
సుళువు పట్టుహీజారు సొగసుగాఁ దొడిగి,
సింగపుపనివాఁత జిలుఁగు కంగోరు

బంగారు సరిగ దుప్పటి వలెవాటు
నీటుమీఱఁగ వైచి, నిగనిగల్ దేరు
తేట సుప్పాణి ముత్యాలచౌకట్లు
ధరియించి యల శమంతకకౌస్తుభములఁ
దఱిచైన చిలుకల తాళీలుపూని
నెమ్మేన జవ్వాది నెత్తావులీన
ఘుమ్మను జాతికుంకుమగంధ మలఁది
మురువైన తాయెతుల్ ముస్తుటుంగరము
కరకంకణంబులు గండపెండెంబు
సరిపణీలును కంటసములుఁ జేసరులు
ఘుమఘుమలు హారముల్ మొదలుగాఁ గలుగు
సమధిక రత్నభూషణములు దాల్చి
కమనీయ వైభవగరిమతో నిట్లు
కొలువు సింగారమై కోటికందర్ప
లలితసౌందర్యవిలాసుఁడై మెఱసె.

వ. ఈడారి హొయలుమీఱి మురవైరి భేరీపటహముఖ
భూరితూర్యరవంబులు దశదిశలబోరుకలంగ, చెంగట సం
గీతమేళంబులు చెలంగ, వందిబృందంబులందంబు దివాఱఁ
గైవారంబులుచేయ, రువారంబు మీఱి వారకాంతలు తన
చెంత వింతగాఁ బంతువిధంబునటియింప, నింతంతటఁ బారు

దారులు బరాబరులు గావింపఁ బొలుఁలు దీవింపఁ బొరులు సంభావింప రాజసంబున రతిరాజసమానుండై మున్నిటిమేటి వీటికిఁ గదలివచ్చెనట యెటువలెను.

దరువు॥ వెడవిల్తుఁ గన్నయ్య విభవంబు మీఱంగ
కడలిరాజు వీటికిఁ గడువేడ్కవచ్చె॥

వ. ఇట్లైఱుంగన రంగుమీఱి వచ్చుచో, నచ్యుత విజయ రాఘువమహీవిభుండు తనదండఁజేరి కైదండయొసంగ, నెఱి రాజసంబున వచ్చు రాజగోపాలు నప్పుడప్పయోధిరాజు ముద మొగదుర నెదురుకొనెనట యెటువలెను.

దరువు॥ కేదార॥ ఆట॥

చెలఁగుచు దొరలుగొలువఁ – జెలువ మన్నరుసామి
కెలమిఁగోఁ గడలి రా – జెదురుగా వచ్చె।

వ. ఇవ్విధంబున నెదురుకొని యవ్వానధిరా జతని నుచిత సత్కారంబుల గారవించి యుపచరించి తపనీయమయంబై తేజంబుమీఱు స్వయంవరమంటపరాజంబున నుచితరత్న ఖచితపీఠంబున నుంచి భావంబురంజిల్ల నామహానుభావునిఁగోనేమనుచున్నాఁడు.

పదము॥ గుమ్మకాంభోజి॥ ఆట॥

ఏమయ్య గోపాలదేవ। స్వామి యిటకు విచ్చేయఁగా
నామందిరము పావ నంబయ్యెనేఁడు। (1)

తపములెల్ల నెఱవేఱె ధర్మంబు లీడేఱె ।
ఇపుడు నామచ్చటలు చెల్లె
హృదయము రంజిల్లె॥ (2)

భువిలో ధన్యుండనైతి – భువన మాన్యుండనైతి–నే
సవరించు ఈవేడుక – సఫలమాయె నేఁడు (3)

వ. అని పలుకు సమయంబున నతిధనళ దేహుండగు నాది వరాహుండును, రంగత్కృపాతరంగితాంతరంగసనాథుండగు కస్తూరి రంగనాథుండును, పంకజాప్త సంకాశుండగు వేంక టేశుండును, సరస సద్గుణమణిశ్రేణియగు శార్ఙపాణియును, పాలిత ద్విరదరాజులగు వరదరాజులును, చారుతరవైభవుం డగు వీరరాఘవుండును, నీలమేఘనిభుండగు నీలమేఘుప్రభుం డును, మొదలుగా దిక్కులఁ గీస్తులఁగన్న భగవన్మూర్తి లార తాక రేందుని రత్నమందిరమునకు వచ్చిరఁట యెటువలెను.

దరువు॥ శంకరాభరణము॥ ఆది॥

వెన్నుని మూర్తులందఱు – వింతవింత హొయలుంగో
మున్నీటిరాజు నగరికి – ముదమున వచ్చిరి.

వ. ఇవ్విధంబున వచ్చిన యవ్విష్ణుమూర్తుల నవ్వనధిరాజు శుభోదర్కంబుగా నెదురుకొని సగౌరవంబుగా వారలఁ దోడి తెచ్చి కాంచన పంచానన పీఠంబుల నుంచి యాదరించు నా సమయంబున చెంగమ్మ కొలువుసింగారంబు ఫూనెనఁట యెటు వలెను.

చెంగమ్మవారి కొలువు శృంగార ద్విపద:—

ఆవేళ నయ్యరుణాంబుజ వల్లి
సేనలు గావింప జెలు లిరువంక
కురులుదువ్వి మీటారి కొప్పమరించి
సరిలేని యురవిరిసరములు చుట్టి
జలజాక్షి యొక్కతె సరసవహించు
నిలువుటద్దములోని నీడ గన్గొనుచు
తెలివొందఁ గస్తూరితిలకంబు దిద్ది
కలికి వాల్గన్నులఁ గాటుకదీర్చి,
నగమింప సరిగపావడ ధరియించి,
జిగి బురుసాచీర చెలువొందఁ గట్టి,
సింగారమమరంగ జిలుగు బంగారు
రంగుల కంగుల రవికధరించి,
పాలుపొందు కప్పురంపు బుగబుగల్ మించఁ
గులుకుగుబ్బలను కుంకుమగంధ మలఁది
ముత్తేల కుతికంటు ముంజేసరాలు
ఉత్తరిగలు మేల్మియుదురి గాజులును
ఇంద్రనీలకడియంబు లింద్రనీలముల
సాంద్రంబులగు కంటసరి బిన్న సరులు,
పదకముల్ మగరాల పాపటబొట్టు,

ముదురుకెంపుల మించు ముద్దుకంఠెయును
ముంగర బవిరెలు ముత్యాలసరులు
నుంగరాల్ సరిపెణ లొడ్డాణమమరు
సందిట దండలు చంద్రసూర్యులును,
అందియల్ మట్టియ లాదిగాఁ గల్గు
సకలభూషా విశేషంబులచేత
చిక్కిలి నెమ్మేనుగైసేసి యెంతయును
సరిలేని తన రత్నసౌధంబు డిగ్గి
సరగ స్వయంవరస్థలిఁ జేరవచ్చె.

దరువు॥ సౌరాష్ట్రి॥ ఆది॥

బంగారుచాయలఁ - బరఁగు పల్లకియెక్కి-
చెంగమ్మ యాసభ - చేరంగ వచ్చె॥

వ. ఇవ్విధంబున వచ్చి యవ్వధూమణి పల్లకి డిగ్గి మెల్లనె యల్ల స్వయంవరరంగంబుచేరంగ నలచెంగమ్మ చెంతఁజేరి రూప వతికాంత యావిష్ణుమూర్తుల వేఱువేఱఁ జూపి వారివారి పేరు పెంపు లాసంపదజవరాలిత్రోఁ దెలుపునప్పు డప్పడంతి పరిత్యా త్తరంబిచ్చునాదారికి వానికిఁ బరస్పర వచనర్చనలునడచెనట యెటువలెను.

పదము॥ సావేరి॥ ఆది॥

చెంగటి పారిజాతమై - సేవకుల రక్షించు
రంగ నిలయుండె యితండు - బంగారు బొమ్మ!

పొంగుచు నామదిలోని - పూనిక నెఱవేర్పు మనుచు
నంగనరో యితనికి - నంజలి చేసేనె (1)
ఆదైత్యవీరుని గెల్చి - యవని దెచ్చినిల్పిన
యాదివరాహుండె యితఁడు - అలరుఁబోఁడిరొ॥
నాదుపాణ నల్లభు ననుగూర్పుమని వేడి
యీదేవునికి మ్రొక్కేనె యిందువదన (2)
శరణన్నవారలఁ - గరుణచే నెలయించు
వరదరాజు ఇతఁడె - వనజలోచన।
తరుణిరో నావిభునిపైఁ - దగిలిన నామనసు
మరలనేర్చిన యిటువంటి - మాటలేలనే। (3)
పొంకముగ భక్తులను - బోషింపఁ జాలిన
వేంకటరమణుఁడె - యితఁడు విరిబోణిరొ।
పంకజలోచన నాదు - పతిని జూచిన కన్నుల
నింక వేఱొకరిని జూడ - హితవు గాదమ్మ॥ (4)

కాంభోజి॥ ఆది॥

చక్కని వారిలోఁ జక్కని వాఁడమ్మ।
జక్కన గుబ్బెతలఁ జొక్కించువాఁడు।
చక్కెరవిల్తునిఁ గన్న సంపంగి మన్నండె।
గ్రిక్కున నీతని నీవు గనుఁగొనవమ్మ (5)
మున్ను చూచిన వాఁడె వీఁడు।
వీనిపైఁ జాల మరులు గొంటినె।
మగువ వీనిపై మనసు హత్తెనే॥

వ. అని పలికి తనచెంగట మంగళతూర్యరవంబులుచెలంగఁ బొంగుచు జనులుకనుంగొనంగ వేలుపులు విమలసోనలు గురియింప, విబుధతతులు సన్నుతులునెరయింప, నలకలకంఠకంఠి యదుకులకంఠీరవునియుపకంఠంబుచేరి యుత్కంఠమీఱి నతని కంఠంబుసఁ దనకెంగేలనున్న బంగారువిరులసరంబు హత్తించె నట యెఱుఁగవలెను.

ద॥ కల్యాణి॥

కసక వనాధీశు కంఠంబునందుఁ
గనక మాలికచేర్చెఁ గనకాబ్జవల్లి।

వ. అంత హేమాబ్జనాయికాకాంత నిజాంతఃపురంబు ప్రవేశించిన యనంతరంబ రాజగోపాలుండు రాజవీథులబయలుదేరి హొయ్యలుమీఱి బంధురంబగు గంధసింధురంబెక్కి వచ్చెనట యెఱుఁగవలెను.

ద॥ మదగజేంద్రమునెక్కి మన్నారుదేవుండు
ముదమునఁ గడలిరాజు సదనము చేరవచ్చె॥

వ. ఆసమయంబునఁ జెంగమ్మ యాసభారంగంబు చేరవచ్చె నట యెఱుఁగవలెను.

ద॥ చెంగటఁ జెలులు చేరి తనుగొలువంగ
చెంగమ్మ పెండ్లిచవికె చేరంగవచ్చె॥

వ. అప్పుడుప్పొంగి యప్పయోధిరాజు బంగారుపెండ్లిచవికె లోన హవణైన నవరత్నమయంబులగుపెండ్లిపీటలపై నారక్తాబ్జ నాయికా రాజగోపాలకులనుంచెనట యెటువలెను.

ద॥ చెంగమ్మను చక్కని – చెలువ మున్నారును
బంగారుపీటపై నుంచె – బొంగుచుఁ గడలిరాజు॥

వ. ఆసమయంబున నాసందర్భపు మన్నీఁడు పిల్వనంప భాసురామోదంబుతో భూసురాగ్రణులగు పురోహితులాసభఁ జేరవచ్చిరట యెటువలెను.

ద॥ సౌరాష్ట్ర॥ ఆది॥

పంచాంగములు చేపట్టి – పట్టెనామములు పెట్టి
యంచితముగఁ బురోహితు – లటువచ్చి రపుడు॥

వ. ఈరీతిని వచ్చిన పురోహితు లావాహినీపతినిదీవించి యేమనుచున్నారు.

పురోహితుల మాటలు:– మంగళానిభవంతు. అఖండిత ప్రతాపోస్తు. దీర్ఘాయుష్యమస్తు. ఓమహానుభావా, దేవరవారు మమ్మింత శీఘ్రముగా నిప్పుడు రప్పించిన కార్యమేమి? అనతీవయ్య.

సముద్రుని మాటలు:– రారోయి పురోహితులార! రాజ గోపాలస్వామికి మాపట్టియగు చెంగమ్మను పెండ్లిచేస్తు న్నారము. మీరు ముహూర్తము నిర్ణయించి వివాహ మహోత్సవం బారంభించరోయి.

పురోహితుల మాట:- స్వామి, అషువలెనే నిర్ణయించినారం. శుభస్యశీఘ్రం అన్నాడు గనుక, మనోజయంతు మాండవ్యః అన్నట్టు ఇదే సుముహూర్తము. అలాగే వివాహోత్సనం బారంభించేమయ్యా. ఓహోహో ఏలినవారు సిద్ధసంకల్పులు కారా, అలాగే సంకల్పం దొరకుఁదాం రారోయి.

సంకల్పము: శుభే శోభనే ముహూర్తే ఆద్యబ్రహ్మణః ద్వితీయ పరార్ధే శ్వేతవరాహకల్పే వైవస్వత మన్వంతరే, కలి యుగే ప్రథమపాదే జంబూద్వీపే భరతవర్షే భరతఖండే అస్మిన్ వర్తమాన వ్యవహారే చాంద్రమానే సౌమ్యనామ సంవత్సరే ఉత్తరాయణే వసంతర్తౌ, వైత్రిమాసే శుక్లపక్షే అద్య శుభనక్షత్ర శుభయోగ శుభకరణ యుక్తాయాం అస్యాం శుభతిథౌ రక్తాబ్జనాయికా రాజగోపాలయోఃఉద్వాహాఖ్యం కర్మ కరిష్యమాణః తదాదౌశుద్ధ్యర్థం వృద్ధ్యర్థం అభ్యుదయార్థంచ శోభనార్థం నాందీ దేవతాహ్వానం కరిష్యే. తదే వలగ్నం సుదినం తదేవ తారాబలం చంద్రబలం తదేవ,విద్యా బలం దైవబలం తదేవ లక్ష్మీపతే తేంఘ్రియుగం స్మరామి॥

సుముహూర్తోస్త్విత్యనుగృహ్ణాంతు।
సుముహూర్తోస్తు॥

వ. ఇవ్విధంబునఁ బురోహితులు సంకల్పంబుగావించు సమయంబున పొంకమగుకుంకుమబొట్టు నిటలతటంబునరాణింపఁ

పసుపురసపుని గ్గులు నెమ్మేన మిటారింప, జాతిశృంగారంబు పొంగార భాసురోల్లాసంబున భూసురాంగనలువచ్చిరట యెటువలెను.

ద॥ సౌరాష్ట్ర॥ ఆట॥

పగడంపుఁ జొకట్లు బారికుంకుమబొట్లు
జిగిదేరు పొంకవన్నెల చీరలతీరు।
మొగమునఁ పసుపుడాలు ముసుగురవికెల తేలు
సొగసుమించ ముత్తైదువలు సొంపునవచ్చిరి॥

వ. అప్పుడప్పాటలగంధులు పాటలుపాడుచువచ్చిరట యెటువలెను.

లక్ష్మీకల్యాణము॥ దరువు॥

శృంగారమమరంగఁ జెలువమన్నారు।
చెంగమ్మ పెండ్లికిఁ జెలులారరారె॥ (1)
నిత్యకల్యాణంబు పచ్చతోరణము।
మొచ్చెమైన కడలిరాజింట నేపార్చిద్దము॥ (2)
కన్నులు చల్లఁగాఁ గనుఁగొందమమ్మ।
మన్నారుసామిని మనచెంగమ్మను॥ (3)

వ. ఈరీతి వచ్చిన పేరంటాండ్రచ్చట ముచ్చటలాడిరట యెటువలెను.

ముత్తైదువల మాటలు:-

రావే ఓ కాసల్నాటి తిమ్మక్క- (1)

మరొకరిమాట:- ఇదిగో వస్సందాననే పేరూరి కామక్క- (2)

వింటివో షి జండేల బుచ్చక్క- (3)

ఒకతె:- అదేండే ఓబారతాల సూరక్క- (4)

వస్తివో షి పుల్లగూర పేరక్క, మన సముద్రరాజు నగరను చెంగమ్మవారికి పెండ్లిచేస్తున్నారష. పాటలు పాడిన ముత్తైదువలకల్లా కట్నమిస్తున్నారష పుచ్చుకుందాం వచ్చేరోషే. (5)

ఇంకొకతె:- అందుకేకాదుషే వచ్చింది. ఓసెమ్మ వింటినోషె. మావారు ఏమేమొ ఏషిషో యేండేందో అంచుందారే (6)

మరొకరు:- ఏమంచుందారే ఓసెమ్మ (7)

మావారు ఇందుకుమాత్రం ముపలివారష. ఎట్టైనా నన్ను గడించిపెట్టుమని పోరుకతించుందారే ఓసెమ్మ.(8)

ఇంకొకతె:- ఓశమ్మ అట్లాననకువే. "పురుషుండేదైవంబు, పురుషుండే తండ్రి, పురుషుండే నాపాలి పురుషోత్తముండు" అన్నాడే ఓశమ్మ. అషుగనకనే మావారిని బిడ్డకన్నా విశేషంగా పోషింతునే. (9)

మరొకతె:- మీవారిని బిడ్డకన్నా విశేషంగా పోషింతునంటివే,
అట్లైతే ఇరుగువారూ పొరుగువారూ ఏంగావాలే నీకు
ఓసమ్మ. మీవార్నీ మావార్నీ మార్చుకొందామషే?
ఓసెమ్మా నీకు నడుమేల బట్టుకొనెనే (11)
ఓసెమ్మా వింటివొషే మావాకు నిన్న రాత్రి గంపెడేసి
బందాలు పట్టించేరే. (12)
అవునే చాలుచాలు పెండ్లిపందిట్లో ఒకనుడుగు అన
రాదుషే. (13)

వ. అని ముచ్చటలాడి యచ్చటన ప్పుడమివేల్పుజవరాండ్రు కట్నంబులకై కొట్నంబు దంచుచు అమ్మహోత్సవాలయాంగణం బున సువ్వాలపాడిరట యెటువలెను.

సువ్వాల:- సువ్వి మోహనాకార సువ్వి భక్తమందార సువ్వి
చెండలంకార సువ్వి సువ్వి। (1)
బాసవాలుదోరలుచూడ పసుప్పులేటిదరులజూడ రాసకేళి
సలుపుచున్న రాజమన్న॥ (2)
పాలకడలిరాచపట్టి- బాళిమీఱజేసిపట్టి
శ్రీలఁజాలఁ జెలఁగునట్టి- చెలువమన్న॥ (3)
విజయరాఘవుని వీట- వెలయుచున్న రాజమన్న
గజరాజగమనలేలు- కరుణమీఱఁగా॥ (4)

వ. ఆవేళ వసిష్ఠ వామదేవ నారద కపిల మార్కండేయ ప్రముఖ నిఖిల మహాష్టలు సహాష్టలైవచ్చిరట యెటువలెను.

దరువు॥మధ్యమావతి॥ఆట॥

నెఱసిన గడ్డాలు - నీరాకావి దోవతులు
పరగు పట్టుసాలువులు - పట్టెనామములు।
వరరత్నకుండలము - లరుదైన జడలును
హరునంత మహానీంద్రు - లటువచ్చిరపుడు॥

వ. ఇత్తెఱంగున వచ్చిన మునిపుంగవులు అయ్యంగజ గురునిపై మంగళాశాసనశ్లోకంబు లనేకంబులు, చూర్ణికయుఁ జదివిరట యెటువలెను.

శ్లో. రుక్మిణ్యోద్భవ కస్తూరీ కుంకుమాంకితవక్షసే।
రాధామోహనరూపాయ రాజగోపాయ మంగళమ్ ॥

శ్లో. మహర్షిమహితం జ్యోతిర్మంగళానాంచ మంగళం।
త్వామేవ చంపకారామధామన్ స్వామిన్ నమోస్తుతే॥

శ్లో. సత్యభామాభిరామాయ సర్వాభీష్ట ప్రదాయినే।
యదువంశ ప్రదీపాయ రాజగోపాయ మంగళమ్ ॥

శ్లో. సురాధిరాజకోటీర రత్న నీరాజితాంఘ్రయే।
రతీశ కోటిరూపాయ రాజగోపాయ మంగళమ్ ॥

శ్లో. మన్నారుదాస భూపాల మణిమందిర వాసినే।
మహనీయ ప్రతాపాయ రాజగోపాయ మంగళమ్॥

చూర్ణిక : శ్రీరాజగోపాలదేవ, దేవతావతంస సంస్తూయమాన మహనీయ నిజప్రభావ, భావసంభవకోటి మోహన లీలామానుషవిగ్రహ విగ్రహమహీ నిగృహీత దైతేయలోక, లోకరక్షణవిచక్షణ కృపావిలోక, లోకాలోకవలయిత ధరణీ మండల మండనాయమాన కనకాటవీ కృతవిహార, హార నీహారసార ఘనసార పటీరసదృశ విశదవిశాల యశోనిరంతరిత సకల జగదంతర, తరణిసహస్ర విభావిభాసమాన ప్రతాప, తాపస సముదయ హృదయ నివేశ, దక్షిణద్వారకాధీశ, నమస్తే నమస్తే నమస్తే నమః ॥

వ. ఆ సమయంబున మహోల్లాసంబు రాణింప పాణిగ్రహణ మహోత్సవం బవధరించిన రక్తాబ్జనాయికా రాజగోపాల కులపై వేలుపుదొరలు విరులవానలు గురియించిరట యెటువలెను.

ద॥ పూవులవానలు పొంగుచుఁ గురియించి ।
రావధూవరులపై నమరులావేళ ॥

వ. అప్పుడప్పురోహితులు నిజస్వాతంత్ర్యంబులపై పరస్పర సంవాదంబునడపించిరట యెటువలెను.

పురోహితులు :

రంగయమాట :- ఏమోయి బోదనం తిమ్మ్నయ్యగారు.

తిమ్మ్నయమాట :-ఏమంచున్నాఁడ వోయి అనడ్వాహం రంగయగారు.

రంగయమాట:- అదేందోయి బృహస్పతి, సంభావన రూకలు నీవు అపహరించుకొని యెషువలె 'యదాతదాదులు' చెప్పుచున్నాడవోయి.

తిమ్మయమాట :- భళాభళా మహాలెస్సాయె కొంగుముడి రూకలున్న ధారపోతరూకలున్న నీవు గ్రహించుకొని యిషునలె "ఏపాగాథలు" ఆడేది లెస్సపోయి ?

రంగయమాట :- ఓహోహో ! నన్నే అంచున్నాడవు మంచి పాఠ్ఞుడవులే.

తిమ్మయమాట :- ఓరి వజ్రిసుంత, న్యాయతరాలనుండిన్ని నే తగువైనవాడ నుండఁగా నిన్నటి సుదుపండవు నీకు స్వతంత్ర సామ్యాలనఁగా ఏందిరా?

రంగయమాట:- ఓహోహో ! కాదామరి ! నీగుట్టుల్ల బయలు సేతునో !

తిమ్మయమాట:- సేయిరా.

రంగయమాట:- ఏమోయి, నీకొడుకు ఇంట్లో సొమ్మల్లా ఎత్తుకొని తొత్తుల పాలుచేసి నలుగురిచేతా కాదనిపించుకోలేదా.

తిమ్మయమాట:- ఓరి మమ్మాఅనేది ! చెంపశుద్ధిచేతుమో!

రంగయమాట:- ఓరి, మిమ్మురా కాలుపట్టి తీతుమో.

వ. అత్తటి ముత్తైదువలు నీటుపాటిలపాటలు పాడిరట యెటువలెను.

ధవళము :

జయ జయ హేమాబ్జనల్లీ
జయ జయ కాంతామత్తల్లీ
జయ జయ రాజగోపాల
జయ జయ రమణీయశీల
జయ జయ కలశాబ్ధికన్య
జయ జయ భువనైకమాన్య
జయ జయ నందకుమార
జయ జయ మోహనాకార.

శోభనము: శ్రీరాజగోపాలునకు
శృంగార విలోలునకు।
చారుముఖోల్లాసునకు
చంపక వనవాసునకు॥
నీలాంబుదవేణికిని
నిత్యకల్యాణికిని
జాళువా బొమ్మకును
చక్కని చెంగమ్మకును॥

వ. ఆసమయంబున రక్తాబ్జనాయికా రాజగోపాలకులు వేడు: కత్తో జోడుగూడి నటియించిరట యెటువలెను.

ద॥ చెంగమ్మను జతగూడి – చెలువమన్నారుస్వామి
పొంగుచు నటియించే – బొలఁతులు మహోల్లాసంబున
గొలువ॥

వ. ఇవ్విధంబున వివాహమహోత్సవంబవధరించిన రక్తాబ్జ నాయికా రాజగోపాలకు లాజలధిరాజులపూజలంది దక్షిణ ద్వారకాపురంబుకన్న దాపురంబై సకలసంపత్సమృద్ధపరల నిక రంబగుతంజనగరంబుచేరవచ్చి తమ ముద్దులపట్టియగు పట్టి భద్రుండు సవరించు వివిధోపచారములనుల్లసిల్లుచు నతనికి దీర్ఘాయురారోగ్యభాగ్యంబులు శాశ్వతైశ్వర్యములు పాలింపుచు బంగారుసింగంపుమోమునగ్గియపై పేరోలగంబుండి తమ సమ్ముఖంబున సమ్మదంబున మ్రొక్కినిలిచిన యవ్విజయరాఘు వేంద్రునిఁ జేరఁబిల్చిగారవించి వారలేమనుచున్నారు.

గోపాలస్వామి చదివేపద్యం:-

గీ. విజయరాఘువవత్స, యీపెండ్లి నీవు
సంఘటింపంగ మామది చల్లనయ్యె
పరిబలి నీవాయురారోగ్య భాగ్యములను
ధరణి వర్ధిల్లు మాచంద్రతారకముగ.

వ. అని యనురక్తిమీఱి నాదరించు రక్తాబ్జనాయికా రాజ గోపాలకులకు వందనంబుగావించి యీ విజయరాఘువేంద్రుం డేమని విన్నవింపుచున్నాఁడు.

నాయఁడు చదివేపద్యం :-

క. తలిదండ్రులు మీరలు నను
పాలుపుగఁ బ్రియతనయుఁడంచుఁ బోషింపంగా।
వలయు శుభంబులు చెందుచు
నెలనెల ధరఁగోననెప్పుడు విజయము లెసఁగన్.

వ. అని మందలించ ప్రియనందనుండగు మన్నారుదాసుని లాలింపుచు, చాల సమ్మదమ్మునరాజిల్లు ఆరక్తాబ్జనాయికా రాజగోపాలకులసమ్మఖమ్మున నీరాజనమ్మలుచేకొని మంగళప్రదమ్మగా దివ్యాంగనలిడ్డఱు నటించిరఁట యెటువలెను.

ద॥ మంగళము సంపంగి మన్నారుదేవునకు
మంగళము మహితానుభావునకును
మంగళము సరిలేని బంగారు బొమ్మకును
మంగళము చక్కని చెంగమ్మకు।
జయమంగళం శుభమంగళం॥

భరతవాక్యము॥ ఇవ్విధంబున చినచెవ్వ యాచ్యుతాధిప ప్రిపౌత్రుండును, రఘునాథ జననాథ పౌత్రుండును, విజయ రాఘునభూపాలక ప్రియపుత్రుండును, రాజగోపాలాంబికాగర్భ కలశజలధికునలయమితుండును, అతుల కనకతులాపురుష నిఖిలమహాదానదీక్షాధురీణుండును, అనేకాగ్రహారప్రతిష్ఠాపన ప్రవీణుండును, విజయరాఘువాభ్యుదయాది ప్రబంధనిబంధన చాతురీభాగేయుండును, అతులిత పితృభక్తి గురుభక్తి భాగధేయుండును, మహితానుభావుండును, నగుమన్నారుదేవుఁడు భువనస్తవనీయంబుగా హావణించిన హేమాబ్జనాయికా స్వయంవరంబను నాటకంబునకు కథానాయకులగు రక్తాబ్జనాయికా రాజగోపాలకులు తమ ప్రియపుత్రుఁడై ధాత్రిఁబాలింపుచు చాల వర్ధిల్లుచున్న విజయరాఘువభూపాలునకు సర్వసర్వంసహాధిపత్య నిత్యాయురారోగ్య భాగ్యంబులుసాలించి రక్షింతురుగాత॥

మన్నారుదేవికి మంగళం

సంపూర్ణము

1

ANDHRA UNIVERSITY PUBLICATIONS.

I. ENGLISH

(A) Humanities and Sciences.

RAMALINGA REDDY SASHTYABDAPURTI COMMEMORATION
VOL. Part I—Sciences (Rs.10/-)
Do. Part II—Humanities. (Rs. 15/-)

No. 46. CALENDAR THROUGH AGES AND COUNTRIES by Prof. M. N. Saha, (Rs. 1—8—0)

No. 54. Two Studies By Humayun Kabir, Education Advisor to Government of India and Chairman, University Grants Commission. Rs. 3—0—0

(B) Economics and Politics

No. 36. PRACTICE AND LAW OF BANKING—
by D. S. Sastry, M.A., C.A.I.B. (Rs. 1—8—0)

(C) History

No. 3. BUDDIST REMAINS IN ANDHRA AND HISTORY OF ANDHRA BETWEEN 225 AND 610 A. D.—by Dr. K. R. Subrahmaniam, M.A., PH.D., Ex. Principal, Maharajah's College, Vizianagaram. (Rs. 2—0—0)

No. 27. ADVANCED HISTORY OF INDIA—by the late Prof. P. T. Srinivasa Ayyangar, Ed. by Prof. G. V. Rao, M.A., LL.B., Professor in History, Andhra University. (Rs. 8—8—0)

No. 32. A FORGOTTEN CHAPTER OF ANDHRA HISTORY—by M. Somasekhara Sarma, Dept. of History, Economics & Politics, Andhra University. (Rs. 2—0—0)

No. 38. HISTORY OF THE REDDY KINGDOMS—
by M. Somasekhara Sarma. (Rs. 15—0—0)

No. 40. FACTORS IN INDIAN HISTORY—
by Prof. K. A. Nilakanta Sastry. (Rs. 2—0—0)

No. 48. STUDIES ON KRISHNADEVARAYA OF VIZIANAGARA—by Dr. O. Ramachandrayya. (Rs. 5—0—0)

(D) Philosophy

No. 24. VIVARANAPRAMEYA SANGRAHA—(English Translation) Ed., by S. S. Suryanarayana Sastri, M.A., B. SC., Bar-at-Law and Prof. Salleswar Sen,
M.A., D.Litt., D. Phil. (Rs. 6—8—0)

(E) Science

No. 22. AN OUTLINE OF THE MINERAL RESOURCES OF ANDHRA DESA—by Dr. C. Mahadevan, M.A., D.SC., (Madras), F. A. Sc. (Re. 0—8—0)

No. 23. SCATTERING OF LIGHT AND THE RAMAN EFFECT-by Prof. S. Bhagavantham, M sc., Hon.D.Sc.(Andhra), Ex-Professor of Physics, Andhra University.
(Rs. 15—0—0)

No. 28. INTERMEDIATE PRACTICAL PHYSICS—
by V. Appa Rao, M.A., L.T., (Rs. 0—8—0)

No. 31. NATURAL RESOURCES OF ANDHRA AREA & ALLIED SUBJECTS A Symposium. (Rs. 2—8—0)

No. 35. CHEMISTRY OF VITAMINS AND HORMONES—
by Prof. Seshadri and Dr. Rangaswamy.
(Rs. 12—0—0)

No. 37. THEORY OF GROUPS AND ITS APPLICATION TO PHYSICAL PROBLEMS-by S. Bhagavantam and T.Venkatrayudu. (Rs. 20/-)

No. 49. Memoirs in oceanography. (Rs. 15/-)

II. TELUGU

(A) Catalogues

No. 11. A DESCRIPTIVE CATALOGUE OF THE TELUGU MANUSCRIPTS IN THE TANJORE PALACE LIBRARY—
Edited by P. P. S. Sastri, M.A., Govt. Oriental Manuscripts Library, Madras. (Rs. 1—8—0)

(B) History

No. 39. INDIAN POLITY. A. D. 1600 to 1948—by Atmakuri Govindacharyulu.
[3 Volumes—Rs. 35/-, Each Volume—Rs. 15/-]

(C) Criticism

No. 8. KAVITHWATHATHWAVICHARAMU—by Sir C. Ramalinga Reddy, M. A. (Cantab), Hon. D. Litt. (Andhra) (Rs. 3—0—0)

(D) Grammar

No. 44. ANDHRA VYAKARANA SAMHITA SARVASWAMU—Part I—by Kalaprapurna Vajjala China Sita Ramaswamy Sastri (Rs. 25—0—0)

No. 47. ANDHRA VYAKARANA SAMHITA SARVASWAMU—PART II—by Kalaprapurna Vajjala China Sitaramaswamy Sastri. (Rs. 25—0—0)

No. 52. DRAVIDA BHASHA PARISEELANAMU—by Mr. V. Ch. Sitaramaswami Sastri.

Volume I. (Rs. 16—0—0)
Volume II. (Rs. 16—0—0)
Complete set of two volumes. (Rs. 30—0—0)

(E) Literature

No. 2. THE UNIVERSITY LECTURES ON VEMANA—by R. Anantakrishna Sarma, Lecturer, Maharajah's College, Mysore. (Rs. 1—8—0)

No. 21. VYASAMANJARI OR COLLECTED ESSAYS (IN TELUGU)—by Sir C. R. Reddy, M. A (Cantab) Hon. D.Litt. (Andhra). (Rs. 2—8—0)

No. 30. DWIPADA BHARATAM–Vol.I–Edited by P.Lakshmikantam, M.A. (Rs. 10—0—0)

No. 41. DWIPADA BHARATAM—Vol. II—Edited by P. Lakshmikantam, M.A. (Rs. 12–0–0)

No. 42. Dwipada Bharatam—Vol. III Edited by Vidwan G. J. Somayaji, M.A., L.T. (Rs. 15—0—0)

No. 43. Dwipada Bharatam–Vol. IV Edited by Vidwan G. J. Somayaji, M.A., L.T. (Rs. 12—0—0)

Complete set of the four Volumes of Dwipada Bharatam (Rs. 40—0—0)

No. 45. Translation And Commentary of Sapthasathi Saramu–by D. V. Sitharamaswamy, M.A. (Rs. 3—0—0)

No. 50. Panchami–A thesis on Ranganatha Ramayana dika Vyasamulu—by Dr. C. R. Reddy—Edited by G. S. N. Acharya (Rs. 2—0—0)

(G) Science

No. 33. A Text Book on Trignometry (in Telugu)—by K. Rangachari, M.A., B.L., M. R. College, Vizianagaram. (Rs. 4—0—0)

No. 34. Text Book on Zoology (in Telugu)—by R. V. Seshaiya, M.A., Annamalai University, Annamalainagar. (Rs. 5—8—0).

III. SANSKRIT

(A) Vyakarana (Grammar)

No. 6. Chitraprabha—A commentary on Haridikshita's Laghusabdaratna—by B. Hari Sastri—Edited with notes by Mahamahopadhyaya Kalaprapurna, Tata Subbaraya Sastri, Maharajah's Sanskrit College, Vizianagaram. (Rs. 3—0—0)

No. 26. Guruprasadam and Guruprasadasesham—Edited by Mahamahopadhyaya Kalaprapurna Tata Subbaraya Sastri and Peri Venkateswara Sastri—Part I. (Rs. 7—8—0)

Do. do. Part II. (Rs. 10—0—0)

No. 51. Paribhashendu Tippani Nagesagudartha Dipika, by Mr. P. Venkateswara Sastri. (Rs. 25—0—0)

(B) Nyaya

No. 7. Sangameswarakrodum—On Jagadisa's Siddhanta-Lakshanam—by G. Sangameswara Sastri.(Re. 0-12-0)

(C) Vedanta

No. 25. Vivaranaprameya Sangraha (Sanskrit Text) Edited by S. S. Suryanarayana Sastri, M.A., B. Sc., Bar-at-Law and Prof. Saileswar Sen, M.A. D. Litt., P. Phil. (Rs. 7—8—0)

THE FOLLOWING PUBLICATIONS ARE OUT OF STOCK.

I. ENGLISH

(B) Economics and Politics

No. 1. The Beginnings of Local Taxation in the Madras Presidency—A Study in Indian Financial Policy—1863-71—by Prof. M.Venkatarangayya, M.A., Ex.Professor, Andhra University. (Rs. 2—4—0)

No. 4. The World Economic Depression—A Plea for Co-operation—by Sir J. C. Coyajee, B.A., LL.B., Ex. Professor, Andhra University. (Re. 0—12—0)

No. 5. India and the League of Nations—by Sir J. C. Coyajee. (Rs. 2—4—0)

No. 12. Fedaralism in Government—by Prof. M. Venkatarangayya, M A. (Rs. 2—0—0)

No. 17. Indian Politics since the Mutiny—by Sir C. Y. Chintamani, Editor "Leader", Allahabad. (Rs. 2/-).

(C) History

No. 19. Modern Chinese History (Political, Economic and Social)—by Prof. Tan Yun Shan (Chief Organizer, Sino—Indian Cultural Society, Nanking). (Re. 0-8-0).

(D) Philosophy

No. 16. Man—by Dr. Rabindranath Tagore (Re. 1—0—0)

II. TELUGU

(D) Grammar

No. 15. Vaiyakarana Parijatamu—by Kalaprapurna V. Ch. Sitaramaswami Sastri. (Rs. 3—0—0)

(E) Literature

No. 10. History of Sanskrit Literature—Part I. Vedic Period (in Telugu)— by M. Suryanarayana Sastri, formerly Pandit, UniversityCollege of Arts.(Rs. 2-4-0)

No. 13. History of Sanskrit Literature—Part II. Laukic Period (in Telugu)—by the same author. (Rs.2—4—0)

No. 18. History of Telugu Language-by Dr. C. Narayana Rao, M.A., Ph. D., L. T., Retd. Lecturer, C. D. College, Anantapur (in two volumes) Each volume.(Rs. 6-0-0)

No. 29. Gona Budhareddy's Ranganatharamayanam—Edited by Veturi Prabhakara Sastri. (Rs. 7—8—0)

(F) Phylosophy

No. 9. Andhra Mimamsa Nyaya Muktavali-(in Telugu)-A Treatise on Purva Mimansa Darsana- by K. Gopalakrishnamma M.A., L.T., formerly Lecturer in Oriental Languages, Government Arts College, Rajahmundry.
(Rs. 1—8—0)

(G) Science

No. 14. Viswarupam—(dealing with the Physical Universe) written in popular Telugu—by K. Kondayya, M.Sc., Chemistry Department, Benares Hindu University. Benares.
(Rs. 2—0—0)

No. 20. Telugu Equivalents of Technical Terms in Physics—by A. Balankeswara Rao, B. Sc., (Hons), formerly Department of Physics, J. V. D. College of Science and Technology.
(Re. 0—12—0) (inclusive of Postage).

Note—Copies of the publications in stock can be had from the Registrar, Andhra University, Waltair, on payment of the cost and Postage in advance. Book-sellers, School, College and district Libraries, Libraries situated in Villages and also School and College Book Stores will be allowed a trade discount of 15% on the published price.

8

Check List

Book Number	RS301 C125	Date	18/3/23
Front Cover	YES	Back Cover	YES
Blank Pages	CI, B, D, ~~A~~, J, 7		
Missing Pages	NO		
Prepared By	P. Pragathi	Cutting By	P. Pragathi
Scanned By		Pages	229
Quality Checking			